RNI TELTEL/2024/89620

నేటి
# శుభోదయం
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

Gk MEDIA

ప్రచురణ : తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, సంపుటి 02, సంచిక 159, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, శుక్రవారం - 19 - సెప్టెంబర్ - 2025 , వెల రూ.5/-

# రాష్ట్ర విద్యా వ్యవస్థకు 2047 వరకు దిశా నిర్దేశం

**పేదరికం లేకుండా చేసేందుకు కొత్త ఆయుధం పట్టుకున్న సీఎం రేవంత్ రెడ్డి!**

- విద్యను అందించే లక్ష్యంతో రాష్ట్ర విద్యా విధానాన్ని రూపొందించాలని సీఎం
- రాష్ట్రంలో విద్యారంగంలో ఇప్పటివరకు చేసిన దానితో తాము సంతృప్తి చెందడం లేదు
- విద్యాభివృద్ధికి తీసుకునే రుణాలను ఎఫ్ఆర్బీఎం పరిమితి నుంచి తొలగించాలని కేంద్రాన్ని కోరాం
- ఇంజనీరింగ్ విద్యార్థులు లక్ష మందికి పైగా ఉత్తీర్ణులు అయితే వారిలో 10 శాతం మందికి కూడా ఉద్యోగాలు రావడం లేదు
- డిసెంబర్ 9న ఆవిష్కరించనున్న తెలంగాణ దార్శనికత పత్రం 2047 లో దీనికి కూడా ఒక అధ్యాయం కేటాయిస్తాం



హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు కొత్త ఆయు ధంగా విద్య తప్ప మరో ఆయుధం లేదని తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీ నివేదిక రూపకల్పన పైన మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి క్షేత్రస్థాయి పరిస్థితులకు, భవిష్యత్తు అవసరాలకు మిగతా.. 2లో

## నవరాత్రుల వేళ భక్తులకు శుభవార్త.. తిరిగి ప్రారంభమైన వైష్ణో దేవి యాత్ర



- ప్రతికూల వాతావరణంతో నిలిచిన వైష్ణో దేవి యాత్ర పునఃప్రారంభం
- గురువారం ఉదయం నుంచి భక్తులకు అధికారుల అనుమతి
- హెలికాప్టర్ సేవలు కూడా తిరిగి మొదలు
- తొలిరోజే 3,500 మందికి పైగా భక్తుల దర్శనం
- నవరాత్రుల నేపథ్యంలో భారీగా తరలివస్తారని అంచనా

ఢిల్లీ : వరుస అంతరాయాల అనంతరం శ్రీ మాతా వైష్ణో దేవి యాత్ర ఈ రోజు తిరిగి ప్రారంభమైంది. ప్రతికూల వాతావరణం కారణంగా బుధవారం నిలిపివేసిన యాత్రను, వాతావరణం మెరుగుపడటంతో అధికారులు పునరుద్ధరించారు.

## నేపాల్ నూతన ప్రధానికి మోదీ ఫోన్.. అండగా ఉంటామని హామీ



- నేపాల్ తాత్కాలిక ప్రధాని సుశీల కర్కితో ప్రధాని మోదీ ఫోన్ సంభాషణ
- ఇటీవల ప్రాణనష్టంపై తీవ్ర సంతాపం వ్యక్తం చేసిన మోదీ
- శాంతి స్థాపన ప్రయత్నాలకు భారత్ మద్దతు ఉంటుందని స్పష్టం
- నేపాల్ జాతీయ దినోత్సవం సందర్భంగా ముందుగానే శుభాకాంక్షలు
- సంభాషణ ఆత్మీయంగా జరిగిందని 'ఎక్స్' వేదికగా వెల్లడి

## ఏపీ లిక్కర్ స్కామ్ లోకి ఈడీ ఎంట్రీ... 5 రాష్ట్రాల్లో సోదాలు



ఏపీ, తెలంగాణ సహా 5 రాష్ట్రాల్లో విస్తృత సోదాలు

మొత్తం 20 ప్రాంతాల్లో ఏకకాలంలో తనిఖీలు

నిందితుల సంస్థలు, కార్యాలయాలే లక్ష్యంగా దాడులు

## స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది : మంత్రి సీతక్క



ప్రజల సంక్షేమం, అభివృద్ధి అందించడమే ధ్యేయమన్న మంత్రి

రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నప్పటికీ ప్రభుత్వాన్ని బద్నాం చేస్తున్నారని ఆగ్రహం

గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులమయం చేసిందని ధ్వజం

## మద్యం స్కాంలో వాస్తవాలు బయటపెడతాం : కొల్లు రవీంద్ర



- గత వైసీపీ ప్రభుత్వంలో మద్యం కుంభకోణం జరిగిందన్న మంత్రి కొల్లు రవీంద్ర
- నాసిరకం మద్యం సరఫరాతో ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీశారని ఆరోపణ
- కొత్త మద్యం పాలసీ చాలా పారదర్శకంగా ఉందని వ్యాఖ్య

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో భారీ మద్యం కుంభకోణం జరిగిందని, నాసిరకం మద్యాన్ని సరఫరా చేసి ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడారని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి మిగతా.. 2లో

# డబుల్ డిజిట్స్ సాధించే ఏకైక దేశం భారతదేశమే..

ఏపీ నుంచి అధికారులు వెళ్లి జీఎస్టీ 2.0 సంస్కరణలకు మద్దతు ఇవ్వాలి

తన రాజకీయ జీవితంలో మొదటిసారి ఇలాంటి జీఎస్టీ సవరణలు చూశానని చెప్పుకొచ్చారు సీఎం

ఏపీ నుంచి అధికారులు వెళ్లి జీఎస్టీ 2.0 సంస్కరణలకు మద్దతు ఇవ్వాలని ఆదేశించినట్లు చెప్పారు

రాష్ట్రప్రభుత్వాలకు జీఎస్టీ 2.0 సవరణలను వివరించిన తర్వాతనే ఆమోదించారు

కార్లు, ఏసీలు, ఫ్రిడ్జ్‌లు 28 నుంచి 18శాతం జీఎస్టీ తగ్గుతుంది

ఎంత ఇన్సెంటివ్స్ ఇస్తున్నామో అంత ప్రభావం జీఎస్టీ 2.0 సవరణల ఒక్క నిర్ణయం వల్ల వస్తుంది



**రైట్ లీడర్, రైట్ టైమ్.. 2047లో ఫస్ట్ ప్లేస్‌లో భారత్:: సీఎం**

అమరావతి, : జీఎస్టీ 2.0 సంస్కరణలను స్వాగతిస్తూ ఏపీ అసెంబ్లీలో చేసిన తీర్మానంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడారు. దేశంలో తొలిసారిగా జీఎస్టీ 2.0 సంస్కరణలపై ఏపీ శాసనసభ తీర్మానం చేసిందని తెలిపారు. జీఎస్టీ 2.0 కొత్త శ్లాబుల వల్ల జరిగే మిగతా.. 2లో

## జీఎస్టీ ఎఫెక్ట్: ఎక్కువగా కొనుగోలు చేసే 30 రకాల్లో 11 వస్తువుల రేట్లలో భారీ తగ్గుదల




వినియోగదారుడి నెలవారీ ఖర్చులో మూడో వంతుపై సానుకూల ప్రభావం

సగటు జీఎస్టీ రేటు 11 శాతం నుంచి 9 శాతానికి తగ్గే అవకాశం

చిన్న కార్లపై పన్ను 29 శాతం నుంచి 18 శాతానికి భారీగా తగ్గింపు

కంపెనీలు ప్రయోజనాన్ని బదిలీ చేస్తేనే వినియోగదారులకు పూర్తి లాభం

## భారత్ కు ట్రంప్ బిగ్ రిలీఫ్..! భారీగా తగ్గబోతున్న సుంకాలు ?



సుంకాల మోత మోగిస్తున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ శాంతించారు

మారుతున్న పరిణామాల్లో భాగంగా సుంకాల తగ్గింపు, రద్దుకు తాజా ప్రతిపాదనలు

నవంబర్ 30 తర్వాత జరిమానా సుంకాలు ఉండవని తాను అంచనా వేస్తున్నట్లు ఆయన తెలిపారు.

ప్రస్తుతం 25శాతంగా ఉన్న ప్రతీకార సుంకాన్ని 10-15 శాతానికి తగ్గించవచ్చని అంచనా

## ప్రధాని మోదీపై షర్మిల తీవ్ర ఆరోపణలు



బీజేపీకి ఈసీ కీలుబొమ్మ అని షర్మిల మండిపాటు

దేశవ్యాప్తంగా పథకం ప్రకారం ఓట్ల చోరీ జరిగిందని ఆరోపణ

నకిలీ లాగిన్లతో ఓట్లు తొలగించడం ఉగ్రవాద చర్యతో సమానమని ఫైర్

# చంద్రబాబు గారూ... మీకు అధికారం ఇచ్చింది ఇందుకేనా?: జగన్

- పేదల ఇళ్ల పట్టాల రద్దు చేస్తున్నారంటూ వైఎస్ జగన్ తీవ్ర విమర్శలు
- రిజిస్ట్రేషన్ చేసిన స్థలాలను వెనక్కి తీసుకునే అధికారం ఎవరిచ్చారని సూటి ప్రశ్న
- తమ హయాంలో 31 లక్షల పట్టాలిస్తే, ఇప్పుడు వాటిని లాక్కుంటున్నారని ఆరోపణ
- మిగిలిన ఇళ్ల నిర్మాణాన్ని ఎందుకు నిలిపివేశారని ప్రభుత్వాన్ని నిలదీత
- ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా నిరసనలకు సిద్ధం కావాలని పార్టీ శ్రేణులకు పిలుపు



ప్రభుత్వం పేదలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని, గతంలో తాము పంపిణీ చేసిన ఇళ్ల స్థలాల పట్టాలను రద్దు చేస్తోందని వైసీపీ అధినేత, మాజీ ముఖ్య మంత్రి జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పేదల సొంతింటి కలను నాశనం చేయడానికే చంద్ర బాబుకు ప్రజలు అధికారం ఇచ్చారా అని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఇది పేదలకు ఇచ్చే ప్రభు త్వం కాదని, వారికి ఉన్న వాటిని లాక్కునే 'రద్దుల ప్రభు త్వం' అని మరోసారి రుజువైందని ఆయన విమర్శించారు. గురువారం ఆయన విడుదల చేసిన మిగతా.. 2లో

## బాబోయ్.. మళ్లీ మొదలైన కుండపోత వాన.! హెచ్చరికలు జారీ



హైదరాబాద్, : హైదరాబాద్ మహానగరాన్ని వానలు వదిలేలా కనిపించడం లేదు. బుధవారం కురిసిన వానకే నగరవాసులు ఉక్కిరిబిక్కిరయ్యారు. గంట వ్యవధి లోనే 10 సెం. మీలకు పైగా వర్ష పాతం నమోదైంది. దీంతో భారీగా వరద నీరు రోడ్లపై నిలిచింది. చాలా చోట్ల ఇళ్లలోకి కూడా నీరు వచ్చి చేరింది. ఇక గురువారం (సెప్టెంబర్ 18) సాయంత్రం నుంచి మిగతా.. 2లో

## జీఎస్టీ ఎఫెక్ట్: ఎక్కువగా కొనుగోలు చేసే 30 రకాల్లో 11 వస్తువుల రేట్లలో భారీ తగ్గుదల

దేశంలో వస్తు సేవల పన్ను (జీఎస్టీ) విధానంలో చేపట్టిన తాజా సంస్కరణల వల్ల సామాన్యులకు భారీ ఊరట లభించనుంది. వినియోగదారులు ఎక్కువగా కొనుగోలు చేసే 30 రకాల వస్తువుల్లో 11 వస్తువులపై పన్ను రేట్లు తగ్గనున్నాయి. దీనివల్ల పాలు, ప్రాసెస్ చేసిన ఆహారం వంటి నిత్యావసరాలతో పాటు వాహనాలు, బ్యూటీ సేవలు చౌకగా మారే అవకాశం ఉందని ప్రముఖ రేటింగ్ ఏజెన్సీ క్రిసిల్ రేటింగ్స్ గురువారం విడుదల చేసిన ఒక నివేదికలో వెల్లడించింది.ఈ మార్పుల వల్ల ఒక సగటు వినియోగదారుడి నెలవారీ ఖర్చులో మూడో వంతుపై సానుకూల ప్రభావం పడుతుందని అంచనా. ఈ ప్రధాన వస్తువులపై ప్రస్తుతం సగటున 11 శాతంగా ఉన్న జీఎస్టీ కొత్త విధానంలో 9 శాతానికి తగ్గుతుందని క్రిసిల్ లెక్కగట్టింది. ముఖ్యంగా తక్కువ, మధ్య ఆదాయ వర్గాల వారికి ఈ తగ్గింపు ఎంతగానో మేలు చేస్తుందని నివేదిక పేర్కొంది. అనేక గృహోపకరణాలు, ఆహార పదార్థాలపై పన్ను 0 శాతం లేదా 5 శాతం శ్లాబులోకి రావడంతో వారి కొనుగోలు శక్తి పెరుగుతుందని తెలిపింది.ముఖ్యంగా కార్ల రంగంలో జీఎస్టీ రేట్లు గణనీయంగా తగ్గాయి. ఎంట్రీ లెవల్ చిన్న కార్లపై పన్ను 29 శాతం నుంచి ఏకంగా 18 శాతానికి తగ్గింది. దీనివల్ల ఈ కార్ల ధరలు సగటున 8 నుంచి 9 శాతం వరకు తగ్గే అవకాశం ఉంది. అదేవిధంగా, ప్రీమియం కార్లపై పన్ను 50 శాతం నుంచి 40 శాతానికి తగ్గగా, మధ్యశ్రేణి ఎస్‌యూవీల ధరలు 3.5 శాతం, ప్రీమియం ఎస్‌యూవీల ధరలు 6.7 శాతం మేర తగ్గుతాయని అంచనా వేసింది.అయితే, ఈ పన్ను తగ్గింపు ప్రయోజనాన్ని ఉత్పత్తిదారులు ఎంతవరకు వినియోగదారులకు బదిలీ చేస్తారన్న దానిపైనే ధరల తగ్గుదల ఆధారపడి ఉంటుందని క్రిసిల్ స్పష్టం చేసింది. ఈ ప్రభావం ఈ ఆర్థిక సంవత్సరంతో పాటు వచ్చే ఆర్థిక సంవత్సరంలోనూ కొనసాగవచ్చని పేర్కొంది. ఈ జీఎస్టీ హేతుబద్ధీకరణ ద్వారా సరళమైన పన్ను విధానం ఏర్పడటంతో పాటు, ధరలు తగ్గడం వల్ల వినియోగం పెరిగి ఆర్థిక వ్యవస్థకు ఊతం లభిస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## బాబోయ్.. మళ్లీ మొదలైన కుండపోత వాన.! హెచ్చరికలు జారీ

మొదటి పేజి తరువాయి

నగర వ్యాప్తంగా భారీ వర్షం మళ్లీ మొదలైంది. పలు ప్రాంతాల్లో వరద నీటి ధాటికి మనుషులు గల్లంతవుతున్నారు. ఉదయం నుంచి ఎండగా ఉన్నా.. మధ్యాహ్నం ఉంచి సడెన్‌గా భారీ వర్షం కురుస్తుంది. ఎల్బీ నగర్, వనస్థలిపురం, నాగోల్, బంజారాహిల్స్, అమీర్‌పేట్, పంజాగుట్ట తదితర ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తోంది. ఉదయం ఎండగా ఉన్నప్పటికీ మధ్యాహ్నం నుంచి వర్షం కురుస్తుండటంతో విచిత్ర పరిస్థితి నెలకొంది. ఇవాళ సాయంత్రం మొదలైన వర్షం రాత్రికి సిటీ మొత్తానికి వ్యాపించే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు భావిస్తున్నారు. దీంతో ఈ రాత్రి కూడా కుండపోత వర్షం తప్పేలా లేదని జనాల్లో ఆందోళన మొదలైంది. దీంతో ఆఫీసుల నుంచి ఇళ్లకు వెళ్లే ఉద్యోగులు త్వరగా వెళ్లడం మంచిదని వాతావరణ నిపుణులు సూచిస్తున్నారు. మరోవైపు బుధవారం కూడా సాయంత్రం 6.30 గంటల నుంచే నగరంలో వర్షం మొదలై అర్ధరాత్రి వరకు నాన్?స్టాప్‌గా?వాన కురిసింది. ముషీరాబాద్‌లో అత్యధికంగా 18.43 సెంటీమీటర్ల వర్షాపాతం నమోదైంది. సికింద్రాబాద్‌లో 13 సెం.మీ, శేరిలింగంపల్లిలో 12.6 సెం.మీ, చందానగర్‌లో 11.2 సెం.మీ, లింగంపల్లిలో 10.7 సెం.మీ, జూబ్లీహిల్స్‌లో 8.9 సెం.మీ, ఖైరతాబాద్‌లో 8.5 సెం.మీ వర్షపాతం నమోదైంది. నగరంలోని రోడ్లన్నీ వాన నీటితో మునగడంతో ఎక్కడికక్కడ ట్రాఫిక్ నిలిచిపోయింది. గంటల తరబడి ట్రాఫిక్ జామ్‌లో చిక్కుకుని జనం నానాఇబ్బందులు పడ్డారు.

## నవరాత్రుల వేళ భక్తులకు శుభవార్త.. తిరిగి ప్రారంభమైన వైష్ణో దేవి యాత్ర

మొదటి పేజి తరువాయి

దీంతో భక్తులు, స్థానిక వ్యాపారులు ఊపిరి పీల్చుకున్నారు.గురువారం ఉదయం 6 గంటల నుంచే యాత్రకు భక్తులను అనుమతించారు. బేస్ క్యాంప్ నుంచి ఆలయం వరకు అన్ని సౌకర్యాలు అందుబాటులోకి తెచ్చినట్లు శ్రీ మాతా వైష్ణో దేవి పుణ్యక్షేత్ర మండలి (%ాఎవీఎణూదీ%) అధికారులు తెలిపారు. పొగమంచు కారణంగా తాత్కాలికంగా నిలిచిపోయిన హెలికాప్టర్ సేవలను కూడా తిరిగి ప్రారంభించారు. తొలిరోజే 3,500 మందికి పైగా భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారని, ఉదయం నుంచి భక్తుల రాక నిరంతరాయంగా కొనసాగుతోందని వారు వెల్లడించారు.గతంలో వాతావరణం అనుకూలించకపోవడంతో ఈ యాత్రకు పలుమార్లు అడ్డంకులు ఎదురయ్యాయి. ఆగస్టు 26న యాత్రను నిలిపివేసిన రోజే, మార్గమధ్యంలో కొండచరియలు విరిగిపడి 34 మంది యాత్రికులు మరణించిన విషాద ఘటన చోటుచేసుకుంది. ఆ తర్వాత 22 రోజుల విరామం అనంతరం నిన్న యాత్రను పునరుద్ధరించినా, వాతావరణం మళ్లీ క్షీణించడంతో వెంటనే నిలిపివేయాల్సి వచ్చింది. ఈ నెల 22 నుంచి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో రాబోయే రోజుల్లో భక్తుల రద్దీ భారీగా ఉంటుందని ఆలయ మండలి అంచనా వేస్తోంది. "యాత్ర పునఃప్రారంభం కావడం మనందరి విశ్వాసానికి, దృఢ సంకల్పానికి నిదర్శనం. భక్తుల భద్రత, సౌకర్యాలకే మా ప్రథమ ప్రాధాన్యత" అని రిజిస్ట్రేషన్ కౌంటర్‌లోని ఓ అధికారి వ్యాఖ్యానించారు. యాత్ర సజావుగా సాగేందుకు భక్తులు అన్ని మార్గదర్శకాలను, వాతావరణ సూచనలను తప్పనిసరిగా పాటించాలని ఆలయ మండలి విజ్ఞప్తి చేసింది.

## నేపాల్ నూతన ప్రధానికి మోదీ ఫోన్.. అండగా ఉంటామని హామీ

కష్టకాలంలో ఉన్న పొరుగు దేశం నేపాల్‌కు భారత్ సంపూర్ణ మద్దతు ఇస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హామీ ఇచ్చారు. ఆ దేశ తాత్కాలిక ప్రభుత్వ నూతన ప్రధానిగా నియమితులైన సుశీల కర్కితో ఆయన ఫోన్‌లో మాట్లాడారు. ఈ సంభాషణ ఎంతో ఆత్మీయంగా, భరోసా ఇచ్చేదిగా జరిగిందని ప్రధాని మోదీ తెలిపారు. ఇటీవల నేపాల్‌లో జరిగిన నిరసనలు, సంభవించిన ప్రాణనష్టం పట్ల ప్రధాని మోదీ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఈ క్లిష్ట సమయంలో నేపాల్‌కు అండగా నిలుస్తామని, అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని ఆయన స్పష్టం చేశారు. నేపాల్‌లో శాంతి, స్థిరత్వాన్ని పునరుద్ధరించేందుకు సుశీల కర్కి చేస్తున్న ప్రయత్నాలకు భారత్ పూర్తి అండదండలు అందిస్తుందని ఆయన పునరుద్ఘాటించారు. ఈ సంభాషణ వివరాలను ప్రధాని మోదీ స్వయంగా 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. "నేపాల్ తాత్కాలిక ప్రభుత్వ ప్రధాని సుశీల కర్కితో ఆత్మీయంగా మాట్లాడాను. ఇటీవల జరిగిన ప్రాణనష్టంపై నా ప్రగాఢ సానుభూతిని తెలియజేశాను. శాంతి, స్థిరత్వాన్ని నెలకొల్పే ఆమె ప్రయత్నాలకు మా సంపూర్ణ మద్దతు ఉంటుందని మరోసారి హామీ ఇచ్చాను" అని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు. అదేవిధంగా, శుక్రవారం జరగనున్న నేపాల్ జాతీయ దినోత్సవాన్ని పురస్కరించుకుని సుశీల కర్కికి, నేపాల్ ప్రజలకు ప్రధాని మోదీ ముందుగానే శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఏపీ లిక్కర్ స్కామ్ లోకి ఈడీ ఎంట్రీ... 5 రాష్ట్రాల్లో సోదాలు



ఏపీ మద్యం కుంభకోణం కేసు దర్యాప్తులో కీలక మలుపు చోటుచేసుకుంది. ఈ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) రంగంలోకి దిగింది. ఏపీ, తెలంగాణ సహా మొత్తం ఐదు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు నిర్వహిస్తుండటం కలకలం రేపుతోంది. ఈ కుంభకోణంతో సంబంధం ఉన్న నిందితుల సంస్థలు, వారి కార్యాలయాలే లక్ష్యంగా ఈడీ అధికారులు తనిఖీలు చేపట్టారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, ఢిల్లీ రాష్ట్రాల్లోని దాదాపు 20 ప్రదేశాలలో ఈ సోదాలు జరుగుతున్నట్లు సమాచారం. మనీలాండరింగ్ కోణంలో దర్యాప్తు చేసేందుకు ఈడీ ఈ కేసును సుమోటోగా స్వీకరించినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా, ఈ కేసును ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) విచారిస్తున్న విషయం తెలిసిందే. సిట్ ఇప్పటివరకు ఈ కేసులో 29 మంది వ్యక్తులు, 19 సంస్థలను నిందితులుగా గుర్తించింది. వీరిలో 12 మందిని అరెస్టు చేయగా, ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి, బాలాజీ గోవిందప్ప, పైలా దిలీప్ బెయిల్‌పై విడుదలయ్యారు. చెవిరెడ్డి భాస్కరరెడ్డి, మిథున్ రెడ్డి, వెంకటేశ్ నాయుడు సహా మిగిలిన 8 మంది నిందితులు ఇంకా జ్యుడీషియల్ కస్టడీలోనే ఉన్నారు. సిట్ దర్యాప్తు కొనసాగుతుండగానే, ఇప్పుడు ఈడీ కూడా రంగంలోకి దిగడంతో ఈ కేసులో మరిన్ని కీలక పరిణామాలు చోటుచేసుకునే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# రాష్ట్ర విద్యా వ్యవస్థకు 2047 వరకు దిశా నిర్దేశం

మొదటి పేజి తరువాయి



తగి నట్టుగా తెలంగాణ విద్యా విధానాన్ని రూపొందించాలన్నారు. ఇది దేశానికి దిక్సూచిలా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు విద్యావేత్తలకు సూచించారు.

రాష్ట్ర విద్యా విధానంపై అధికారులకు సీఎం రేవంత్ కీలక ఆదేశాలు

ప్రస్తుత విద్యా విధానంలో భాష ఉన్న వారి వద్ద జ్ఞానం లేదని, జ్ఞానం ఉన్నచోట భాష లేదని, ఆ రెండు ఉన్నవాళ్ల వద్ద నైపుణ్యాలు లేవని ఈ మూడింటి మేళవింపుగా విద్యను అందించే లక్ష్యంతో రాష్ట్ర విద్యా విధానాన్ని రూపొందించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు దిశా నిర్దేశం చేశారు.రాష్ట్రంలో విద్యారంగంలో ఇప్పటివరకు చేసిన దానితో తాము సంతృప్తి చెందడం లేదన్నారు.

### విద్యా వ్యవస్థ సమూల ప్రక్షాళనకు నిర్ణయం

ప్రాథమిక స్థాయి నుంచి యూనివర్సిటీ విద్య వరకు సమూల ప్రక్షాళన చేయాలని నిర్ణయించుకున్నామని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. గత ప్రభుత్వాలు పేదరిక నిర్మూలనకు భూములను, నిధులను పంచితే ఇప్పుడు తమ దగ్గర పంపకానికి భూములు, తగినన్ని నిధులు లేవని ప్రస్తుత కాలంలో పేదరిక నిర్మూలనకు విద్య తప్ప మరొక ఆయుధం లేదని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.

విద్యా ప్రమాణాలు పెరగలేదన్న సీఎం రేవంత్

రాష్ట్రంలో ప్రతి సంవత్సరం లక్షల మంది విద్యార్థులు చదువులు పూర్తి చేసుకుని ఉద్యోగాల కోసం ఎదురు చూస్తుంటే, ముఖ్యంగా ఇంజనీరింగ్ విద్యార్థులు లక్ష మందికి పైగా ఉత్తీర్ణులు అయితే వారిలో 10 శాతం మందికి కూడా ఉద్యోగాలు రావడం లేదన్నారు. దేశ విదేశాలలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు భారీగా అందుబాటులోకి వచ్చినా, విద్య ప్రమాణాలు ఆ స్థాయిలో పెరగలేదని రేవంత్ రెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు.

సబ్ కమిటీలుగా ఏర్పడి తెలంగాణా విద్యా పాలసీ తయారు చెయ్యాలన్న సీఎం

ప్రభుత్వ పాఠశాలలలో ప్రతి సంవత్సరం విద్యార్థుల సంఖ్య తగ్గుతోందని, ప్రైవేట్ బడులలో నర్సరీ నుంచి తరగతులు ఉంటే, ప్రభుత్వ పాఠశాలలలో ఒకటవ తరగతి నుంచి తరగతులు ప్రారంభమవుతున్నాయి అని పేర్కొన్న సీఎం రేవంత్ రెడ్డి నర్సరీ నుంచి ప్రభుత్వ పాఠశాలల విద్యా విధానాన్ని రూపొందించాలన్నారు. ప్రాథమిక, ఉన్నత, సాంకేతిక, నైపుణ్య విద్యల పై సబ్ కమిటీలుగా ఏర్పడి ఉత్తమ డాక్యుమెంట్ ను రూపొందించాలన్నారు.

2047 వరకు దిశా నిర్దేశం చేసేలా తెలంగాణ విద్యావిధానం

సిలబస్ వనరుల సమీకరణ విధానం అమలు పైన స్పష్టత అవసరమని ఆయన అన్నారు. రాష్ట్ర విద్యా వ్యవస్థకు 2047 వరకు దిశా నిర్దేశం చేసేలా తెలంగాణ విద్యావిధానం రూపొందించాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. డిసెంబర్ 9న ఆవిష్కరించనున్న తెలంగాణ దార్శనికత పత్రం 2047 లో దీనికి కూడా ఒక అధ్యాయం కేటాయిస్తామని తెలిపారు విద్య కార్పొరేషన్ ఏర్పాటు చేసి మౌలిక వసతుల మెరుగుదలకు నిధులను కేటాయించాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. విద్యాభివృద్ధికి తీసుకునే రుణాలను ఎఫ్ఆర్బీఎం పరిమితి నుంచి తొలగించాలని కేంద్రాన్ని కోరామని కూడా ఆయన పేర్కొన్నారు.

# డబుల్ డిజిట్స్ సాధించే ఏకైక దేశం భారతదేశమే..

మొదటి పేజి తరువాయి

ప్రయోజనాల గురించి శాసనసభ ద్వారా రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. తన రాజకీయ జీవితంలో మొదటిసారి ఇలాంటి జీఎస్టీ సవరణలు చూశానని చెప్పుకొచ్చారు సీఎం చంద్రబాబు. గతంలో డబ్బులు లేనప్పుడు ట్యాక్స్ వేసేవారని.. దీంతో ప్రజలు ఇబ్బందులు పడేవారని తెలిపారు. ఆర్థిక సంస్కరణలు, టెక్నాలజీ, సవరణలను అమలు చేయడానికి తాను ముందు ఉంటానని ఉద్ఘాటించారు. ఎవరైతే సంపద సృష్టించలేరో వారికి సంక్షేమం ఇచ్చే అర్హత లేదని చమత్కరించారు. జీఎస్టీ స్లాబ్‌లలో మార్పు వస్తే ఇబ్బందులు వస్తాయని.. ఆదాయం తగ్గుతుందని ఆర్థిక శాఖ అధికారులు తనకు మొదట చెప్పారని గుర్తుచేశారు. అయితే వారితో దేశమే తొలి ప్రాధాన్యమని .. దాని తర్వాతే ఆదాయమని తాను చెప్పానని అన్నారు. ముందు ఏపీ నుంచి అధికారులు వెళ్లి జీఎస్టీ 2.0 సంస్కరణలకు మద్దతు ఇవ్వాలని ఆదేశించినట్లు చెప్పారు. ఐదు టైర్ల స్లాబ్‌ల నుంచి 2 స్లాబ్‌లకు జీఎస్టీని మార్చడం వల్ల 140 కోట్ల మందికి మేలు జరుగుతుందని తెలిపారు. ఈసారి అన్ని




పండుగలు ఘనంగా చేసుకునే అవకాశం వస్తుందని చెప్పుకొచ్చారు. గతంలో సంక్రాంతికి కానుక ఇచ్చామని... ఈరోజు జీఎస్టీ సవరణలతో 12 శాతంలో ఉన్న వారు సున్నా శాతం జీఎస్టీ కిందకు వచ్చేస్తారని తెలిపారు. కొంతమందే ఇలాంటి జీఎస్టీ సవరణలు చేయగలుగుతారని... అలాంటి వారిలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముందుంటారని ఉద్ఘాటించారు సీఎం చంద్రబాబు. 11 సంవత్సరాల్లో ప్రధాని మోదీ నిర్ణయాలు చూస్తే ట్యాక్స్ పేయర్స్ 130 శాతం మంది పెరిగారని వివరించారు. జీఎస్టీ బిల్లులు 207 శాతం పెరిగాయని... ఈరోజు రూ.22.08 లక్షల కోట్ల ఆదాయం జీఎస్టీ ద్వారా వస్తోందని వెల్లడించారు. అన్ని రాష్ట్రప్రభుత్వాలకు జీఎస్టీ 2.0 సవరణలను వివరించిన తర్వాతనే ఆమోదించారని తెలిపారు. ఇంకా కొంచెం కష్టపడితే డబుల్ డిజిట్స్ సాధించే ఏకైక దేశం భారతదేశమే అవుతుందని నొక్కిచెప్పారు సీఎం చంద్రబాబు. జీఎస్టీ వల్ల రూ.2లక్షల కోట్లు జనరేట్ అవుతుందని వివరించారు. ఎంత ఇన్సెంటివ్స్ ఇస్తున్నామో అంత ప్రభావం జీఎస్టీ 2.0 సవరణల ఒక్క నిర్ణయం వల్ల వస్తుందని అన్నారు. ట్యాక్స్ , ఉద్యోగాలు, ఆదాయం ఇలా ఒకదానికి ఒకటి ఆధారపడి ఉండి ఆర్థిక వ్యవస్థకు బూస్ట్‌గా తయారు అవుతాయని చెప్పుకొచ్చారు. ఈ బెనిఫిట్‌ను డబుల్ ఇంజన్ సర్కార్ ఎలా ఉపయోగపడుతుందో ప్రజలకు చెప్పాలని సూచించారు. నిత్యావసరాలు చాలా వరకూ బెనిఫిట్ లభిస్తుందని పేర్కొన్నారు. కార్లు, ఏసీలు, ఫ్రిడ్జ్‌లు 28 నుంచి 18శాతం జీఎస్టీ తగ్గుతుందని.. దీంతో మధ్యతరగతి వారు కూడా ఏసీలు వినియోగించడానికి ముందుకు వస్తారని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## మద్యం స్కాంలో వాస్తవాలు బయటపెడతాం : కొల్లు రవీంద్ర

మొదటి పేజి తరువాయి

కొల్లు రవీంద్ర తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ కుంభకోణంపై ఇప్పటికే ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) విచారణ జరుపుతోందని, త్వరలోనే అన్ని వాస్తవాలు ప్రజల ముందు ఉంచుతామని ఆయన స్పష్టం చేశారు. శాసనమండలిలో బెల్టుషాపులు, నకిలీ మద్యం అమ్మకాలపై జరిగిన చర్చలో వైసీపీ ఎమ్మెల్సీలు తోట త్రిమూర్తులు, శివరామిరెడ్డి అడిగిన ప్రశ్నలకు మంత్రి కొల్లు రవీంద్ర సమాధానమిచ్చారు. మద్యం విషయంలో గత ప్రభుత్వం అంతా మంచి చేసిందని వైసీపీ నేతలు చెప్పడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు. "గత ఐదేళ్లలో నాసిరకం మద్యం తాగి ప్రజలు అనారోగ్యం పాలయ్యారు. దీనిపై సిట్ విచారణ కొనసాగుతోంది, నిజానిజాలు త్వరలో తేలుతాయి" అని ఆయన అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన మద్యం విధానం అత్యంత పారదర్శకంగా ఉందని మంత్రి తెలిపారు. "మద్యాన్ని మేం ఎప్పుడూ ఆదాయ వనరుగా చూడలేదు. మా విధానం ఎంత పారదర్శకంగా ఉందంటే, పక్క రాష్ట్రాలు కూడా దానిపై అధ్యయనం చేస్తున్నాయి. మద్యం దుకాణదారులు నిబంధనలు ఉల్లంఘిస్తే తొలిసారి జరిమానా, రెండోసారి లైసెన్స్ సస్పెండ్ చేయడం వంటి కఠిన చర్యలు తీసుకుంటున్నాం. సరఫరాను పర్యవేక్షించడానికి పటిష్ఠమైన వ్యవస్థను ఏర్పాటు చేశాం" అని వివరించారు. నాసిరకం మద్యం అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని, కేసులు నమోదు చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. అయితే, రాష్ట్రంలో మద్యం కారణంగా మరణించినట్లుగా ఇప్పటివరకు ఎక్కడా ఒక్క కేసు కూడా నమోదు కాలేదని ఆయన సభకు తెలియజేశారు.

## భారత్ కు ట్రంప్ బిగ్ రిలీఫ్..! భారీగా తగ్గబోతున్న సుంకాలు ?

రష్యా చమురు కొంటున్నామనే కారణంతో భారత్ పై గత కొంతకాలంగా సుంకాల మోత మోగిస్తున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ శాంతించారు. భారత్ తో వాణిజ్య చర్చలు ప్రారంభించిన తర్వాత వేగంగా మారుతున్న పరిణామాల్లో భాగంగా సుంకాల తగ్గింపు, రద్దుకు తాజా ప్రతిపాదనలు చేశారు. దీంతో భారత్ కు భారీ ఊరట లభించడం ఖాయంగా కనిపిస్తోంది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వ ముఖ్య ఆర్థిక సలహాదారు అనంత నాగేశ్వరన్ కీలక విషయాలు వెల్లడించారు. భారత వస్తువులపై విధించిన జరిమానా సుంకాలను అమెరికా త్వరలో ఉపసంహరించుకుంటుందని, రాబోయే వారాల్లో ప్రతీకార సుంకాలను కూడా సడలిస్తుందని కేంద్ర ముఖ్య ఆర్థిక సలహాదారు వి. అనంత నాగేశ్వరన్ తెలిపారు. దీంతో అధిక సుంకాల వల్ల దెబ్బతిన్న ఎగుమతిదారులకు ఉపశమనం లభిస్తుందని ఆశిస్తున్నట్లు వెల్లడించారు. ఆగస్టులో అమెరికా విధించిన 25శాతం జరిమానా సుంకాన్ని నవంబర్ చివరి నాటికి ఉపసంహరించుకోవచ్చని తెలిపారు. నవంబర్ 30 తర్వాత జరిమానా సుంకాలు ఉండవని తాను అంచనా వేస్తున్నట్లు ఆయన తెలిపారు. జరిమానా సుంకం , ప్రతీకార సుంకంపై రాబోయే రెండు నెలల్లో ఒక పరిష్కారం లభిస్తుందని నమ్ముతున్నట్లు నాగేశ్వరన్ తెలిపారు. ప్రస్తుతం 25శాతంగా ఉన్న ప్రతీకార సుంకాన్ని 10-15 శాతానికి తగ్గించవచ్చని అంచనా వేస్తున్నట్లు తెలిపారు. ఇలా మొత్తం సుంకాల వివాదం రాబోయే 8-10 వారాల్లో పరిష్కారమవుతుందని పేర్కొన్నారు. అయితే ఇది తన వ్యక్తిగత అంచనా అని, అధికారిక హామీ ఆధారంగా కాదన్నారు. భారతదేశ ప్రధాన వాణిజ్య సంధానకర్త, వాణిజ్య మంత్రిత్వ శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేష్ అగర్వాల్, దక్షిణ,మధ్య ఆసియాకు అమెరికా వాణిజ్య ప్రతినిధి బ్రెండన్ లించ్‌ను ఢిల్లీలో కలిసిన నేపథ్యంలో ఈ ప్రకటన రావడం విశేషం. ట్రంప్ విధించిన రెట్టింపు పన్నుల వల్ల కొన్ని భారతీయ ఉత్పత్తులు 50 శాతం వరకు సుంకాలను ఎదుర్కోవాల్సి వచ్చింది. ఇది వస్త్రాలు, ఇంజనీరింగ్ వస్తువులు, కొన్ని ఆహార ఉత్పత్తులు వంటి శ్రమతో కూడిన రంగాలలో ఎగుమతిదారులకు మార్జిన్‌లను తగ్గించింది. ఇప్పుడు ట్రంప్ పాక్షికంగా అయినా వెనక్కి తగ్గడం వల్ల ఖర్చు ఒత్తిళ్లు తగ్గుతాయని అంచనా వేస్తున్నారు. అలాగేభారత్ చర్చల పరిష్కారం కోసం ప్రయత్నిస్తున్నప్పటికీ, అమెరికా దేశీయ రాజకీయ లెక్కలు కూడా ఫలితంలో కీలకంగా మారాయని అధికారులు అంగీకరిస్తున్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది: మంత్రి సీతక్క



తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి సీతక్క తెలిపారు. ఖమ్మం జిల్లా వైరా మున్సిపాలిటీలో పర్యటించిన సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రజల సంక్షేమం, అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం అంకితభావంతో పనిచేస్తోందని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ పార్టీ నిరాధార ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. యూరియా సరఫరా బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని, ఈ విషయంలో రైతులను తప్పుదోవ పట్టించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం సరికాదని ఆమె అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందని ఆమె విమర్శించారు. భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్లకు తక్షణమే మరమ్మతులు చేయిస్తామని ఆమె హామీ ఇచ్చారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నామని ఆమె స్పష్టం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు కేంద్ర ప్రభుత్వం చొరవ చూపాలని ఆమె డిమాండ్ చేశారు.

## ప్రధాని మోదీపై షర్మిల తీవ్ర ఆరోపణలు

కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వంపై, భారత ఎన్నికల సంఘం (ఈసీఐ)పై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సంచలన ఆరోపణలు చేశారు. దేశంలో పథకం ప్రకారం ఓట్ల చోరీ జరిగిందని, దీని వెనుక ప్రధాని మోదీ ఉన్నారని ఆమె తీవ్రస్థాయిలో విమర్శించారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఓట్ల తొలగింపు వ్యవహారంపై ఆధారాలతో మాట్లాడుతుంటే, ప్రధాని మోదీ బండారం బయటపడుతోందని గురువారం ఎక్స్ వేదికగా వ్యాఖ్యానించారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన ఎన్నికల సంఘం, బీజేపీకి కీలుబొమ్మగా మారిందని షర్మిల ఆరోపించారు. లక్షలాది మంది ఓటు హక్కును కాలరాస్తూ, బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తోందని దుయ్యబట్టారు. "ప్రధాని మోదీ కోసం అవసరమైన చోట దొంగ ఓట్లు సృష్టించడం, కాంగ్రెస్‌కు అనుకూలమైన చోట ఓట్లు తొలగించడం ద్వారా ఈసీ తన స్వయంప్రతిపత్తిని కోల్పోయింది" అని ఆమె పేర్కొన్నారు.

కర్ణాటకలోని అలంద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుస్తుందనే ఉద్దేశంతోనే, నకిలీ లాగిన్ల ద్వారా సుమారు 6 వేల ఓట్లను తొలగించారని ఆమె ఆరోపించారు. సాఫ్ట్‌వేర్‌ను హైజాక్ చేసి, ఆటోమేటెడ్ ప్రోగ్రామింగ్ ద్వారా ఓట్లను తొలగించడం దేశద్రోహంతో సమానమని షర్మిల అభిప్రాయపడ్డారు. నకిలీ ధృవపత్రాలు, తప్పుడు ఫోన్ నంబర్లతో ఓట్లను అక్రమంగా తొలగించడాన్ని ఉగ్రవాద చర్యగా ఆమె అభివర్ణించారు. రాహుల్ గాంధీ డిమాండ్ చేసిన విధంగా, తొలగించిన ఓటర్ల పూర్తి వివరాలను, వాటికి ఉపయోగించిన ఫోన్ నంబర్లు, ఓటీపీల సమాచారాన్ని వారం రోజుల్లోగా బహిర్గతం చేయాలని ఆమె ఎన్నికల సంఘాన్ని డిమాండ్ చేశారు. అలా చేయని పక్షంలో, ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీస్తున్న వారికి ఈసీనే స్వయంగా రక్షణ కల్పిస్తున్నట్లు భావించాల్సి ఉంటుందని షర్మిల హెచ్చరించారు.

# చంద్రబాబు గారూ... మీకు అధికారం ఇచ్చింది ఇందుకేనా?: జగన్

మొదటి పేజి తరువాయి

ఒక ప్రకటనలో, ప్రస్తుత ప్రభుత్వ విధానాలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "పేద అక్కచెల్లెమ్మలకు రిజిస్ట్రేషన్ చేసి మరీ ఇచ్చిన ఇళ్ల స్థలాలను రద్దు చేసే అధికారం మీకు ఎవరు ఇచ్చారు? వాళ్లు ఇళ్లు కట్టుకునేలా అండగా నిలబడాల్సింది పోయి, మా హయాంలో ఇచ్చిన స్థలాలను లాక్కుంటారా? వారి ఉసురు పోసుకుంటారా?" అంటూ ప్రభుత్వంపై ప్రశ్నల వర్షం కురిపించారు. ఈ నిర్ణయాన్ని తక్షణం వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. తమ ప్రభుత్వ హయాంలో చేపట్టిన "పేదలందరికీ ఇళ్లు" కార్యక్రమం వివరాలను జగన్ వెల్లడించారు. ఈ పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా 71.8 వేల ఎకరాల భూమిని సేకరించి, 31.19 లక్షల మంది పేద మహిళలకు వారి పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించి పట్టాలు అందించామని గుర్తుచేశారు. కేవలం భూమి కొనుగోలుకే రూ. 11,871 కోట్లు ఖర్చు చేశామని, ఈ స్థలాల ప్రస్తుత మార్కెట్ విలువ రూ. 1.5 లక్షల కోట్ల కంటే ఎక్కువే ఉంటుందని ఆయన అంచనా వేశారు. కొన్ని ప్రాంతాల్లో ఒక్కో పట్టా విలువ రూ. 10 లక్షల నుంచి రూ. 15 లక్షల వరకు ఉందని తెలిపారు. తమ ఐదేళ్ల పాలనలో ఇళ్ల స్థలాల కోసం ఎక్కడా ధర్నాలు, ఆందోళనలు కనిపించకపోవడమే తమ చిత్తశుద్ధికి నిదర్శనమని జగన్ పేర్కొన్నారు.ఇళ్ల నిర్మాణంలోనూ తమ ప్రభుత్వం రికార్డు సృష్టించిందని జగన్ తెలిపారు. మొత్తం 21.75 లక్షల ఇళ్ల నిర్మాణానికి అనుమతులు ఇచ్చి పనులు ప్రారంభిస్తే, రాష్ట్రంలో 17,005 కొత్త కాలనీలు రూపుదిద్దుకున్నాయని వివరించారు. కరోనా వంటి తీవ్రమైన సంక్షోభ పరిస్థితులను ఎదుర్కొని కూడా, తమ ఐదేళ్ల పాలనలో 9 లక్షలకు పైగా ఇళ్ల నిర్మాణం పూర్తి చేశామని ఆయన తెలిపారు. 2023 అక్టోబర్ 12న ఒకే రోజు 7,43,396 ఇళ్లను ప్రారంభించి చరిత్ర సృష్టించామని, చంద్రబాబు తన జీవితంలో ఎప్పుడైనా ఇలాంటి ఘనత సాధించారా అని ప్రశ్నించారు. మిగిలిన ఇళ్ల నిర్మాణాన్ని ప్రస్తుత ప్రభుత్వం ఎందుకు నిలిపివేసిందని, ఇది పేదల ఆశలను వమ్ము చేయడం కాదా అని నిలదీశారు.లబ్ధిదారులకు అందించిన ఆర్థిక చేయూత గురించి కూడా జగన్ ప్రస్తావించారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే రూ. 1.8 లక్షల సాయానికి అదనంగా, తమ ప్రభుత్వం అనేక విధాలుగా ఆదుకుందని చెప్పారు. సిమెంట్, స్టీల్



వంటి నిర్మాణ సామగ్రిని తక్కువ ధరలకే అందించి, ఉచితంగా ఇసుక సరఫరా చేసి, పావలా వడ్డీకే రుణాలు ఇప్పించి ప్రతి ఇంటి నిర్మాణానికి అండగా నిలిచామని గుర్తుచేశారు. కేవలం ఇళ్లు కట్టడమే కాకుండా, ఆ కాలనీలలో తాగునీరు, విద్యుత్, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాల కల్పనకు సుమారు రూ. 3,555 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు.తమ హయాంలో ఈ కార్యక్రమాన్ని అడ్డుకోవడానికి టీడీపీ నేతలు కోర్టుల్లో కేసులు వేసి అడ్డంకులు సృష్టించారని ఆరోపించారు. అమరావతిలో పేదలకు ఇళ్ల పట్టాలు ఇస్తే 'సామాజిక అసమతుల్యత' వస్తుందంటూ కోర్టుల ద్వారా స్టేలు తెచ్చారని గుర్తు చేశారు. ఇప్పుడు ఇళ్లు కట్టని స్థలాలను వెనక్కి తీసుకుని, వాటిని ప్రైవేట్ ఇండస్ట్రియల్ పార్కుల కోసం కేటాయిస్తామని ప్రకటించడం సిగ్గుచేటని విమర్శించారు. ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, పేదల పక్షాన న్యాయపోరాటం చేయడంతో పాటు, రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు, నిరసనలకు దిగుతామని ఆయన స్పష్టం చేశారు. ఇందుకు సిద్ధంగా ఉండాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

## మహాత్మా గాంధీ గారి జయంతిని పురస్కరించుకుని "స్వచ్ఛత హీ సేవ" కార్యక్రమం






నేటి శుభోదయ బాపట్ల: బాపట్ల పురపాలక సంఘం,18-09-2025.: ఈ సంవత్సరం అక్టోబర్ 2న మహాత్మా గాంధీ గారి జయంతిని పురస్కరించుకుని తేదీ:17.09.2025 నుంచి తేదీ:02.10.2025 వరకు "స్వచ్ఛత హీ సేవ"



అను కార్యక్రమం లో భాగంగా "స్వచ్ఛోత్సవ్" ప్రత్యేక కార్యక్రమమును చేయుటకు గౌరవ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయించిన నేపథ్యంలో, బాపట్ల పురపాలక సంఘం పరిధిలో గౌరవ మునిసిపల్ కమిషనర్ శ్రీ.జి.రఘునాథ రెడ్డి ఆధ్వర్యంలో 19 వ వార్డు రైతు బజార్ మరియు మార్కెట్ ఏరియా ఆవరణమును, మార్కెట్ ప్రధాన వీధులను శుభ్రపరచడం జరిగింది. ఈకార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్లు సయ్యద్ నజీర్, కరుణా,పురపాలక , మెప్మా సిబ్బంది, అర్.పి. లు,సచివాలయ పారిశుధ్య మరియు పర్యావరణ కార్యదర్శులు, పాల్గొనడం జరిగింది.

## కోరుకొండ మండలం బూరుగుపూడి లో మహిళలకు 40, వేలు రూపాయలు విలువ చేసే కుట్టు మిషన్లు పంపిణీ చేసిన రామసేన అధ్యక్షులు 'కంబాల'






కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి: భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ పుట్టినరోజు సందర్భంగా కోరుకొండ మండలం బూరుగుపూడి గ్రామంలోని శ్రీ శ్రీనివాసం, శ్రీ ప్రేమ బాల మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ లోని ఉచిత టైలరింగ్ శిక్షణ



కేంద్రంలోని మహిళలకు విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు 40,000 వేలు రూపాయలు విలువ చేసే ఐదు కుట్టు మిషన్లను బుధవారం పంపిణీ చేసారు. తొలిత ఆయనకు మహిళలు హారతులు పట్టి పూలమాలతో ఘన



స్వాగతం పలికారు. గ్రామంలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ నరేంద్ర మోడీ స్ఫూర్తితో ప్రజలకు సేవ చేయడం కోసం తాను రాజకీయాల్లోకి రావడం జరిగిందన్నారు. రామసేన సంస్థను స్థాపించి, రంపచోడవరం, రాజానగరం జగ్గంపేట, మూడు నియోజకవర్గాల్లో ప్రజలకు విశిష్టమైన సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు రామసేన సభ్యులు, వరసాల ప్రసాద్, బత్తుల నానాజీ, దాసరి ధర్మరాజు పెద్దాడ వెంకన్న దొర, పసల గణేష్, దేశాల నరేష్, నాగ రమేష్, దోసపాటి సుబ్బారావు, చిన్న సుబ్బారావు, మండే గౌతమ్, కాకర దుర్గారావు, నండూరి దుర్గారావు, మందపాటి సతీష్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.బి

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన నవీన్ కుమార్



**బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు బూర్గుల నవీన్ కుమార్**

( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 18:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామం ఏనుగుచెరువు తండాకు .. చెందిన మోతి స్వర్గస్తులయ్యారు..కీ,,, శే,, భర్త టీక్య నాయక్, మోతి బుధవారం మరణించిన విషయం తెలుసుకున్న వెంటనే అక్కడికి చేరుకున్న బూరుగుల నవీన్ కుమార్ కుటుంబ అవసరాల నిమిత్తం 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది యొక్క కార్యక్రమంలో రఘునాయక్, కృపానందం, యేసురత్నం, పెద్దల ఆధ్వర్యంలో ఆర్థిక సహాయాన్ని బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు బూర్గుల నవీన్ కుమార్ అందజేయడం జరిగింది

## 1.60 లక్షలతో ఉచిత చేతి పంపులు ఏర్పాటు

**సి డి ఎ కార్యదర్శి ఏఐసీసీ రాష్ట్ర అధ్యక్షుడు రెవ. ఎనోష్ కుమార్.**



నేటి శుభోదయ దినపత్రిక కల్లూరు ప్రతినిధి. సెప్టెంబర్ 18.: కల్లూరు మండలం పరిధిలో ఎన్టీఆర్ కాలనీ చంద్రుపట్ల గ్రామంలో సెంటర్ ఫర్ డెవలప్మెంట్ యాక్షన్ సంస్థ ఆధ్వర్యంలో 1.60 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన మంచినీటి చేతిపంపులను గురువారం సి డి ఎ కార్యదర్శి ఏఐసీసీ రాష్ట్ర అధ్యక్షులు ఏనోష్ కుమార్ ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు కొన్ని సంవత్సరాలుగా మంచినీటి సమస్యలతో ఇబ్బంది ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులు తెలియజేయడం జరిగిందన్నారు ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్న విషయం తెలిసిన వెంటనే స్పందించి సెంటర్ ఫర్ డెవలప్మెంట్ యాక్షన్ సంస్థ ద్వారా వన్. 1.60 లక్షల రూపాయల విలువ గల ఉచిత చేత పంపులను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు మండల పరిసర ప్రాంతాల్లో దాహార్తిని తీర్చేందుకుగాను ప్రజలుపడుతున్న చోట



ఇబ్బందులు పడుతున్న చోట గుర్తించి వారి అవసరాల కు అనుగుణంగా ఉచితంగా చేతిపంపులను వేస్తున్నట్లు తెలిపారు ఈ సందర్భంగా గ్రామస్తులు నాయకులు కృతజ్ఞతలు తెలిపారు అనంతరం గ్రామస్తులు వారిని పూలమాలతో ఘనంగాసన్మానించారు ఈ కార్యక్రమంలో మీడియా సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి దేవిడ్ రాజు తాళ్లూరు సుమన్ పూర్ణచంద్రరావు గొల్లమండల ప్రసాద్ కాటమనేని వెంకటేశ్వరరావు బొక్క వెంకటేశ్వర్లు ఇనపనూరి ముత్తయ్య వల్లభనేని రవి గ్రామస్తులు మాగంటి గణేష్ మహిళలు పాల్గొన్నారు.

# బ్లడ్ క్యాన్సర్ ప్రాణాంతక వ్యాధి కాదు

**చికిత్సతో నయం చేయవచ్చు**

**సెప్టెంబర్ మాసంను బ్లడ్ క్యాన్సర్ మాసంగా జరుపుకుంటారు**

**హైటెక్ సిటీ యశోద హాస్పిటల్ సీనియర్ వైద్యులు డాక్టర్ గణేష్ జైశెత్వార్**




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్: సెప్టెంబర్ 18 (నేటి శుభోదయ): రక్త క్యాన్సర్ ప్రాణాంతకమైన వ్యాధి కాదని అత్యాధునిక వైద్య విధానం ద్వారా నయం చేయవచ్చని హైటెక్ సిటీ యశోద హాస్పిటల్ సీనియర్ వైద్యులు డాక్టర్ గణేష్ జైశెత్వార్ అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ మాసం రక్త క్యాన్సర్ దినోత్సవంగా జరుపబడుతుందని,రక్త క్యాన్సర్ అనేది ప్రాణాంతకమైన వ్యాధి కాదని ఇట్టి వ్యాధిని అత్యాధునిక చికిత్స ద్వారా నయం చేయవచ్చని తెలిపారు.ఇట్టి క్యాన్సర్ అత్యంత ఖరీదైన వైద్యం అభివృద్ధి చెందిన దేశాలలో 10 కోట్ల రూపాయల ఖర్చు అవుతుందని,ఇక్కడ మాత్రం 20 లక్షలలో ఇట్టి వైద్యం పూర్తవుతుందని తెలిపారు.నిజామాబాద్ జిల్లాకు చెందిన ప్రతాప్ అనే బాలుడు బ్లడ్ క్యాన్సర్ తో బాధపడుతూ చికిత్స నిమిత్తం హైదరాబాదులోని యశోద ఆసుపత్రిని సంప్రదించగా 2014 నుండి 2017 వరకు చికిత్స అందజేయడంతో బాలుడు అత్యంత మెరుగై క్రీడలలో,చదువులో రాణిస్తున్నాడని,13 సంవత్సరాల సోమేశ్వర్ ఇదే వ్యాధితో బాధపడుతుంటే అతనికి కూడా చికిత్స అందజేయడం జరిగిందని,దీనితో బాలుడు చలాకీగా ఉన్నాడని,వర్ని మండలానికి చెందిన రామారావు 8 సంవత్సరాల నుండి రక్త క్యాన్సర్ వ్యాధికి చికిత్స తీసుకొని సమాజంలో చలాకీగా పని చేసుకుంటున్నారని వివరించారు.రక్త క్యాన్సర్లు ఒకప్పుడు భయం అనిశ్చితిని కలిగించాయని కానీ 2025లో ఖచ్చితమైన వైద్యం రోగనిరోధక చికిత్సలు లక్ష్యంగా చేసుకున్న మందులు అధునాత ఎముక మజ్జ బోన్ మారో మార్పిడి కారణంగా అనేక రకాల రక్త క్యాన్సర్లు రక్త రుగ్మతలలో 90% మించిపోయాయని నేడు రోగులు బతికేవారు కాదని వారు పూర్తిగా సాధారణ ఆరోగ్యకరమైన జీవితాలను ఇట్టి చికిత్స ద్వారా గడుపుతున్నారని అన్నారు.భారతదేశంలో ప్రతి 20 సెకండ్లకు ఎవరైనా ఒకరు రక్త క్యాన్సర్ కారణంగా తమ ప్రాణాలను కోల్పోతున్నారని అయినప్పటికీ మన దేశంలో అందుబాటులో ఉన్న ఆధునిక సంరక్షణతో నేడు చాలామంది రోగులలో రక్త క్యాన్సర్ నయమవుతుందని అన్నారు. ఆరోగ్యం డబ్బు లాంటిదని మనం దానిని కోల్పోయే వరకు దాని విలువ గురించి మనకు నిజమైన ఆలోచన ఉండదని ఆయన ప్రత్యేకంగా గుర్తు చేశారు.క్యాన్సర్ అంటేనే భయపడే రోజులు పోయాయని ప్రతి క్యాన్సర్ కి చికిత్సలు తప్పకుండా చేయబడతాయని చికిత్సలతో నయమవుతాయని తెలిపారు.

# అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

**తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

- ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు బ్యాంకు ఖాతాలలో నిధులు జమ
- తిరుమలాయపాలెం మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి



ఖమ్మం, తిరుమలాయపాలెం, నేటి శుభోదయ ::: అర్హులైన నిరు పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంత్రి గురువారం తిరుమలాయపాలెం



మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ పాల్గొన్నారు. మేకలతండ గ్రామంలో 10 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు, మేడిదపల్లి గ్రామంలో 20 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు, 12 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న అంగన్వాడీ కేంద్రం భవన నిర్మాణ పనులకు, తిమ్మక్కపేట గ్రామంలో 10 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సిమెంట్ రోడ్ల నిర్మాణాలకు మంత్రివర్యులు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ కుక్కలతండా గ్రామంలో ఖమ్మం-వరంగల్ ఆర్ అండ్ బి రోడ్డు నుండి కుక్కల తండా వయా భూక్యా తండ వరకు 3 కోట్ల 50 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని, ఇదే గ్రామంలో గతంలో 25 లక్షల రూపాయలతో అంతర్గత సిసి రోడ్ల నిర్మాణం పూర్తి చేశామని, ప్రస్తుతం మరో 10 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, గ్రామపంచాయతీ భవనానికి 20 లక్షల రూపాయలు, మంచినీటి పథకానికి 5.5 లక్షల రూపాయలు మంజూరు చేసామని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం పేద ప్రజలకు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. పేద ప్రజల ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, ఉగాది నుంచి నిరుపేదలకు రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ, రాష్ట్ర వ్యాప్తంగా 11 లక్షల నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశామని తెలిపారు. రైతు భరోసా కింద పెట్టుబడి సహాయం ఎకరానికి 12 వేల రూపాయలకు పెంచడం జరిగిందని, గురుకులాల్లో చదివే పిల్లలకు 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జిలు పెంచామని అన్నారు. గత పాలకులు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో పేదలను మోసం చేస్తే, మన ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో మొదటి విడతలో 4.5 లక్షల ఇండ్లు మంజూరు చేశామని, మిగిలిన అర్హులకు కూడా తదుపరి విడుతలలో తప్పనిసరిగా ఇండ్లు మంజూరు చేస్తామని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల కంటే ముందు మరో 3 సార్లు ఇందిరమ్మ ఇండ్లు



మంజూరు చేస్తామని అన్నారు. ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు నిధులు బ్యాంకు ఖాతాలలో జమ చేస్తున్నట్లు తెలిపారు. అర్హులైన నిరు పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబు, పీఆర్ ఎస్ఇ జి. వెంకట్ రెడ్డి, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, తిరుమలాయపాలెం మండల తహసీల్దార్ విల్సన్, ఎంపిడివో సిలార్ సాహెబ్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి

**తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూసుమంచి మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి**



ఖమ్మం, కూసుమంచి, నేటి శుభోదయ ::: పేద ప్రజల అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంత్రి గురువారం కూసుమంచి మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. కూసుమంచి గ్రామంలో 35 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్ల నిర్మాణాలకు, చేగొమ్మ గ్రామంలో 49 లక్షల 50 వేలతో నిర్మించనున్న అంతర్గత సీసీ నిర్మాణాలకు, కేశవాపురం





గ్రామపంచాయతీ చింతల తండా గ్రామంలో 20 లక్షల 50 వేలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు మంత్రి పొంగులేటి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ చేగొమ్మ గ్రామంలో 20 లక్షల రూపాయలతో ఆరోగ్య కేంద్రం, 20 లక్షల రూపాయలతో పంచాయతీ భవనం, మంచి నీటి పథకానికి 4.5 లక్షలు ఖర్చు చేసి పూర్తి చేయడం జరిగిందని అన్నారు. ప్రజలు అందిస్తున్న సహకారంతో ప్రభుత్వం నుంచి కోట్ల రూపాయల తీసుకుని వచ్చి అభివృద్ధి పనులు చేపట్టామని అన్నారు. పేద ప్రజల ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, ఉగాది నుంచి నిరుపేదలకు రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ, 11 లక్షల నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశామని తెలిపారు. రైతు భరోసా కింద పెట్టుబడి సహాయం ఎకరానికి 12 వేల రూపాయలకు పెంచడం జరిగిందని, 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రూపాయల రైతుల రుణమాఫీ పూర్తి చేసామని అన్నారు. గత పాలకులు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో పేదలను మోసం చేస్తే మన ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో మొదటి విడతలో 4.5 లక్షల ఇండ్లు మంజూరు చేశామని, మిగిలిన అర్హులకు కూడా తదుపరి విడుతలలో తప్పనిసరిగా ఇండ్లు మంజూరు చేస్తామని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల కంటే ముందు మరో 3 సార్లు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు నిధులు బ్యాంకు ఖాతాలలో జమ చేస్తామని అన్నారు. అర్హులైన నిరు పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుందని అన్నారు. అంతకుముందు మంత్రి కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 18 కళ్యాణలక్ష్మి, ఇద్దరు షాదీముబారక్ లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ ఎస్ఇ యాకోబు, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, కూసుమంచి మండల తహసీల్దార్ రవికుమార్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ దేవతల ప్రతిష్ట మహోత్సవం కు. టిజిఐడిసి చైర్మన్ మువ్వా ను ఆహ్వానించిన రేజర్ల ఆలయ కమిటీ సభ్యులు



(నేటి శుభోదయ): దినపత్రిక సత్తుపల్లి ప్రతినిధి. సెప్టెంబర్ 18.: సత్తుపల్లి మండలం రేజర్ల గ్రామం నందు. విజయదశమి రోజున జరుగుతున్న గ్రామదేవతల గణపతి సుబ్రహ్మణ్యం పరివార దేవత మూర్తుల మరియు బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవం కు రేజర్ల ఆలయ కమిటీ సభ్యులు. టిజిఐడిసి చైర్మన్ శ్రీమువ్వ విజయబాబు నీ ఆహ్వానించడం జరిగినది ఈ కార్యక్రమంలో రేజర్ల గ్రామ పెద్దలు ఆలయ కమిటీ సభ్యులు పొంగిలేటి మువ్వా గారి అభిమానులు పాల్గొనడం జరిగింది.

# సత్తుపల్లిలో మంత్రి తుమ్మల కామెంట్స్



నేటి శుభోదయ దినపత్రిక. సత్తుపల్లి ప్రతినిధి. సెప్టెంబర్ 18.: సత్తుపల్లి పట్టణ సుందరీకరంగా చేయాలి రాజకీయ జన్మనిచ్చింది సత్తుపల్లి జలగం వెంగళరావును చూసి రాజకీయాల్లోకి వచ్చాను నా గుండెల్లో ప్రాణం ఉన్నంతవరకు సత్తుపల్లి అభివృద్ధి మరవను పైన అధికారంలో ఉన్న అనధికారంలో ఉన్న సత్తుపల్లి అభివృద్ధికి తోడ్పడుతాను. సత్తుపల్లి



తోనే నా జీవితం ఉమ్మడి రాష్ట్రంలో సత్తుపల్లిసత్తుపల్లి కి ప్రతిష్ట ఉంది ఆ ప్రతిష్ట కాపాడుకుంటూ సత్తుపల్లిలో అధికారులు మెలగాలి సత్తుపల్లిలో చేసే అభివృద్ధి చూసి రాష్ట్రమంతా సత్తుపల్లి నే చూసే విధంగా అధికార యంత్రాంగ పనిచేయాలి చేయాలి రాష్ట్రాన్ని దేశంలో చేయాలి. సింగరేణి వలన జరిగిన సర్వవర్ణ వలన సత్తుపల్లి కిష్టారం ప్రజలు. సత్తుపల్లి కిష్టారం ప్రజలతో మాట్లాడి వారికి ఉన్న సమస్యలు పరిష్కరించేలా చూడాలని సింగరేణి అధికారులకు ఆదేశించారు.



మళ్లీ సింగరేణి సమస్య అని ఎవరు రోడ్డు ఎక్కకుండా ఈ సమస్య ఉందని ఎవరు రాకుండా చూసుకోవలసిన బాధ్యత సింగరేణి అధికారులు దే అడవులను నరక వద్దు అంటూ అప్పట్లో నన్ను ఓడించారు గోదావరి నీళ్లు వేంసూర్ కు వచ్చేలా చేశాను అధికారంలో ఉన్న లేకపోయినా సత్తుపల్లి నియోజకవర్గానికి కావాల్సిన అభివృద్ధి చేస్తాను. పులి గుండాల ప్రాజెక్టు ను టూరిజంగా రూపొందింది పిల్లలు ప్రజలు టూర్కు వచ్చేలా అధికారులు కృషి చేసేలా చూసుకోండి. గతంలో చెట్లు నాటితే జీవితకాలం ఉండేవి. రోడ్డు పక్కన వేసే చెట్లను ఎక్కడ చెట్టు వెయ్యాలో చూసుకుని వేయండి. కరెంట్ తీగలు అడ్డగా లేకుండా నరికే విధంగా ఉండకుండా జాతి మొక్కలు వేయండి సత్తుపల్లిలో జామారి మొక్కలు కనిపించకుండా చేయాలి జాతి మొక్కలే కనిపించాలి.

## ప్రపంచ దేశాలు మోదీ నాయకత్వాన్ని కోరుకుంటున్నాయి - అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్: సెప్టెంబర్ 18 (నేటి శు భోదయ): ప్రధానమంత్రి నరేంద్రమోదీ జన్మదినం సందర్భంగా సేవా పక్షంలో భాగంగా బిజెపి శ్రేణులు నిర్వహించిన స్వచ్ భారత్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొనడం జరిగింది.దేవి రోడ్ చౌరస్తా నుండి పాత గంజ్ కమాన్ వరకు ఎమ్మెల్యే స్వయంగా రోడ్లను శుభ్రం చేసి,చెత్తను ట్రాక్టర్లో ఎత్తడం జరిగింది.అనంతరం మహిళ మోర్చ ఆధ్వర్యంలో అక్షరధామ్ పాఠశాలలో నిర్వహించిన చిత్రాలేఖనం,వ్యాసరచన పోటీల్లో పాల్గొనీ ప్రతిభను కనపర్చిన విద్యార్థులకు బహుమతులు అందచేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు భారతదేశన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడిపిస్తు ముఖ్యంగా ఆర్థిక,సాంకేతిక,రక్షణ రంగాలలో ప్రపంచ




దేశాలలో విశ్వగురువుగా నిలబెట్టలనే సంకల్పంతో మోదీ అహర్నిశలు శ్రమిస్తున్నారని అన్నారు.ప్రపంచ నాయకుడిగా మోదీ ఏదగడం భారతీయులుగా గర్వించదగ్గ విషయం అన్నారు.మోదీ లాంటి బలమైన నాయకత్వాన్ని ప్రపంచదేశాలు సైతం కోరుకుంటున్నాయని అన్నారు.మోదీ జన్మదినం సందర్భంగా దేశవ్యాప్తంగా అనేక సేవకార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ఇందూర్ జిల్లా వ్యాప్తంగా కూడా అక్టోబర్ 2 వరకు ప్రతి గ్రామంలో సేవా కార్యక్రమాలు నిర్వహించి మోదీకి బహుమతి ఇవ్వాలని విజ్ఞప్తి చేసారు.గత కొద్దీ రోజుల నుండి చెత్త నిల్వ ఉండటం పై మున్సిపల్ సిబ్బందిపై ఎమ్మెల్యే మండిపడ్డారు.రోజు చెత్తసేకరణ జరగాలని,చెత్త నిల్వలు కనిపిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు,మండల అధ్యక్షులు,మాజీ కార్పొరేటర్లు,మున్సిపల్ సిబ్బంది,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి హరీష్ రావును మర్యాదపూర్వకంగా కలిసిన తాటి



దమ్మపేట ప్రతి నిది నేటి శుభోదయ- హైదరాబాద్ కోకపేటలో మాజీ మంత్రివర్యులు హరీష్ రావు నివాసంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూర్గంపహాడ్, అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే మాజీ ట్రైకార్ చైర్మన్ తాటి వెంకటేశ్వర్లు మర్యాదపూర్వకంగా కలిశారు.. ఈ సందర్భంగా అశ్వారావుపేట నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ పటిష్టతపై హరీష్ రావుతో చర్చించారు.ఈ కార్యక్రమంలో తాటి రవికుమార్,మరియు తెలంగాణ భవన్ లో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు ని మర్యాదపూర్వకంగా కలిశారు...

# గ్రామ రెవెన్యూ సహాయకుల సమ్మె



గోకవరం నేటి శుభోదయ: ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం పిలుపు మేరకు గోకవరం మండలం తహశీల్దారు కార్యాలయం వద్ద గోకవరం మండలం లోగల గ్రామ రెవెన్యూ సహాయకులు సమ్మె నిర్వహించరు. సమ్మె నందు డిమాండ్స్ గ్రామ రెవెన్యూ సహాయకులలో అర్హులైన వారికి ప్రమోషన్లు ఇవ్వాలి గ్రామ రెవెన్యూ సహాయకులకు పే స్కేల్ లేదాప్రస్తుతనిత్యావసర సరుకుల ప్రకారం కనీస జీతం 26000/- వేతనం ఇవ్వాలని గ్రామ రెవెన్యూ సహాయకుల నామినీలుగా పనిచేస్తున్న వారిని పర్మినెంట్ చేయాలని రెవెన్యూ శాఖలో ఖాళీ అయిన అటెండర్ నైట్ వాచ్మెన్ మరియు డ్రైవర్ పోస్ట్ లను త్వరితగతిని వీఆర్ఏ లతో భర్తీ చేయాలని సమ్మె నందు నినాదాలు చేశారు.

# “ట్విట్టర్ టిల్లు ...! ముందు నీ ఇంటిని... పార్టీని చక్కబెట్టుకో!!”

### కేటీఆర్ పై మంత్రి పొంగులేటి ఫైర్

### “మూడున్నరేళ్ల తర్వాత వచ్చే ఎన్నికల్లో నువ్వు అమెరికాలో ఉంటావో, ఇండియాలో ఉంటావో తెలీదు” అంటూ సెటైర్లు

### “జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో దమ్ముంటే సత్తా చూపించు” అని సవాల్

ఖమ్మం, ఏదులాపురం మున్సిపాలిటీ, నేటి శుభోదయ ::: “నీకు విజన్ ఉందా? నీ నాన్నకు ఉందా తెలుసుకో కేటీఆర్ ముందు నీ



ఇంటిని, నీ పార్టీని చక్కబెట్టుకో మూడున్నరేళ్ల తర్వాత వచ్చే ఎన్నికల్లో



నువ్వు అమెరికాలో ఉంటావా... ఇండియాలో ఉంటావా అన్నది కూడా రాష్ట్ర ప్రజలకు సందేహమే. దమ్ముంటే రానున్న జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో మీ పార్టీ సత్తా చూపించండి” అంటూ తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కేటీఆర్ కు సవాల్ విసిరారు. గురువారం వరంగల్ క్రాస్ రోడ్‌లో కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వివిధ పార్టీలకు చెందిన 80కుటుంబాలకు చెందిన వారు కాంగ్రెస్‌లో చేరగా వారికి మంత్రి స్వయంగా కండువా కప్పి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభను ఉద్దేశించి మంత్రి పొంగులేటి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు ఎప్పటికీ మరవలేనివని గుర్తుచేశారు. బీఆర్ఎస్ పదేళ్ల పాటు ప్రజల కలలను ఛిద్రము చేసిందని మండిపడ్డారు. వారి హయంలో “ఒకే ఒక లక్ష ఇళ్లు ప్రతి సంవత్సరం కట్టివుంటే, పది లక్షల పేద కుటుంబాలకు గృహాలు అందేవి. కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం లాంటి ప్రాజెక్టుల కమీషన్లలో మునిగిపోయింది.

పాము కొర్రల్లో విషం పెట్టుకున్నట్టే, వీరంతా ఒళ్ళంతా విషం నింపుకుని తిరుగుతున్నారని” ఘాటుగా విమర్శించారు. స్థానిక



సంస్థల ఎన్నికల్లోనూ ప్రజలు బీఆర్ఎస్‌కు గట్టి బుద్ధి చెప్తారని, అసెంబ్లీ , లోక్ సభ ఎన్నికల్లోనే ప్రజలు వారిని పక్కన పెట్టేశారని మంత్రి వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో పేదలకు ఇళ్లు, సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు కాంగ్రెస్ పార్టీ వచ్చాక జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మినారాయణ, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మద్దినేని బేబీ స్వర్ణకుమారి, టీపీసీసీ నాయకులు ధరావత్ రామ్మూర్తి నాయక్, బొర్రా రాజశేఖర్, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, కళ్ళెం వెంకట్ రెడ్డి, మద్ది మల్లారెడ్డి, బండి జగదీష్, ప్రతాపనేని రఘు, భూక్యా సురేష్ నాయక్, వెంపటి రవి, భుజంగ రెడ్డి, వీరా రెడ్డి, భాస్కర్ నాయక్, ప్రద్యుమ్న చారి, సంగయ్య, వెంకటనారాయణ, తోట వీరభద్రం, కర్లపూడి భద్రకాళి, బానోత్ దివ్య, బానోత్ హరి, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అడవులను పెంచుతూ, వనసందనను ప్రతి ఒక్కరూ కాపాడాలి

### రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు

### సత్తుపల్లి సమగ్ర అభివృద్ధికి చర్యలు

### సింగరేణి ప్రభావిత ప్రాంతాల అభివృద్ధికి డీఎంఎఫ్టీ నిధులు

### నీలాద్రి అర్బన్ పార్క్ లో పలు అభివృద్ధి పనులు, అటవీశాఖ మీటింగ్ హాల్ ను ప్రారంభించిన మంత్రి తుమ్మల

ఖమ్మం, సత్తుపల్లి, నేటి శుభోదయ ::: సత్తుపల్లి సమగ్ర అభివృద్ధికి చర్యలు చేపట్టనున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. మంత్రి తుమ్మల గురువారం సత్తుపల్లి పట్టణంలోని నీలాద్రి






అర్బన్ పార్క్ లో నూతనంగా ఏర్పాటు చేసిన చైన్ లింక్ ఫెన్సింగ్, ఎకోఫ్రెండ్లీ సఫారీ వెహికల్ ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయనంద్, సిసిఎఫ్ భీమా నాయక్, జిల్లా అటవీశాఖ అధికారి సిద్దార్థ విక్రం సింగ్ లతో కలిసి ప్రారంభించారు. బ్యాటరీ అపరేటెడ్ వెహికల్ లో కలెక్టర్ ను ప్రక్కన కూర్చోపెట్టుకొని మంత్రి డ్రైవింగ్ చేస్తూ పార్క్ మొత్తం వీక్షించారు. తర్వాత సత్తుపల్లి ఖమ్మం ప్రధాన రోడ్డులోని అటవీశాఖ డివిజన్ కార్యాలయం నందు అటవీ అమరవీరుల స్థూపం వద్ద పుష్పగూచ్ఛం ఉంచి నివాళులు అర్పించి మొక్కను నాటారు. పరేడ్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన పోడియంను ప్రారంభించారు. అనంతరం అటవీశాఖ సత్తుపల్లి కార్యాలయంలో నూతనంగా నిర్మించిన మీటింగ్ హాల్ ను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. అడవుల సంరక్షణ పర్యవేక్షణ కోసం అటవీ సిబ్బందికి రక్షణ పరికరాలు, మొబైల్ ఫోన్ లను మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ సత్తుపల్లి పట్టణ సుందరీకరణ కోసం చిత్తశుద్ధితో పనిచేస్తే ప్రజల హృదయాల్లో అధికారులు, ప్రజా ప్రతినిధులు చిరస్థాయిలో నిలిచిపోతారని అన్నారు. బేతుపల్లి హై లెవెల్ కెనాల్, వేంసూరు ఎత్తిపోతల పథకం వంటి కొన్ని అభివృద్ధి పనులను భగవంతుడు శ్రీరామచంద్రుని ఆశీస్సులతో పూర్తిచేసే అవకాశం



సత్తుపల్లి ప్రజలు తనకు అందించారని మంత్రి తెలిపారు. రాజకీయాల, పార్టీలకతీతంగా సత్తుపల్లి కేంద్రంగా గ్రీన్ ఫీల్డ్ హైవే,



రైల్వే లైన్, నీటి పారుదల సౌకర్యం కల్పన అభివృద్ధి పనులు జరిగేందుకు తన వంతు కృషి చేయడం జరుగుతుందని అన్నారు. సత్తుపల్లి గౌరవం కాపాడే విధంగా స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పని చేయాలని అన్నారు. నీలాద్రి అర్బన్ పార్క్ అభివృద్ధి కోసం ప్రతిపాదనలు తయారు చేస్తే ప్రభుత్వంతో చర్చించి నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తామని అన్నారు. సత్తుపల్లిలో జరిగే పని రాష్ట్రమంతా విస్తరించేలా చూడాలని అన్నారు. మన దగ్గర ఉన్న చెరువు, బడి, కళాశాల, రోడ్ల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆర్థిక పరిస్థితులకు ఇబ్బందులు ఉన్న ముఖ్యమంత్రి రాష్ట్ర అభివృద్ధి, పేదల సంక్షేమం కోసం కృషి చేస్తున్నామని అన్నారు. సింగరేణి వల్ల సత్తుపల్లి నియోజక వర్గ పరిధిలో ఉత్పన్నమయ్యే పర్యావరణ కాలుష్యాన్ని తగ్గిస్తూ నష్టపోయిన గ్రామాల అభివృద్ధికి నిధులు మంజూరు చేసేలా సంబంధిత శాఖ మంత్రి, సింగరేణి ఎండితో చర్చిస్తామని, దీనికి అనుగుణంగా సమగ్ర రిపోర్టు తయారు చేయాలని తెలిపారు. సీతారామ ఎత్తిపోతల పథకం క్రింద యాతాలకుంట టన్నెల్, ఇతర పనులు పూర్తి చేసేందుకు అవసరమైన భూ సేకరణ పూర్తి చేస్తే రాబోయే జూన్ నాటికి గోదావరి జలాలను తీసుకుని వస్తానని మంత్రి తెలిపారు. వేంసూరు మండలానికి కృష్ణ జలాలతో పాటు గోదావరి జలాలు అందించేందుకు కృషి చేస్తానని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఆయిల్ పామ్ పంట సాగు విస్తరిస్తున్న నేపథ్యంలో కల్లూరు గూడెంలో మరో ఫ్యాక్టరీ నిర్మాణం చేస్తున్నామని అన్నారు. ఆయిల్ పామ్ పంట ఉత్పత్తి పెరిగేందుకు తెనే టీగలను పెంచాలని అన్నారు. చిన్నపిల్లలు ఆకర్షితులయ్యే విధంగా జంతువులు, ఇతర వసతులను పార్కులో ఏర్పాటు చేయాలని, దీనికి అవసరమైన పూర్తి సహాయ, సహకారం ప్రభుత్వం తరపున అందిస్తామని అన్నారు. మొక్కల పెంపకం ప్రణాళిక ప్రకారం చేయాలని, రోడ్ల విస్తరణ ప్రణాళికలు ఉన్న ప్రదేశాలలో రోడ్లకు కొంత దూరంలో మొక్కలు పెట్టాలని, కరెంట్ తీగలు క్రింద ఎటువంటి మొక్కలు పెట్టాలో ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని అన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ సత్తుపల్లి ప్రాంతంలో ఓపెన్ కాస్ట్ మైనింగ్ ద్వారా వచ్చే దుష్పరిణామా లను తగ్గించేందుకు వీలుగా అర్బన్ పార్క్ ను వీలైనంత మేరకు ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని, మంత్రివర్యులతో కలిసి నీలాద్రి అర్బన్ పార్క్ లో అభివృద్ధి పనులు ప్రారంభించడం సంతోషంగా ఉందని అన్నారు. అర్బన్ పార్క్ అభివృద్ధికి కృషి చేస్తున్న ఆటవీ శాఖ సిబ్బందికి కలెక్టర్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. సాంకేతికతను



వినియోగిస్తూ నీలాద్రి అర్బన్ ఫారెస్ట్ లో మనం సృష్టించిన వన సంపదను శాశ్వతంగా కాపాడుకోవాలని కలెక్టర్ తెలిపారు. అర్బన్ ఫారెస్ట్ సంరక్షణ కోసం అటవీ శాఖకు డ్రోన్ కెమెరాలను అందించడం జరుగుతుందని, వెలుగు మట్ల, నీలాద్రి అర్బన్ ఫారెస్ట్ సంరక్షణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. అర్బన్ ఫారెస్ట్ సందర్శనకు ప్రజలు అధిక సంఖ్యలో వచ్చేలా చూస్తే వన సంపద సంరక్షణకు ఉపయోగపడుతుందని అన్నారు. వీకెండ్స్ లో పిల్లలు అర్బన్ పార్కు వచ్చి సరదాగా గడిపేలా ఏర్పాట్లు చేయాలని, దీని ద్వారా పార్క్ ఆదాయం పెరిగి పార్క్ నిర్వహణకు నిధులు ఉపయోగ పడతాయని అన్నారు. పార్కులో ఆనిమల్స్ పెట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి నెలా అటవీ సంరక్షణ కోసం







ఎఫ్.పి.సి. కమిటీ సమావేశాలు నిర్వహించి క్షేత్ర స్థాయిలో ఉత్పన్నమయ్యేచిన్న, చిన్న సమస్యలు ఏర్పాటుకు పరిష్కరించుకోవాలని అన్నారు. అడవుల సంరక్షణకు ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎస్ఎఫ్ఎస్ మంజుల, సత్తుపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్, కల్లూరు మార్కెట్ కమిటి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్, సత్తుపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజలా రాణి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిజాం దాష్టీకత్వానికి నిదర్శనమే వెయ్యి ఊడల మర్రి,బైరాన్‌పల్లి సంఘటనలు

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్: సెప్టెంబర్ 18 (నేటి శుభోదయ): కేంద్ర సమాచార మంత్రిత్వ శాఖ వారు గిరి రాజ్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసినా హైదరాబాద్ విమోచన ఛాయాచిత్ర ప్రదర్శన కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ హాజరు కావడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు తెలంగాణ పోరాట



యోధుల చరిత్రను గత ప్రభుత్వాలు చేరిపివేసే కుట్ర చేసారని అన్నారు.తెలంగాణ సాయుధ పోరాటంలో నిజాం నిరంకుశ పాలనకు,బ్రిటిష్ వారికీ ఎదురు తిరిగిన రాంజీ గోండ్,దొడ్డి కొమురయ్య షోయబుల్లా ఖాన్,చాకలి ఐలమ్మ లాంటి




వీరులు,విరవనీతల చరిత్ర భావి తరాలకు అందించాలన్నారు.నిజాం దాష్టీకత్వానికి,రజాకారుల హింసకాండకు నిలువెత్తు రూపాలుగా ఉన్న నిర్మల్ జిల్లాలో వెయ్యి ఊడల మర్రి,భైరన్ పల్లి ఘటనల చరిత్ర పాఠ్యపుస్తకలలో వివరంగా చేర్చాలని అన్నారు.భైరన్ పల్లి,వెయ్యి ఊడల మర్రిని పర్యటన కేంద్రాలుగా మార్చి తెలంగాణ వీరుల చరిత్రను అమరంగా నిలుపాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు.నిజాం మేడలు వంచి తెలంగాణకు విముక్తి కలిగించిన సర్దార్ వల్లభాయ్ తెగువను ఎప్పటికి మరువలేము అన్నారు.పటేల్ జీ లేకపోతె నిజాం హైదరాబాద్ సంస్థానాన్ని మరో పాకిస్తాన్ గా మార్చేవాడని అన్నారు.క్రూరమైన నిజాం ఆనవాళ్ళను తుడిపివేయాలని అన్నారు. నిజాం,కరీం,సికిందర్ ఎవడని

మండిపడ్డారు, నిజామాబాదును ఇందూర్ జిల్లాగా మార్చాలని అలాగే ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమనికి ఉపిరి పోసిన ఉస్మానియా యూనివర్సిటీ,నిజాం కళాశాల పేర్లు మార్చి తెలంగాణ పోరాట యోధుల పేర్లు పెట్టాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ బ్యూరో కమ్యూనికేషన్ సమన్వయకర్త ధర్మనాయక్,కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.రామ్మోహన్ రెడ్డి,బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నాగోల్ల లక్ష్మీనారాయణ,వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.రంగరత్నం, పి.ఆర్.ఓ. డాక్టర్ దండు స్వామి,ఎన్సిసి అధికారి లెఫ్టినెంట్ డాక్టర్ రామస్వామి,అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ రామ్ కిషన్,సూపరింటెంట్ ఉదయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# సిపిఎం సీనియర్ నాయకులు "కొంగర సీతారామయ్య ని పరామర్శించిన భూక్యా వీరభద్రం



వైరా, నేటి శుభోదయ ::: సిపిఎం వైరా పట్టణ సీనియర్ నాయకులు కొంగర సీతారామయ్య ని గురువారం బ్రాహ్మణపల్లిలో వారి నివాసానికి వెళ్లి పరామర్శించిన సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం పరామర్శించారు. ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. అనారోగ్యా నుంచి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన తో పాటు డివిజన్ కమిటీ సభ్యులు తోము సుధాకర్, వారి కుమారుడు పార్టీ పట్టణ నాయకులు కొంగర సుధాకర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# సులేమాన్ నగర్ డివిజన్ లో బస్తి దావకాన ఏర్పాటు చేయండి

## పుస్తకాల నర్సింగ్ రావు.



రాజేంద్రనగర్,సెప్టెంబర్18 (నేటి శుభోదయ): పేద మధ్య తరగతి కుటుంబాలు నివాసం ఉండే చోట బస్తి దావకాన ఏర్పాటు చేస్తే ఎంతగానో ఉపసంహానం ఉంటుందని సిపిఐ రంగారెడ్డి జిల్లా మాజీ కార్యదర్శి



పుస్తకాలనర్సింగ్ రావు తెలిపారు.గురువారం రాజేంద్రనగర్ మండల సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో రాజేంద్ర నగర్ జిహెచ్ఎంసి కమిషనర్ ను కలిసి చింతల్ మెట్,సులేమాన్ నగర్ లో బస్తీ దవఖాన ఏర్పాటు చేయాలని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రంగారెడ్డి జిల్లా మాజీ కార్యదర్శి పుస్తకాల నర్సింగ్ రావు,సిపిఐ మండల కార్యదర్శి కన్యగారి నర్సింహ్మారెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎంఏ రియాజ్,జిల్లా సమితి సభ్యులు జే ఆనంద్ గౌడ్,మండల సహాయ కార్యదర్శి జె విజయ్ ఆనంద్ గౌడ్,చింతల్ మెట్ కార్యదర్శి ఎండి కాజా,సిపిఐ మండల కార్యాలయం కార్యదర్శి జి సత్యం,మండల కౌన్సిల్ సభ్యులు సదానంద్ గౌడ్, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత చేప పిల్లలను పంపిణి చేయాలి

## మత్స్యశాఖ జిల్లా డైరెక్టర్ పోతరవేని క్రాంతి కుమార్



మంథని/పెద్దపల్లి,సెప్టెంబర్- 18 (నేటి శుభోదయ) : తెలంగాణ ప్రభుత్వం మత్స్యకారుల కోసం అందించే ఉచిత చేప పిల్లల పంపిణీ ఆలస్యం అవుతున్నందున మత్స్యకారులు ఆందోళన చెందుతున్నారని త్వరగా చేప పిల్లల పంపిణీ జరిగేలా చూడాలని లేని పక్షంలో నగదు బదిలీ చేపించాలని ,అలాగే మత్స్యకారులకు నూతన పథకాలు పెట్టి ఆర్థికంగా ప్రోత్సహించాలని మత్స్యశాఖ జిల్లా డైరెక్టర్ పోతరవేణి క్రాంతి కుమార్ హైదరాబాద్ లోని మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు.

# 20న జాబ్ మేళా నిర్వహణ

## జిల్లా ఉపాధి కల్పన అధికారి శ్రీరామ్

## ఎం.ఎస్.ఎన్. లేబరోటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ నందు 200 ఉద్యోగాలకై జాబ్ మేళా నిర్వహణ

ఖమ్మం, నేటి శుభోదయ ::: జిల్లాలోని నిరుద్యోగ యువకులకు ఎం.ఎస్.ఎన్. లేబరోటరీస్ ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాద్ లో ప్రొడక్షన్ ట్రైనిగా ఉద్యోగాలు కల్పించుటకు సెప్టెంబర్ 20న శనివారం ఉదయం 10.00 గంటలకు మోడల్ కెరీర్ సెంటర్ (ప్రభుత్వ ఐటిఐ., టేకులపల్లి) ఖమ్మం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి కొండపల్లి శ్రీరామ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 సంవత్సరంలో పాస్ ఔట్ అయిన ఇంటర్ ఎంపీసీ, బైపీసీ, ఎం.ఎల్.టి., బ్రిడ్జి కోర్సు, ఫార్మా టెక్ అర్హత గల 18 నుండి 25 సంవత్సరాల వయస్సు గల నిరుద్యోగ యువకులు అర్హులని, ఎంపికైన వారికి వేతనం 15 వేలు ఉంటుందని అన్నారు. అంతేకాకుండా డిగ్రీ బి.ఎస్సీ చదువు కోవడానికి ఆర్థిక సహాయం, వసతి సౌకర్యం ఎం.ఎస్.ఎన్. లేబరోటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ వారు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మొత్తం 200 ఉద్యోగాల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, తమ విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు అర్హత గల యువకులు హాజరు కావాలని, ఇతర వివరాలకు సెల్ నెంబర్ 9154679103 నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి కల్పన అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# కుమ్మరి రాములు మృతి బాధాకరం

## ఎమ్మెల్సీ నాగర కుంట నవీన్ రెడ్డి



కేశంపేట (ప్రతినిధి నేటి శుభోదయ): కేశంపేట మండలం కొత్తపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు కుమ్మరి రాములు అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరమని వారి మృతి పట్ల ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.కొత్తపేటలోని కుమ్మరి రాములు నివాసానికి స్థానిక నాయకులతో వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రాములు భౌతికకాయానికి నివాళులర్పించారు. ఎమ్మెల్సి నవీన్ రెడ్డితో పాటు కొత్తపేట మాజీ సర్పంచ్ కామ్లెకర్ నవీన్ కుమార్,మాజీ ఎంపిటిసి మల్లేష్ యాదవ్,పోమాలపల్లి మాజీ సర్పంచ్ భూపాల్ రెడ్డి,పాపిరెడ్డి గూడ మాజీ సర్పంచ్ తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి,కాకునూరు మాజీ సర్పంచ్ యారం శేఖర్ రెడ్డి,నాయకులు నాగిళ్ళ వెంకటేష్,జగన్ రెడ్డి,యాదయ్య,క్రిష్ణ, కుమార్ గౌడ్, రజినీకాంత్ గౌడ్ తదితరులు.

# జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్పేస్ రివోల్యూషన్ డే




కాకినాడ జిల్లా, జగ్గంపేట సెప్టెంబర్ 18 నేటి శుభోదయ: జగ్గంపేట లో స్థానిక జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో స్పేస్ రివోల్యూషన్ డే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ డా. చెన్నారావు మాట్లాడుతూ అంతరిక్ష పరిశోధనారంగంలో ప్రపంచంలో మన భారతదేశం నాలుగవ స్థానంలో ఉందనీ, గత దశాబ్దంలో ఇస్రో అంతరిక్ష పరిశోధనా రంగంలో గణనీయమైన ప్రగతిని సాధించిందని, చంద్రయాన్ -3, ఆదిత్య ఎల్ 1 ప్రయోగాలు ప్రపంచంలో మన దేశ ఖ్యాతిని పెంచడానికి దోహదం చేశాయని, అంతరిక్ష పరిశోధనా రంగంలో అపారమైన ఉపాధి అవకాశాలున్నాయని, విద్యార్థులు వాటిని అందిపుచ్చుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా భౌతికశాస్త్ర అధ్యాపకుడు గోపాలకృష్ణ విద్యార్థినీ విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఐక్యూఏసీ కో ఆర్డినేటర్ డా.పి.వి.వి. సత్యనారాయణ, మల్లికార్జున శర్మ, అకడెమిక్ కో ఆర్డినేటర్ విశ్వేశ్వర్, ఝాన్సీ దేవి మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యుత్తు శాఖ అధికారులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలి:సిఎండి ముషారఫ్

## సమస్యల పరిష్కారం కోసం ప్రజల ముందుకు బస్తీ బాట

రాజేంద్రనగర్,సెప్టెంబర్18(నేటి శుభోదయ): విద్యుత్ వినియోగదారులు ఇబ్బందులకు గురికాకుండా క్షేత్రస్థాయిలో సమస్యలు తెలుసుకోవడానికి ప్రజల ముందుకు బస్తి బాట కార్యక్రమం ద్వారా వస్తున్నామని టిజిఎస్పిడిసిఎల్ సిఎండి ముషారఫ్ ఫారుకి అన్నారు.గురువారం విద్యుత్ శాఖ అధికారులు సమస్యలు తెలుసుకోవటానికి చేపట్టిన బస్తీ బాట కార్యక్రమంలో భాగంగా రాజేంద్రనగర్ సర్కిల్లోని శివరాంపల్లి సెక్షన్,రాజేంద్రనగర్ సెక్షన్ లో పర్యటించారు.క్షేత్రస్థాయిలో పర్యటించి విద్యుత్ వినియోగదారుల సమస్యలను తెలుసుకొని వెనువెంటనే సమస్యలను పరిష్కరించుట కొరకు ఈ బస్తీబాట కార్యక్రమాన్ని ప్రతి వారంలో మూడు రోజులు నిర్వహిస్తున్నామని ఆయన తెలియజేశారు. శివరాంపల్లి గ్రామంలో పర్యటిస్తూ తక్కువ ఎత్తులో ఉన్నటువంటి ఎల్టి లైన్లను ఏబి కేబుల్,11కెవి 33కెవి లైన్లను భూగర్భ కేబుల్ తో మార్చడానికి కావలసిన ఎస్టిమేషన్లను వెంటనే తయారుచేసి సాంకేతిక అనుమతులను పొంది పనులను ప్రారంభించవలసిందిగా విద్యుత్ అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా వారు విద్యుత్ ఇంజనీర్లు,సిబ్బందిని అన్నివేళలా వినియోగదారులకు అందుబాటులో ఉండి నాణ్యమైన విద్యుత్తును అందించేలా కష్టపడి పని చేయాలని సూచించారు.అదేవిధంగా రాజేంద్రనగర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ దగ్గర నూతనంగా నిర్మిస్తున్న తెలంగాణ హైకోర్టు భవన స్థలంలోని




విద్యుత్ లైన్ల తొలగింపు పనులను ఆయన పర్యవేక్షించారు.ఈ పర్యటనలో టిజిఎస్పీడీసీఎల్ ఆపరేషన్ డైరెక్టర్ నరసింహులు, రాజేంద్రనగర్ విద్యుత్ సర్కిల్ సూపర్ఇంటెండింగ్ ఇంజనీర్ డిఎస్ మోహన్,రాజేంద్రనగర్ డివిజనల్ ఇంజనీర్ పి రత్నాకర్ రావు,రాజేంద్రనగర్ సబ్ డివిజనల్ ఇంజనీర్ జి సత్యనారాయణ, రాజేంద్రనగర్ సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ ఎం దుర్గాప్రసాద్, శివరాంపల్లి సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ ఆర్ నవీన్ కుమార్,సిబ్బంది పాల్గొన్నారు.

# వాల్యూ జోన్ హైపర్ మార్కెట్ - అటు పటాన్చెరు, ఇటు నాచారం వాస నడిబొడ్డున అమీర్పేట్ వాసుల్ని (పిల్లర్ నంబర్ 1081) అద్భుతమైన షాపి

నేటి శుభోధయ అమీర్ పెట్ :

అవునండీ... నిజం! 75,000o చ.అ.ల విస్తీర్ణంతో రూపకల్పన చేసిన వా సరికొత్త ఏకైక షాపింగ్ గమ్యం-అపురూపమైన విలువతో, వైవిధ్యంతో, ఇం అద్భుతాలు సృష్టించబోతోంది!

అమీర్ పేట్ వాల్యూ జోన్ విశేషాలు ఇవిగో!

75,000o చ.అ.ల విస్తీర్ణంలో వినూత్న షాపింగ్ విస్మయం!

6,500o

2,500o మెన్స్వేర్, వుమెన్స్వేర్ %a% కిడ్స్వేర్ ఫ్యాషన్ స్టైల్స్

2,000o

100o జాతీయ - అంతర్జాతీయ బ్రాండ్లు ఒకే చోట!

### పర్వదినాల ప్రత్యేకం:

రానున్న పండగలను దృష్టిలో ఉంచుకుని, అమీర్పేట్ వాల్యూ జోన్ అనేక ప్రత్యేక

నవరాత్రుల సందర్భంగా అన్ని ఫ్యాషన్లు, గ్రాసరీలు, హోరీమ్ వేర్, పర్వదినాల మా ముందుకు వస్తోంది. వీటిలో పట్టుచీరలు,




పండుగ వస్త్రాలు, పర్వదిన బహుమ తా డిజైనర్ కలక్షన్స్ ఇంకా ఎన్నో, ఎన్నెనో ఉన్నాయి. ఫ్యాషన్, కిరాణా, సాధారణ చోటున అందించడం ద్వారా, వాల్యూ జోన్ ప్రతి సందర్శనను ఒక వేడుకలా మా కాకుండా, పూర్తి కుటుంబ విహారయాత్రగా అనిపిస్తుంది. విజయవంతమైన తెలుగు చిత్రం "లిటిల్ హార్ట్స్" తారలు మౌళి తనూజ్ ప్రశాంత్, శివాని నగరం అమీర్పేట్ వాల్యూ జోన్ శుభారంభం సందర్భంగా షాపింగ్ ప్రియుల్ని తమ అందచందాలతో స్వాగతం పలుకుతూ అలరించబోతున్నారు. అమీర్పేట్ పాటు




విశ్వనగరంలోని వివిధ ప్రాంతాలకు నూ వాల్యూ జోన్ అతిత్వరలో విస్తరించబోతోందని, హైపర్ మార్కెట్ షాపింగ్ సరికొత్త నిర్వచనం ఏలుకుతూ జంటనగరాల వాసులకు మరింత చేరువ కాబోతోందని సవినయంగా తెలియజేస్తున్నాం. భారతదేశంలోని అతి పెద్ద హైపర్ మార్కెట్... మీ కోసం వచ్చేసింది అమీర్పేట్!

# యల్లమిల్లిలోస్వస్త్ నారి - స్వశక్తి పరివార్ అభియాన్ వైద్య శిబిరం

## మహిళ ఆరోగ్యం బలపడితే కుటుంబం సంతోషం.....

## య ల్లమిల్లి టిడిపి అధ్యక్షులు సుంకవిల్లి వీర వెంకట సత్యనారాయణ (సీఎం)



కాకినాడ జిల్లా గండేపల్లి సెప్టెంబర్18 నేటి శుభోదయ: గండేపల్లి మండలం యల్లమిల్లి గ్రామంలో సూరంపాలెం పిహెచ్ సి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వస్త్ నారి - స్వశక్తి పరివార్ అభియాన్ ప్రత్యేక వైద్య శిబిరంలో ముఖ్య అతిథిగా యల్లమిల్లి గ్రామ టిడిపి అధ్యక్షులు సుంకవిల్లి వీర వెంకట సత్యనారాయణ (యల్లమిల్లిసీఎం) పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల ఆరోగ్యమే కుటుంబానికి బలం, సమాజాభివృద్ధికి పునాది అని అన్నారు. ప్రధాని నరేంద్రమోదీ ఆలోచనలతో ఈ కార్యక్రమం రూపుదిద్దుకుందని, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు కుటుంబ సంక్షేమ శాఖ ద్వారా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు ప్రత్యేక ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. జగ్గంపేటలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో జెడ్ రాగంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఐదు రోజులపాటు పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నారని అన్నారు. ఈరోజు యల్లమిల్లి గ్రామంలోమహిళలకు ఉచితంగా రక్తం, షుగర్, బీపీ, క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్ తదితర పరీక్షలు నిర్వహించడం జరిగిందని చిన్నచిన్న సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే టెస్టులు చేయించుకోవాలని, పేద ప్రజల కోసం ప్రభుత్వం సూరంపాలెం పీహెచ్సీ సెంటర్‌లలో సేవలు అందుబాటులో ఉంచిందని చెప్పారు.రక్తహీనత, గుండెజబ్బులు, గర్భాశయ క్యాన్సర్, నోటి క్యాన్సర్ వంటి వ్యాధులపై ప్రత్యేక పరీక్షలు చేసి, అవసరమైన వారికి చికిత్స, రిఫరల్ సేవలు అందిస్తామని తెలిపారు. గర్భిణులకు పోషకాహారం ప్రాముఖ్యతపై కౌన్సిలింగ్, బాలికలకు హీమోగ్లోబిన్ పరీక్షలు, వ్యాధి నిరోధక టీకాలు, రక్తదాన శిబిరాలు కూడా నిర్వహిస్తామని చెప్పారు.తల్లి ఆరోగ్యంగా ఉంటే పిల్లలు ఆరోగ్యంగా పెరుగుతారు. మహిళా శక్తి బలపడితే కుటుంబం, సమాజం అభివృద్ధి చెందుతుంది అన్నారు. వైద్య సిబ్బందికి యల్లమిల్లిసీఎం భోజన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యులు హరిత, సింధు, వై శ్రీనివాసరావు, టి శ్రీదేవి, ప్రకాష్, రవి, దినేష్, కిషోర్ రోజా, రమేష్, ఉష వైద్య సేవ అందించగా సర్పంచ్ నూకతట్టు నాగజ్యోతి, పాల్గొన్నారు.

# ప్రకృతి సౌందర్యాన్ని,స్త్రీల ఐక్యతను పెంచే పండుగే బతుకమ్మ

## వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ టి.యాదగిరిరావు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్: సెప్టెంబర్ 18 (నేటి శుభోదయ): తెలంగాణ విశ్వవిద్యాలయంలో ఉమెన్ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ బ్రమరాంబిక ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో బతుకమ్మ సంబరాలు ప్రారంభమైనాయి.ఈ కార్యక్రమానికి వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ టి.యాదగిరిరావు ముఖ్యఅతిథిగా రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం.యాదగిరి అతిథిగా హాజరై బతుకమ్మలకు పసుపు,కుంకుమ సమర్పించినారు.అనంతరం వైస్ ఛాన్సర్ టి.యాదగిరిరావు బతుకమ్మ సంబరాలకు హాజరైన విశ్వవిద్యాలయ టీచింగ్ నాన్ టీచింగ్ మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ బతుకమ్మ తెలంగాణ సంస్కృతిలో ముఖ్యమైన పండుగని, ఇది ప్రకృతి సౌందర్యాన్ని,స్త్రీల ఐక్యతను,ప్రకృతి వనరుల సంరక్షణను




సూచిస్తుందన్నారు. రంగు రంగుల పూలతో గౌరమ్మను పేర్చి, తొమ్మిది రోజుల పాటు ఆటపాటలతో జరుపుకొని చివరి రోజు పూలను నీటిలో వదులు తారన్నారు. ఈ పండుగ స్త్రీల స్ఫూర్తికి,తెలంగాణ సాంస్కృతిక ప్రతీక అన్నారు. బతుకమ్మ పండుగ ప్రకృతిని ఆరాధించడం, ప్రకృతి వనరులను కాపాడటం వంటి వాటికి ప్రాముఖ్యత ఇస్తుందని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సిహెచ్ ఆరతి,డీన్ ప్రొఫెసర్ కే.లావణ్య,ప్రొఫెసర్ శాంతాబాయి,ప్రొఫెసర్ వాణి,ప్రొఫెసర్ ప్రసన్న శీలా,ప్రొఫెసర్ రాజేశ్వరి,జ్యోతి, ఉమారాణి తదితర సిబ్బంది విద్యార్థినీలు పాల్గొన్నారు.

# ఆర్చరీ విభాగంలో ప్రతిభ చాటిన డిగ్రీ కళాశాల విద్యార్థులు



భద్రాచలం, నేటి శుభోదయ ::: కాకతీయ విశ్వవిద్యాలయం లో జరిగిన ఇంటర్ యూనివర్సిటీ ఆర్చరీ విభాగం ఎంపికల్లో భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ విద్యార్థులు ప్రతిభ చాటారు. భద్రాచలం నుండి బిఎ సెకండ్ ఇయర్ విద్యార్థి ఆనంద్, బిఎ ఫస్ట్ ఇయర్ విద్యార్థి అశ్విత్ లు మొదటి, నాలుగవ స్థానంలో నిలిచారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే జాన్ మిల్టన్ వీరిద్దరిని అభినందించారు. వీరు ఇద్దరూ అక్టోబర్ 13 నుండి 17 వరకు పంజాబ్ గురుకాశీ విశ్వవిద్యాలయంలో జరగనున్న జాతీయ స్థాయి యూనివర్సిటీ పోటీలలో ఆర్చరీ క్రీడలో పాల్గొనడానికి అర్హత సాధించారని ప్రిన్సిపాల్ తెలిపారు.

# విజయానికి ప్రతిక నోవా ఆస్పత్రి

## రోబోటిక్ తో 200 ఆపరేషన్లు పూర్తి చేసిన వైద్యులు

## ఆనందోత్సవాల్లో పాల్గొన్న చికిత్స పొందిన బాధితులు.

## ఇంతటి విజయానికి కారణమైన వైద్యులకు,సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు

## నొవా లైఫ్ నవీన్ మాలు,దీప మాలు.




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయ కుమార్: సెప్టెంబర్ 18 (నేటి శుభోదయ): నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని నోవా లైఫ్ ఆసుపత్రిలో 200 ఆపరేషన్లు విజయవంతంగా అయినందువల్ల చికిత్స పొందిన బాధితులతో గెట్ టు గెదర్ నీ గురువారం ఆస్పత్రిలో ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా నవీన్ మాలు,దీపమాలు మాట్లాడుతూ..... నిజామాబాద్ జిల్లాలో అత్యధికంగా రోబోటిక్ నూతన టెక్నాలజీ తో 200 ఆపరేషన్లు విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందని తెలిపారు.కీళ్ల మార్పిడి,జనరల్ శాస్త్ర చికిత్సలు జనరల్ చికిత్స విభాగము,స్త్రీ వైద్య నిపుణులు,



నెఫ్రాలజీ విభాగంలో అత్యంత సేవలు అందించడంలో వైద్యుల పాత్ర చాలా గొప్పదని అన్నారు.గెట్ టు గెదర్ పెట్టగానే బాధితులు రావడం.. ఆటపాటలతో అందర్నీ అలరించడం ఎంతో సంతోషాన్ని ఇవ్వడం జరిగిందని తెలిపారు.వారితోపాటు డాన్సులు వేయడం నాకు ఎంతో బాధ్యతను గుర్తుచేసినట్లు అనిపించిందని అన్నారు. ఇంతటి ఆనందానికి కారణం ఆసుపత్రి లో పనిచేస్తున్న వైద్యులు,సిబ్బంది వల్లే ఇది సాధ్యమైందని






తెలిపారు. నిజామాబాద్ ప్రజలు హైదరాబాద్ కి వెళ్లకుండా నోవా ఆసుపత్రిలోనే అతి తక్కువ ఖర్చుతో ఆపరేషన్ చేయడం జరుగుతుందని అన్నారు.... నిరుపేద ప్రజలను గుర్తుపెట్టుకొని వారి బడ్జెట్ తగ్గట్టుగా వారికి అండగా నిలబడడమే నోవా ఆసుపత్రి యొక్క లక్ష్యమని అన్నారు.... హైదరాబాద్ కంటే నోవా ఆస్పత్రిలోనే అత్యుత్తమ నూతన టెక్నాలజీతో ఆపరేషన్లు చేస్తున్నారని బాధితులు చెప్పడం ఎంతో సంతోషం అనిపించింది అని అన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆనంద్ మాలు ఫిజీషియన్,డాక్టర్ ఆలోక్ ఈ ఎన్ టి స్పెషలిస్ట్,డాక్టర్ ప్రీతం అనాస్తిషియా స్పెషలిస్ట్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# పర్యావరణాన్ని కాపాడుతున్న గ్రీన్ భద్రాద్రి సేవలు అభినందనీయం

## - సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట.



భద్రాచలం, నేటి శుభోదయ ::: ప్రతి ఏటా క్రమం తప్పకుండా మొక్కలు నాటుతూ వాటిని పరిరక్షిస్తున్న గ్రీన్ భద్రాద్రి సేవలు అభినందనీయమని భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట అన్నారు. గ్రీన్ భద్రాద్రి ఆధ్వర్యం లో గురువారం డిగ్రీ కళాశాల ప్రక్కన ఉన్న కరకట్టపై



మొక్కలు నాటారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట మొక్కలు నాటిన అనంతరం మాట్లాడుతూ,ఎటువంటి లాభాపేక్ష లేకుండా నిరంతరం మొక్కలు నాటుతూ, వాటిని సంరక్షిస్తూ, పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్న గ్రీన్ భద్రాద్రి సంస్థ సేవలు అభినందనీయమని, భవిష్యత్తులో మరిన్ని పర్యావరణ హితమైన కార్యక్రమాలు చేపట్టాలని, మా యొక్క సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ భద్రాద్రి అధ్యక్షులు చిట్టె లలిత, కో ఆర్డినేటర్ పామరాజు తిరుమలరావు, ఫాస్ట్ ప్రెసిడెంట్ పల్లింటి దేశప్ప, కామిశెట్టి కృష్ణార్జునరావు, గంగాధర వీరయ్య, బిర్రు సుధాకర్, రామరాజు, సుభాష్ నగర్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ఆది కర్మయోగి అభియాన్ కార్యక్రమం చినార్కూర్ గ్రామంలో



నేటి శుభోదయం అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరం:-సెప్టెంబర్18 మండలంలో ఆది కర్మ యోగి అభియాన్ లో భాగంగా బ్లాక్ లెవెల్ బృందాలు చినార్కర్ గ్రామాన్ని సందర్శించారు.చినార్కూర్ గ్రామ అభివృద్ధి కోసం ప్రణాళికలు సిద్ధం చేయుట గురించి చర్చించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యతిథులుగా



మినిస్టర్ ఆఫ్ ట్రైబల్ వెల్ఫేర్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుంచి విచ్చేసిన స్పెషల్ అధికారిని సబ్నాం మాట్లాడుతూ మండల బృందాలు మరియు సివిల్ సొసైటీ ఆర్గనైజేషన్ల కొరకు గ్రామ వర్క్ బుక్ మరియు కమ్యూనిటీ భాగస్వామ్యం ద్వారా గిరిజన గ్రామాల్లో విజన్ నిర్మాణం కొరకు గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం ద్వారా విజన్ 2047 లో భాగంగా గ్రామాల అభివృద్ధి కొరకు మండలంలో వెనకబడిన గ్రామాలను సెలెక్ట్ చేయడం జరిగిందని ఆ గ్రామాలను అభివృద్ధి దిసగా తీసుకువెళ్లడమే ఈ కార్యక్రమం ఉద్దేశమని అన్నారు. ఈ కార్యక్రమంలో చింతూరు ఐటిడిఏ ఏపీవో,కూనవరం ఎంపీడీవో జగన్నాధరావు,చినార్కూర్ పంచాయతీ కార్యదర్శి రోజా, పెసా కార్యదర్శి కుంజా.అనిల్,డిఏ వెంకటేష్, సర్వేయర్ జోగయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ నాగరాజు, గ్రామ పెద్దలు పాపారావు, మహిళలు, యూత్ మెంబర్స్, తదితరులు పాల్గొన్నారు.

## గడ్డం రంజిత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన పాండురంగారెడ్డి

### చేవెళ్ల మాజీ పార్లమెంటు సభ్యులు గడ్డం రంజిత్‌రెడ్డికి శుభాకాంక్షల తెలిపిన నాయకులు



(నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్18:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం అని కి చెందిన పాండు రంగారెడ్డి మాట్లాడుతూ....చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి, సీనియర్ నాయకులు అందుగుల సత్యనారాయణ, ఎగ్గిడి కృష్ణ కురుమ, ఉండెల బాబు రావు తదితరులు ఆయన నివాసానికి వెళ్లి పుష్పగుచ్ఛాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అందరూ బాగుండాలిఅని కోరుకునే వ్యక్తిత్వం,అందర్ని చిరునవ్వుతో పలకరించే తత్వం.కల్మషం లేని వ్యక్తి, చెరగనిచిరునవ్వు,చెదరని ఆత్మవిశ్వాసం, మాట ఇస్తే తప్పనితనం, పేదల గురించి ఆలోచించే తత్వం ఇవ్వన్నీ కలబోసిన నాయకుడు రంజిత్ రెడ్డి వారు ప్రజా సేవలో కొనసాగాలని అని అన్నారు.కప్పాటి పాండురంగా రెడ్డి రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్

## చలో ఎస్పిడి కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

### కేజీబీవీ వర్కర్లకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని డిమాండ్.



ఏన్కూర్, నేటి శుభోదయం:: ఏన్కూరు మండల కేంద్రంలోని కేజీబీవీ వర్కర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రగతిశీల నాన్ టీచింగ్ వర్కర్స్ అసోసియేషన్ టి యు సి ఐ జిల్లా కార్యదర్శి డి శ్రీనివాసరావు మాట్లాడుతూ... కనీస వేతనాన్ని 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈనెల 22 న ఎస్పిడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ,పని భారం తగ్గించి వర్కర్లకు కనీస వేతనాన్ని 26 వేల రూపాయలు ఇవ్వాలని ఉద్యోగ భద్రతను కల్పించాలని , వర్కర్లకు నైట్ డ్యూటీ ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు .చలో హైదరాబాద్ కార్యక్రమానికి వర్కర్లందరూ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా 475 కేజీ బీ వి వర్కర్లు , నాన్ టీచింగ్ లను వేటి చాకిరి చేస్తూ వర్కర్ల జీవితాల్లో ప్రభుత్వం వెలుగు నింపడం లేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాన్ టీచింగ్ సిబ్బంది నాగమణి, చిట్టెమ్మ ,తిరుపతమ్మ, జ్యోతి ,పుష్ప, తదితరులు పాల్గొన్నారు.

## "ఖమ్మం కవి తులసిదాసు కు కీర్తిచక్ర పురస్కారం "



ఖమ్మం , నేటి శుభోదయ ::: వివిధ రంగాలలో విశిష్ట సేవలందిస్తూ సమాజ చైతన్యానికి కృషి చేస్తున్న వారిని గుర్తించి వారిని తగినరీతిలో పురస్కారాలతో సత్కరించడం చేస్తున్న శ్రీ ఆర్యాణి సకల కళా వేదిక ఖమ్మం నగరం కు చెందిన పోలీస్ శాఖ విశ్రాంత ఉద్యోగి, కవి, సామాజిక , ఆధ్యాత్మిక సేవా రంగాలలో విశేష కృషి చేస్తున్న వికాస వేదిక సాహిత్య సంస్థ నిర్వాహకులు జెట్టి కృష్ణ శ్రీ తులసిదాసు కు ఈ నెల 20 వ తేదీ శనివారం హైదరాబాద్ రవీంద్ర భారతి లో కీర్తిచక్ర పురస్కారం అందిస్తున్నట్లు సంస్థ అధ్యక్షులు డాక్టర్ దూడపాక శ్రీధర్ తెలుపుతూ తులసి దాసుకు స్వర్ణకంకణం, బంగారు పతకం అలంకరణ, పట్టుశాలువా, జ్ఞాపికలతో సన్మానం సత్కారం నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ పురస్కార సభలో డా వెన్నెల గద్దర్, డా వైరాగ్యం ప్రభాకర్, ఓమర్ ఏజాస్ ఖాన్, గుమ్మడి ఉజ్వల, కళాదర్ పాలుగోంటున్నట్లు నిర్వాహకులు తెలియజేశారు. ఈ సందర్భంగా కవి తులసిదాసు ను వికాస వేదిక సాహిత్య సంస్థ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి సాధనాల వేంకట స్వామి నాయుడు, లెనిన్ శ్రీనివాస్, తిరునగరి శ్రీనివాస్, సంగమేశ్వర్ రావు, కట్టేకోల చిన్న నర్సయ్య, పంజాల ఐలయ్య, చిన్న హుస్సేన్, మలిశెట్టి కృష్ణమూర్తి, నల్ల కృష్ణ, వీరభద్రం, సునీత, వి. నరసింహ చారి, శోభనాద్రి, సత్యనారాయణ, గోవిందు, గుమ్మడి పుల్లయ్య తదితరులు అభినందనలు తెలియజేశారు.

# నూతన టెక్నాలజీతో ఖమ్మంలో బడ్జెట్ బార్బర్ సేవలు

### ఖమ్మం మమత రోడ్ లో నూతన బడ్జెట్ బార్బర్ ద్వితీయ బ్రాంచ్ ను ప్రారంభించి నిర్వాహకులు కొంగర రమేష్ ను అభినందించిన డాక్టర్ తుమ్మల యుగంధర్

### డాక్టర్ తుమ్మల యుగంధర్ కు , యలమందల జగదీష్, శ్రీనివాస్, కొంగర రమేష్ ల కృతజ్ఞతలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఏఐ నూతన టెక్నాలజీతో యువకులకు న్యూ ఫ్యాషన్ తో కూడిన హెయిర్ క్రాఫ్ లను తక్కువ సమయంలో అందంగా తయారు చేస్తున్న నూతన బడ్జెట్ బార్బర్



నిర్వాహకులు కొంగర రమేష్ సేవలు అభినందనీయమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు డాక్టర్ తుమ్మల యుగంధర్ పేర్కొన్నారు. ఖమ్మంలోని గొల్లగూడ రోడ్ మమతా హాస్పిటల్ ఎదురుగా బడ్జెట్ బార్బర్ ద్వితీయ బ్రాంచ్ ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. టెక్నాలజీని అందిపుచ్చుకుంటూ యువతకు కావాల్సిన ఫ్యాషన్లను తక్కువ సమయంలో తక్కువ ధరతో సేవలందించడం హర్షణీయమని ఆయన అన్నారు. గత 30 ఏళ్లుగా ఈ వృత్తిలో రాణిస్తూ లక్షలాదిమంది యువతను ఉపాధి వైపుకు ప్రోత్సహిస్తూ రమేష్ సేవలను తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బ్రాంచిల ఏర్పాటు జరగాలని అనేక మందికి ఉపాధిని చూపుతూ రమేష్ ఆదర్శంగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. తొలుత డాక్టర్ తుమ్మల యుగంధర్ కు నాయి బ్రాహ్మణ సంఘం నగర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎలమందల జగదీష్ , గుండవల్లి శ్రీనివాసరావు స్వాగతం పలుకగా, నిర్వాహకులు కొంగర రమేష్ పుష్పగుచ్ఛం



అందజేశారు. అనంతరం కొంగర రమేష్ ఆధ్వర్యంలో యూనియన్ నాయకులు బడ్జెట్ బార్బర్ సిబ్బంది డాక్టర్ తుమ్మల యుగంధర్ ను షాలువాతో ఘనంగా సత్కరించారు.

బడ్జెట్ బార్బర్ సెలూన్ ను సందర్శించి శుభాకాంక్షలు తెలిపిన సయ్యద్ సాదిక్ అలి

వినూత్న పద్ధతులు, నూతన టెక్నాలజీతో ఖమ్మం నగరానికి బడ్జెట్ బార్బర్ సెలూన్ సేవలను అందుబాటులోకి తీసుకువచ్చి వారి సేవలు, బ్రాంచ్ లను విస్తరించేస్తున్న నిర్వాహకులు కొంగర రమేష్ ను. రాజ్యాంగ పరిరక్షణ వేదిక సంస్థ జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలి గురువారం సెలూన్ ను సందర్శించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కొంగర రమేష్ ఆర్పివి జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలి కు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా





సత్కరించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఖమ్మం సిటీ సెంటర్ లైబ్రరీ చైర్మెన్ మహమ్మద్ అశ్రీఫ్, నాయకులు కన్నం ప్రసన్న కృష్ణ, కుక్కల మహేష్, టిఆర్ఎస్ నాయకులు చిరుమామిళ్ల నాగేశ్వరరావు, దుబ్బాకుల వినయ్, జర్నలిస్ట్ జానీపాషా, రియల్టర్ ఉపేందర్, బిటిఎస్ రాజేష్, ఆర్పివి పాండురంగాపురం 4వ డివిజన్ గౌరవ సలహాదారులు యాసిన్ తదితరులు పాల్గొన్నారు.

# అడ్వాన్స్ ఆస్టియో ఆర్థరైటిస్తో బాధపడుతున్న

## 62 సంవత్సరాల వ్యక్తికి రోబోటిక్ ట్రైలేటరల్ మోకాలి మార్పిడి ద్వారా

# సరికొత్త జీవితాన్ని అందించిన యశోద హాస్పిటల్స్

ఖమ్మం, నేటి శుభోదయ ::: యశోద హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యశోద హాస్పిటల్స్ చీఫ్ కన్సల్టెంట్ , ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ ఉదయ్ కృష్ణ మైనేని మాట్లాడుతూ దీర్ఘకాలికంగా రెండు మోకాళ్లలో తీవ్రమైన ఆస్టియో ఆర్థరైటిస్తో బాధపడుతున్న కంచికచర్లకు చెందిన 62 ఏళ్ల పురుషుడు లెనిన్ బాబు రాయల ద్విపార్శ్వ రోబోటిక్ టోటల్ నీ రీప్లేస్మెంట్ విజయవంతంగా పూర్తి చేసినట్లు పేర్కొన్నారు . దీర్ఘకాలిక ద్విపార్శ్వ మోకాలి నొప్పి , కీళ్ల దృఢత్వం, నడవడానికి ఇబ్బంది వంటి సమస్యలతో లెనిన్ బాబు యశోద హాస్పిటల్ కు వచ్చారని , ఇది అతని రోజువారీ కార్యకలాపాలను గణనీయంగా ప్రభావితం చేసిందని , క్లినికల్ పరీక్షలు దయాగ్నస్టిక్ ఇమేజింగ్ రెండు మోకాళ్లలో అధునాతన ఆస్టియో ఆర్థరైటిస్ ఉన్నట్లు నిర్ధారించాయి , దీనితో ఆయనకు రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్ అవసరమని డాక్టర్లు నిర్ధారించి ఈ ప్రక్రియను జూన్ 24 , 2025న చీఫ్ కన్సల్టెంట్, ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ ఉదయ్ కృష్ణ మైనేని బృంద సభ్యులైన కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ ట్రామా అండ్ రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్ సర్జన్ డాక్టర్ రవీష్ అజ్మీరా అధునాతన స్మిత్ , నెఫ్యూ కొరి రోబోటిక్ సిస్టమ్ ను ఉపయోగించి , ఉన్నతమైన మన్నిక మరియు తక్కువ బరువు కలిగిన ఆక్సీనియం ప్రొస్థెసిస్ ఇంప్లాంట్లను ఈ సర్జరీలో ఉపయోగించారు అని అన్నారు . "రోబోటిక్ కీళ్ల మార్పిడి బోన్ కట్స్ అమరికలో గతంలో ఎన్నడూ లేనంత ఖచ్చితంగా చేయడానికి వీలవుతుందని , ఇది కీళ్ల జీవితకాలం, రోగి జీవనశైలిని మెరుగుపరచడంలో కీలకం . లెనిన్ బాబు కేసు ఆధునిక పద్ధతులు , ముందస్తు రోగ నిర్ధారణ మరియు నిపుణుల సంరక్షణతో కలిపితే , తిరిగి నడవడం జీవన నాణ్యతను అత్యుత్తమంగా ఎలా పునరుద్ధరించగలవో రుజువు చేస్తుందని యశోద హాస్పిటల్స్ హిప్ అండ్ మోకాలి రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్ స్పెషలిస్ట్ డాక్టర్. ఉదయ్ కృష్ణ మైనేని ఎం ఎస్, ఎం సి హెచ్ (ఆర్థో, యు కే ) బృంద సభ్యులైన కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ ట్రామా అండ్ రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్ సర్జన్ డాక్టర్. రవీష్ అజ్మీరా లు అన్నారు . సర్జరీ తర్వాత పేషంట్ కు క్వాడ్రిసెప్స్ మరియు హామ్ స్ట్రింగ్ బలోపేతం , మోకాలి



రోమ్ వ్యాయామాలు వాకర్ సహాయంతో నడిపించడం మరియు అంకితమైన ఫిజియోథెరపీ లభించింది . వీటి వలన త్వరగా లేచి నడవడమే కాకుండా అత్యంత తక్కువ సమయంలోనే నొప్పి కూడా తగ్గడంతో ఆరోగ్యమైన స్థితిలో అతను డిశ్చార్జ్ చేయబడ్డారు . విజయవంతంగా నిర్వహించిన ఈ సర్జరీ ఆర్థోపెడిక్ విభాగంలో యశోద హాస్పిటల్స్ యొక్క నాయకత్వాన్ని మరింత బలోపేతం చేస్తుంది . కీళ్ల రుగ్మతలతో బాధపడుతున్న పేషంట్లకు రోబోటిక్ సర్జరీ , కంప్యూటర్ నావిగేషన్ వంటి అత్యాధునిక పరిష్కారాలను అందిస్తుంది . గత 30 సంవత్సరాలుగా హైదరాబాద్ లోని యశోద హాస్పిటల్స్ ప్రపంచ స్థాయి ప్రమాణాలతో 4 బ్రాంచ్ లు ( సికింద్రాబాద్ , సోమాజిగూడ , మలక్ పేట్ , హైటెక్ సిటీ ) 4 వేల పడకలు కలిగి ఉన్న అతిపెద్ద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ . వైద్య అవసరాలకు అనుగుణంగా అనుభవంతులైన వైద్యులచే , అధునాతన సాంకేతికతలతో ఇప్పుడు అందరికి చేరువలో కార్పొరేట్ వైద్య సేవలు . చురుకైన నాయకత్వం మరియు బలమైన నిర్వహణ వైద్య చికిత్సలో అత్యుత్తమ నాణ్యతా ప్రమాణాలను అందించే అత్యుత్తమ కేంద్రంగా యశోద గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ అభివృద్ధి చెందింది . పేషంట్ అవసరాలకు అనుగుణంగా అనునిత్యం మార్గనిర్దేశం చేయబడుతుంది . అరుదైన సంక్లిష్టమైన విధానాలకు కూడా సంపూర్ణ మిళిత విప్లవాత్మక సాంకేతికత ద్వారా చికిత్సలను అందిస్తుంది . యశోద గ్రూప్ మెడిసిన్ సర్జరీకి సంబంధించిన ప్రతి స్పెషాలిటీ సబ్ స్పెషాలిటీలో అదునాతన రోగనిర్ధారణ చికిత్సా సంరక్షణను అందించడం ద్వారా వైద్య నైపుణ్యం అధునాతన విధానాలను నిర్వహిస్తుంది . భారతదేశంలోనే అతిపెద్ద వైద్య సదుపాయాలలో ఒకటిగా భావిస్తున్న తెలంగాణలోని హైదరాబాద్లో 4000 పడకల సామర్థ్యంతో 20 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో విస్తరించి ఉంది . సరసమైన ఖర్చులతో యశోద హాస్పిటల్స్ ప్రపంచ స్థాయి ఆరోగ్య సంరక్షణ సేవలను అందిస్తుందని డాక్టర్లు తెలిపారు .

## శ్రీశైలం ఆవెర్ హాస్పిటల్ నుండి తిమ్మాపూర్ వరకు రోడ్ కోసం నిధులు మంజూరు చేసిన కేంద్ర ప్రభుత్వం

### కేంద్ర మంత్రులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేసిన రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ మహేశ్వరం నియోజకవర్గంలో బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్

### శ్రీశైలం అవేర్ హాస్పిటల్ నుండి తిమ్మాపూర్ వరకు డబుల్ లైన్ రోడ్డుకు సి.ఆర్.ఐ.ఎఫ్ నిధులు మంజూరు చేసిన కేంద్ర ప్రభుత్వం....హర్షం వ్యక్తం చేసిన శ్రీరాములు అందెల



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 18:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలో.. శ్రీశైలం హైవే అవేర్ హాస్పిటల్ నుండి తిమ్మాపూర్ వరకు డబుల్ లైన్ రోడ్ కొరకు కేంద్ర ప్రభుత్వం సి.ఆర్.ఐ.ఎఫ్ నిధులు మంజూరు చేస్తున్నట్లు ఈ మేరకు ప్రకటించింది. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు హర్షం వ్యక్తం చేశారు. శ్రీరాములు మాట్లాడుతూ ప్రజలు పడుతున్న టువంటి ఇబ్బందులను గమనించిన కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి , చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి వెంటనే స్పందించి సంబంధిత కేంద్ర రోడ్డు రవాణా మరియు రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కారీ దృష్టికి తీసుకెళ్లి డబుల్ లైన్ రోడ్డు నిర్మించాలని కోరగా గడ్కారీ సానుకూలంగా స్పందించి అవేర్ హాస్పిటల్ నుండి లేమూరు మీదుగా తిమ్మాపూర్ వరకు 14 కిలోమీటర్లకు గాను 38 కోట్లు నిధులను మంజూరు చేసినట్లు తెలిపారు. కేంద్ర మంత్రి నితిన్ గడ్కారీకి, గంగాపురం కిషన్ రెడ్డికి మరియు చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి మహేశ్వరం నియోజకవర్గ ప్రజల తరపున శ్రీరాములు కృతజ్ఞతలు తెలిపారు.

## పి.ఎం. వికసిత్ భారత్ ఉద్యోగ యోజన పథకాన్ని వినియోగించుకోవాలి

### - ప్రాంతీయ పీఎఫ్ కమిషనర్ శ్రీనివాస్

ఖమ్మం, నేటి శుభోదయ ::: కేంద్ర ప్రభుత్వ ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన (పిఎం విబిఆర్ వై ) పథకాన్ని 2025 ఆగస్టు 1 నుండి ప్రారంభించినట్లు, అవసరమైన ఉద్యోగులు, యాజమాన్యులు ఈ పథకాన్ని వినియోగించుకోవాలని ప్రాంతీయ పీఎఫ్ కమిషనర్- 2 వై.డి. శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధి అవకాశాలను పెంపొందించడం, యువతలో ఉపాధి సామర్థ్యాన్ని అభివృద్ధి చేయడం, సామాజిక భద్రతను మెరుగు పరచడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశ్యమని చెప్పారు. ఈ పథకం క్రింద కొత్తగా ఉద్యోగంలో చేరిన వారికి ఒక నెల జీతం (గరిష్టంగా రూ 15,000) రెండు విడతలుగా నేరుగా ఖాతాలో జమ చేయడం జరుగుతుందని, అదేవిధంగా, కొత్త ఉద్యోగులను నియమించే తయారీ రంగం యజమానులకు ప్రతీ ఉద్యోగి పైన నెలకు 3 వేల వరకు ప్రోత్సాహకం 2 సంవత్సరాల పాటు అందజేయబడుతుందని, తయారీ రంగానికి ఈ సౌకర్యాలు నాలుగేళ్లపాటు వర్తిస్తాయని వివరించారు. యజమానులు తప్పనిసరిగా ఎంప్లాయర్ పోర్టల్ లోని పిఎం విబిఆర్ వై లింక్ ద్వారా నమోదు చేసుకోవాలని సూచిస్తూ, మరిన్ని వివరాల కోసం వరంగల్ పీఎఫ్ కార్యాలయాన్ని సంప్రదించవచ్చని ప్రాంతీయ పీఎఫ్ కమిషనర్ శ్రీ వై. డి. శ్రీనివాస్ సూచించారు.

## పరామర్శించిన సత్తుపల్లి. బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే



నేటి శుభోదయ దినపత్రిక వేంసూర్ ప్రతినిధి. సెప్టెంబర్ 18.: వేంసూర్ మండలం లింగపాలెం గ్రామం శాఖ అధ్యక్షులు రాయల రాములు గారి మాతృమూర్తి రాయల రాజమ్మ మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించిన బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య వారితో పాటు ఎర్ర రమేష్ దొడ్డ శంకర్రావు వల్లభనేని పవన్ పర్వతనేని వేణు తదితరులు ఉన్నారు.



## చిత్తూరు అటవీ శాఖ అధికారిగా సుబ్బరాజు



పులిచెర్ల, సెప్టెంబర్ 18,(నేటి శుభోదయ) : చిత్తూరు జిల్లా అటవీ శాఖ అధికారిగా సుబ్బరాజు గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో అన్నమయ్య జిల్లా కోడూరు సబ్ డివిజనల్ అధికారిగా విధులు నిర్వహించినట్లు తెలిపారు. చిత్తూరు జిల్లాలో నెలకొన్న పంటలపై ఏనుగుల దాడులు, తదితర సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని అన్నారు. అందరి అధికారులు ప్రజల సహాయ సహకారాలతో అటవీ శాఖలో అభివృద్ధి పనులను చేస్తానని తెలిపారు.

## షార్ట్ సర్క్యూట్ తో ధ్వంసం అయిన నివాసాలను పరిశీలించిన పారిజాత నరసింహారెడ్డి

### మాజీ మేయర్ టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 18:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో గల



ధాతునగర్ లో షార్ట్ సర్క్యూట్ తో ధ్వంసం అయిన నివాసాలను పరిశీలించిన మాజీ మేయర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నరసింహారెడ్డి అధికారులతో మాట్లాడి వివరాలను తెలుసుకున్నారు. ఇక ముందు ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు పోరెడ్డి భాస్కర్ రెడ్డి, గజ్జెల రాంచందర్, బల్వంత్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, పోరెడ్డి సురేందర్ రెడ్డి, అధికారులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యేలు

### రీజనల్ రింగ్ రోడ్డు,ఆర్ అండ్ బి రోడ్డు వెడల్పుకు వినతి పత్రం అందజేసిన ఎమ్మెల్యేలు కసిరెడ్డి,వంశీ కృష్ణ



ఆమనగల్లు,సెప్టెంబర్18(నేటి శుభోదయ): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బుధవారం నాడు ఆయన నివాసంలో ఎమ్మెల్యేలు కసిరెడ్డి నారాయణ రెడ్డి మరియు డాక్టర్ వంశీకృష్ణ కలిసి కల్వకుర్తి మరియు అచ్చంపేట నియోజకవర్గాలను కలిపే ఆర్ అండ్ బి రోడ్ల వెడల్పుకు వినతి పత్రంను అందజేసారు.అనంతరం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ఆమనగల్లు, మాడ్గుల మరియు తలకొండపల్లి మండలాల వివిధ గ్రామాలు రీజనల్ రింగ్ రోడ్డులో భాగంగా భూములు కోల్పోతున్న భాధితులు మరియు రైతుల నుండి ఇటీవల వచ్చిన వినతులు మరియు నిరసనల గురించి ముఖ్యమంత్రితో చర్చించి భూబాధితులకు ప్రస్తుత కాలానికి తగిన పరిహారాలను అందించాలని కోరగా ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి మన ప్రాంతవాసులైన ఆమనగల్లు,మాడ్గుల మరియు తలకొండపల్లి మండలాల గ్రామాల భూ బాధితులకు నష్టం కలగకుండా చూసుకుంటామని హామీ ఇవ్వటం జరిగింది.

## గడ్డం రంజిత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన

### పారిజాత నరసింహారెడ్డి మాజీ మేయర్ టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 18:) : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రానికి చెందిన మాజీ మేయర్ టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిగురింత పారిజాత నర్సింహారెడ్డి మాజీ చేవెళ్ల ఎంపీ డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి జన్మదిన వేడుకలలో పాల్గొని శాలువతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది

## పాఠశాల సమస్యల పరిష్కారానికి గాంధీగిరి



తల్లాడ, నేటి శుభోదయ ::: పాఠశాల సమస్యలు పరిష్కారం కోసం చిన్నారులు మహాత్ముని మార్గాన్ని ఆచరించారు.తల్లాడ మండల పరిధిలోని మల్లారం గ్రామ పంచాయతీ పరిధిలో గల ప్రాథమిక పాఠశాల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం పాఠశాల విద్యార్థులు గాంధీగిరి చేపట్టారు.మల్లారం ప్రాథమిక పాఠశాలలో మిషన్ భగీరథ పైపు లైన్ కనెక్షన్ లేకపోవడంతో తాగునీటి కోసం విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారనీ,వాటర్ ట్యాంక్ కు పైపులైన్ నిర్మాణం కోసం భూమిని తవ్వడం వల్ల రోడ్డు పాడైపోయి నడవడానికి వీలులేకుండా ఉందని, పాఠశాలకు వెళ్ళే రోడ్డుకు ఇరువైపులా పిచ్చిమొక్కలు పెరిగి పరిసరాలు అపరిశుభ్రంగా మారాయనీ,ఈ సమస్యలను పరిష్కారించాలని కోరుతూ పాఠశాలలో మూడో తరగతి నుంచి ఐదో తరగతి వరకు చదివే విద్యార్థులు మధ్యాహ్న భోజన సమయంలో పాఠశాల నుంచి గ్రామ పంచాయతీ కార్యాలయానికి చేరుకొని, కార్యదర్శి షేక్ సిద్ధిక్ మియా కు గులాబీ పూలతోపాటు



వినతి పత్రాన్ని విద్యార్థులు సమర్పించారు.చిన్నారుల గాంధీగిరి కార్యక్రమానికి దాసరి వీరభద్రరావు యూత్ క్లబ్ నిర్వాహకులు దుగ్గిదేవర అజయ్ కుమార్,గాదె కృష్ణారావు సంఘీభావం తెలిపారు.దీంతో కార్యదర్శి సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## సిపిఎం పార్టీ నేత కుమారుడు మృతి



ఏన్కూర్, నేటి శుభోదయం:: ఏన్కూర్ మండల పరిధిలోని ఇమామ్ నగర్ గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ జిల్లా నాయకుడు సీనియర్ నాయకుడు బానోత్ బాలాజీ కుమారుడు బానోత్ శ్యామలాల్ ( 30) మృతి చెందారు. దీంతో ఆయన పార్థివ దేహాన్ని సత్తుపల్లి నుంచిఇమామ్ నగర్ నివాసానికి తీసుకురావడంతో పలువురు కన్నీటి పర్యంతమయ్యారు. మృతదేహాన్ని పలువురు పార్టీ నాయకులు పరామర్శించి నివాళులర్పించారు. అందరితో కలిసి మెలిసి ఆప్యాయంగా పలకరించే వ్యక్తి లేకపోవడంతో ఆయన తోటి స్నేహితులు , బంధువులు, వివిధ పార్టీ నాయకులు కన్నీటి పర్యంతమయ్యారు. ఆయన అంత్యక్రియలను గ్రామంలో నిర్వహించారు. వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, సిపిఎం పార్టీ నాయకులు తమ్మినేని వీరభద్రం, భూక్య వీరభద్రం, వైరా మాజీ ఎమ్మెల్యే బానోతు చంద్రావతి, బిఆర్ఎస్ పార్టీ నాయకురాలు బానోతు మంజుల మదన్ లాల్ , స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులు పార్థివ దేహాన్ని పరామర్శించి నివాళులర్పించారు. పెద్ద ఎత్తున సిపిఎం పార్టీ కార్యకర్తలు, అభిమానులు, బంధువులు అంత్యక్రియలకు హాజరయ్యారు.

# నిరంతర కృషితో మెరుగైన ఫలితాలు సాధ్యం

### ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ఒకసారి చేసిన పొరపాట్లను మరోసారి పునరావృతం చేయవద్దు

ప్రణాళిక ప్రకారం పరీక్షలకు సన్నద్ధం కావాలి

ఖమ్మంలో నిట్, ఐఐటీ విద్యార్థినుల కొరకు తొలి మైనారిటీ సొసైటీ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్

ఖమ్మం టి.జి.ఎం.ఆర్.జె.సి. బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, నేటి శుభోదయ ::: విద్యార్థులు నిరంతరాయంగా కృషి చేస్తే మెరుగైన ఫలితాలు సాధ్యం అవుతాయని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఖమ్మం రాపర్తి నగర్ లోని టి.జి.ఎం.ఆర్.జె.సి



బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రారంభించారు. కాలేజ్ లో లైబ్రరీ, పాఠ్యపుస్తకాలు, తరగతి గదులను తిరుగుతూ సౌకర్యాలను పరిశీలించారు. విద్యార్థినీల తల్లిదండ్రులతో కలెక్టర్ ముచ్చటించారు. పిల్లలకు విద్యావసరాలను కల్పించామన్నారు. విద్యార్థులతో ఆత్మీయంగా సంభాషించి, వారికి ప్రేరణనిచ్చేలా తన జీవిత అనుభవాలను కలెక్టర్ పంచుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం జిల్లా కేంద్రంలో విద్యార్థినుల కోసం సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. విద్యార్థి జీవితంలో ఇంటర్మీడియట్ చాలా క్లిష్టమైన దశ అని, మన భవిష్యత్తు ఇంటర్ పై ఆధారపడి ఉంటుందని, తన జీవితంలో కూడా ఇంటర్ దశలో బాగా రాణించడం వల్ల బిట్స్ పిలానీ లో సీటు వచ్చిందని, తర్వాత సివిల్స్ రాయడం జరిగిందని అన్నారు. ఇంటర్ లో బాగా చదివితే మంచి కెరియర్ లభిస్తుందని అన్నారు. డిగ్రి, ప్రొఫెషనల్ కోర్సులు చదివేందుకు మంచి కళాశాలలో సీటు సంపాదించడం చాలా ముఖ్యమని అన్నారు. పోటీ పరీక్షలో రాణించి మంచి కళాశాలలో సీటు సంపాదిస్తే నాణ్యమైన విద్య, ఉపాధి అవకాశాలు, మంచి వాతావరణం లభిస్తుందని, మన సామార్థ్యాన్ని పూర్తి స్థాయిలో బయటకు తీసుకొనిరావచ్చని అన్నారు. సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ ద్వారా నీట్, జేఈఈ పోటీ పరీక్షలు రాసేందుకు నాణ్యమైన శిక్షణ మంచి నైపుణ్యం కల్గిన అధ్యాపకులు అందించడం జరుగుతుందని, ప్రైవేట్ కోచింగ్ సెంటర్లకు ధీటుగా బోధన ఉంటుందని కలెక్టర్ తెలిపారు. పోటీ పరీక్షలకు అవసరమైన అన్ని రకాల స్టడీ మెటీరియల్స్ అందిస్తామని, సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ మంచి ఫలితాలు సాధించాలని కలెక్టర్ సూచించారు. పోటీ పరీక్షల్లో రాణించాలంటే మనపై మనకు అపార నమ్మకం ఉండాలని, ఏ సందర్భంలో కూడా అపనమ్మకం దరిదాపుల్లోకి రానివ్వద్దని అన్నారు. సక్సెస్ కు షార్ట్ కట్స్ ఉండవని, కష్టపడితేనే మన లక్ష్యాలను మనం చేరుకోవచ్చని అన్నారు. మనం ఒత్తిడి తీసుకుంటే మంచి ఫలితాలు సాధ్యం కాదని, పరీక్షలకు బాగా ప్రిపేర్ అయి ఒత్తిడినీ దూరం చేసుకోవాలని అన్నారు. ప్రతి రోజూ ఏ సబ్జెక్టు ఎంత చదవాలి అనే అంశం ముందుగా ప్రణాళిక తయారు చేసుకొని దానిని కట్టుదిట్టంగా అమలు చేయాలని అన్నారు. జీవితంలో విజయాల కంటే మనం వైఫల్యాల నుంచి ఎక్కువ నేర్చుకుంటామని,ఒకసారి చేసిన పొరపాటు మరోసారి పునరావృతం కాకుండా జాగ్రత్త పడితే మంచి విజయాలు సాధ్యం అవుతాయని అన్నారు. మనం ఇతరులతో ఎప్పుడూ పోటీ పడవద్దని, గతంలో మనకు వచ్చిన ఫలితాల కంటే మెరుగ్గా రాణించేందుకు కృషి చేయాలని, ప్రతి రోజూ







ఫ్రెష్ గా స్టార్ట్ చేయాలని,పాత విషయాలను, వైఫల్యాలను ఆలోచిస్తూ సమయం వృథా చేయవద్దని అన్నారు. వైఫల్యాలతో మన ప్రయత్నాలను ఆపవద్దని, తన జీవితంలో కూడా 5వ ప్రయత్నంలో ఐఏఎస్ కు సెలక్ట్ కావడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ముజాహిద్, మైనారిటీ శాఖ ఆర్ఎల్సీ అరుణకుమారి, ప్రిన్సిపాల్ చుండు అఖిల, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# లంబాడీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో చలో ఇందిరాపార్క్

- పార్టీలకు అతీతంగా ఐక్య లంబాడీల ఆత్మగౌరవ సభ
- జరుపుల రాజు నాయక్
- లంబాడీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తే సహించం
- ఖబడ్దార్ తెల్లం వెంకట్రావ్ రావు,సోయం బాబు రావు
- అన్నదములుగా ఉంటున్న మా లంబాడీలను ఆదివాసీలను చిచ్చు పెడుతున్న తెల్లం వెంకట్రావ్ సోయంబాబు రావు కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలి
- లంబాడీలు రాజ్యాంగబద్ధంగా ఎస్టీలుగా గుర్తించబడ్డారు
- లంబాడీల ఆత్మగౌరవ సభ కు వేలాదిగా తరలి రావాలని లంబాడి హక్కుల పోరాట సమితి కేశంపేట మండల అధ్యక్షులు జరుపుల రాజు నాయక్
- ఎస్టీ నుండి లంబాడీలను తొలిగించడం ఎవడి తరం కాదు.
- బ్రిటీష్,నిజాం కాలంలోనే లంబాడీలు ఎస్టీలుగా గుర్తించబడ్డారని చరిత్ర స్పష్టం చేస్తుంది
- భారత రాజ్యాంగం అమలులో వచ్చిన రోజు నుండే ఆర్టికల్ 342 ప్రకారం సుగాలి,లంబాడీలు ఎస్టీలుగా గుర్తించబడ్డారు



షాద్ నగర్,సెప్టెంబర్18(నేటి శుభోదయ):సెప్టెంబర్ 19 ఇందిరాపార్క్,హైదరాబాద్ లో లంబాడీల ఆత్మగౌరవ వేదిక ఆధ్వర్యంలో నిర్వహించే లంబాడీల ఆత్మగౌరవక గౌరవ సభను జయప్రదం చేయాలని కేశంపేట మండల లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కమిటీ పిలుపునిస్తున్నదని కేశంపేట మండలం లంబాడ హక్కుల పోరాట సమితి అధ్యక్షులు జరుపుల రాజు నాయక్ తెలిపారు.రూప్ల నాయక్ మాట్లాడుతూ..సుగాలి,లంబాడీ,బంజారాలు ఒక్కటేనని గుర్తించి తెలంగాణలో 20 సంవత్సరాల నష్టపోయిన పాలకులు,అధికారుల నిర్లక్ష్యం అగ్రవర్ణాలు దోపిడి వల్ల 1/70,పెస,5వ షెడ్యూల్,అమలకు నోచుకోవడం లేదని ఏజెన్సీ ఖనిజ సంపదను దోచుకునే ప్రయత్నంలో ఐక్యంగా ఉన్న గిరిజనుల మధ్య ఘర్షణ వాతావరణం సృష్టిస్తూ వెనుక ఉండి నడిపించే అదృశ్య శక్తులు ఎవరో లంబాడీ సమాజానికి తెలుసని తెల్లం వెంకటరావు



లంబాడీలను1976 ఏరియా రిమూవల్ రెస్ట్రిక్షన్ యాక్ట్ ద్వారా ఎస్టీలుగా రాజ్యాంగబద్ధంగా పార్లమెంట్లో 14మెజార్టీతో బిల్లు పాసై రాష్ట్రపతి అమోదం ద్వారా గుర్తించబడ్డారని అన్నారు.దీనిపైన తప్పుడు ప్రచారం చేస్తూ రాజ్యాంగబద్ధంగా ప్రజాప్రతినిధులుగా ఎన్నికై అన్నదమ్ముల కలిసి మెలిసి ఉన్న గిరిజన తెగల మధ్య చిచ్చు పెట్టి రాజకీయ ప్రయోజనంకోసం తెల్లం వెంకట్రావు ఎమ్మెల్యే భద్రాచలం,సోయం బాపురావు మాజీ ఎంపీ అదిలాబాద్ లు ఇలాంటి తప్పుడు ప్రచారాలు మనుకోవాలి రాజకీయ లబ్ధి కోసం ఐక్యంగా ఉన్న గిరిజన తెగల మధ్య అనిచ్చితిని,వైరాలను సృష్టిస్తున్నారు.ఇలాటి తప్పుడు ప్రచారాలు మానుకోకుంటే ప్రతిఘటన తప్పదు,స్వలాభం కోసమే తెల్లం వెంకట్రావు ఎమ్మెల్యే భద్రాచలం,స్వయం బాబురావు మాజీ ఎంపీ ఆదిలాబాద్ లంబాడీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తున్నారని వీరి వల్ల గతంలో ఏజెన్సీలో స్థానికన గిరజన నిరుద్యోగులకు100శాతం ఉద్యోగాలు కల్పించే జీవో నెంబర్.3 నీ కొట్టు వేయడం జరిగిందని తెలిపారు.గిరిజన చట్టాలు సోయంబాబురావుల వైఖరి పట్ల లంబాడా సమాజం అప్రమంతంగా ఉండాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో లంబాడీల పై జరుగుతున్న అసత్య ప్రచారాన్ని మానుకోవాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నదని సూచించారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విషయం పై తమవైఖరి స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.సెప్టెంబర్ 19 ఇందిరాపార్క్ హైదరాబాద్ లో నిర్వహించే లంబాడీల ఆత్మ గౌరవ సభకు వేలాది మంది లంబాడీ బిడ్డలు పార్టీలకు అతీతంగా విద్యార్థులు,యువకులు,మేధావులు,ఉద్యోగాలు పాల్గొనాలని పిలుపు నివడం జరిగిందన్నారు.ఈకార్యక్రమంలో నియోజకవర్గం ఎల్ హెచ్ పిఎస్ ఉపా అధ్యక్షులు జగన్ నాయక్,ప్రధాన కార్యదర్శి రూప్ల నాయక్,ఎల్ హెచ్ పిఎస్ సీనియర్ నాయకులు కాట్రావత్ వీరేందర్ నాయక్,మూడావత్ శంకర్ నాయక్,ఎల్ హెచ్ పి ఎస్ ఉపా అధ్యక్షులు దేవుజ నాయక్,కిషన్ నాయక్, భాస్కర్ నాయక్,రాజు నాయక్,దశరథ్ నాయక్,చందర్ నాయక్,రవి నాయక్,తదితరులు పాల్గొన్నారు

## యుటిఎఫ్ గోకవరం మండల శాఖ ఆధ్వర్యంలో యాళ్ళ అబ్రహం పాల్ కు ఘన సన్మానం



గోకవరం నేటి శుభోదయ: ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ గోకవరం మండల శాఖ ఆధ్వర్యంలో ఈరోజు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపిక కాబడి డివిపిఆర్ఏ యూపీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాళ్ళ అబ్రహం పాల్ మరియు ఈ విద్యా సంవత్సరంలో రిటైర్ అయిన ఉపాధ్యాయులు ఎంఎస్ రత్నరాజు, జి రాంబాబు,డి సుబ్రహ్మణ్యం,జెస్సీ జానే మరియు ఆయా సంస్థల ద్వారా ఉపాధ్యాయ అవార్డుకు ఎంపిక కాబడిన ఉపాధ్యాయులు ఎం.సుధాలక్ష్మి,సిహెచ్.వి కృష్ణంరాజు,ఎన్ వెంకటేశ్వరరావు మరియు పెదిరెడ్ల రాజు అనువారికి స్థానిక సూర్య కళ్యాణ మండపంలో సన్మాన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఈ సంవత్సరం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపిక కాబడిన అబ్రహం పాల్ ను ఘనంగా సత్కరించిరి.ఈనాటి కార్యక్రమాన్ని నిర్వహించిన సీనియర్ ఉపాధ్యాయులు పి ఎస్ వి వి ఎస్ ఎస్ సాయిబాబా మాట్లాడుతూ ఏ సమాజమైనా అభివృద్ధి చెందడానికి విద్యయే ప్రధాన కారణమని అటువంటి ఉన్నత విద్యను అందించేటువంటి బాధ్యత కలిగినటువంటి ఉపాధ్యాయుడిగా పాల్ తన విధులను నిబద్ధతో నిర్వర్తించారని తెలిపిరి.ఈ సందర్భంగా యుటిఎఫ్ నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయులను బోధనకు మాత్రమే పరిమితం చేసేలా అధికారుల విధానాలు ఉండాలని సూచించిరి.ఈ కార్యక్రమంలో యు టి ఎఫ్ నాయకులు కే నాగభూషణం,ఆర్. హరనాథ్,పంతం త్రిమూర్తులు, సాయిబాబా, ప్రేమకుమార్,ఎస్. కుమార్,కే శ్రీనివాస్,బి అప్పారావు, రమేష్,సతీష్,పి.వి.ఎస్.ఎస్. డి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. మరియు ఈనాటి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ-శ్రీమతి సుంకరరమణ,సావిత్రమ్మ చారిటబుల్ ట్రస్ట్ నేతలు మరియు ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు,సొసైటీ చైర్మన్ గాజంగం సత్తిబాబు,సర్పంచ్ పులపర్తి బుజ్జి, గ్రామ పెద్దలు దాసరి తమ్మన్న దొర, మొదలైన వారు ఉత్తమ ఉపాధ్యాయులను అభినందించిరి.



# హాస్టల్ వర్కర్లకు జీతాలు చెల్లించాలి

### సమ్మెలో పాల్గొని మద్దతు తెలిపిన మాజీ ఎమ్మెల్యే జైపాల్

### ప్రభుత్వం వెంటనే మొండి బకాయిలను చెల్లించాలి

### లేనిపక్షంలో బిఆర్ఎస్ పార్టీ తరపున పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం



కల్వకుర్తి,సెప్టెంబర్ 18(నేటి శుభోదయ): నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణ కేంద్రంలో ఆశ్రమ పాఠశాల రెసిడెన్షియల్ పాఠశాలలో డైలీ వేజ్ వర్కర్స్ కు 10 నెలల నుండి జీతాలు లేక మరియు ఇతర సమస్యల పైన పట్టణ కేంద్రంలో గత 7 రోజుల నుంచి వెల్దండ,ఆమనగల్లు,మాడ్గుల, తలకొండపల్లి,కడ్తాల్ మండలాల్లో పని చేస్తున్నటువంటి వర్కర్స్ నిరవధికంగా సమ్మె చేస్తున్నారు.ఈ సమ్మెకు మద్దతుగా బీఆర్ఎస్ పార్టీ తరపున మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్ వర్కర్స్ చేస్తున్నటువంటి సమ్మెకు వెళ్ళి వారికి మద్దతుగా నిలిచారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ వాళ్ళ సమస్యలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం వారు మాట్లాడుతూ వివిధ హాస్టల్లో పనిచేస్తున్న వర్కర్స్ కు జీతాలు లేక చాలా ఇబ్బందికి గురవుతున్నారు.ఇంటి నుంచి ఉదయం 6 గంటలకు హాస్టల్ కి వెళ్తే తిరిగి రాత్రి 8 గంటలకు ఇంటికి వెళ్తారని అంత కష్టపడుతున్న వర్కర్స్ ను ప్రభుత్వం గుర్తించి వెంటనే వాళ్ళ సమస్యలను పరిష్కరించాలని లేని పక్షంలో వర్కర్స్ తో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపాలిటీ చైర్మన్లు ఎద్మ సత్యం,శ్రీశైలం,కాటన్ మిల్లు అధ్యక్షులు సూర్య ప్రకాష్,బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు విజయ్ గౌడ్,టౌన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,కడ్తాల్ మాజీ సర్పంచ్ ఎల్.ఎన్ రెడ్డి,జోగు వీరయ్య,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సేవ పక్షం కార్యక్రమం లో స్వచ్ఛభారత్

### రంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ సాంస్కృతిక శాఖ

### కో కన్వీనర్ కర్రెడ్ల నరేందర్ రెడ్డి

### షాద్నగర్ తాలూకా స్వచ్ఛభారత్ కన్వీనర్ పసుల నర్సింహా యాదవ్



(నేటి శుభోదయ ప్రతినిధి కేశంపేట్ సెప్టెంబర్ 18:): రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం కేశంపేట్ మండల కేంద్రంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో కర్రెడ్ల నరేందర్ రెడ్డి మాట్లాడుతూ:-నరేంద్ర మోడీ జన్మదినం పురస్కరించుకొని సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టాలని సంకల్పం వ్యక్తం చేశారు.ఆయన మాట్లాడుతూ,మొదటి రోజు రక్తదాన శిబిరం,రెండవ రోజు స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించాం.మన పరిసర ప్రాంతాలు చెత్తాచెదారంతో కలిసితమై అనారోగ్యాల పాలవుతున్నప్పటికీ మనం పట్టించుకోవడం లేదు.అందులో భాగంగానే స్వచ్ఛ గ్రామం నుండి స్వచ్ఛ దేశం వరకు ప్రయాణం సాగాలని కోరుకుంటున్నాను అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల స్థానిక సంస్థల కన్వీనర్ కంచుకోట మహేష్,మండల ప్రధాన కార్యదర్శి కల్వకోలు తిరుపతి,వీరేందర్ నాయక్,బాయి గడ్డ ఐలయ్య,పవన్ కుమార్ రెడ్డి,దాసరి మహేష్,జైపాల్ రెడ్డి,పాండురంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హ్యాపీ బర్త్ డే టు యూ సర్

### ఘనంగా ఏసిపి రెహమాన్ బర్త్ డే వేడుకలు

### శుభాకాంక్షలు తెలిపిన అర్పివి సంస్థ జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలి







ఖమ్మం, వైరా, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లాలోని వైరా డివిజన్ ఏసిపి రెహమాన్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం వైరాలో ఏసిపి రెహమాన్ బర్త్ డే వేడుకలు రాజ్యాంగ పరిరక్షణ వేదిక సంస్థ ఫౌండర్, జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలి ఆధ్వర్యంలో గురువారం వైరా ప్రాంతంలో కేక్ కట్ చేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా సయ్యద్ సాదిక్ అలి మాట్లాడుతూ ఏసిపి రెహమాన్ మరెన్నో జన్మదినిత్సవ వేడుకలు జరుపుకోవాలని, అల్లాహ్ ఆయనకు ఆయు ఆరోగ్యాలు, అష్టఐశ్వర్యాలు ప్రసాదించాలని ఆయన ఆకాంక్షించారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఆర్పీవి సంస్థ నేలకొండపల్లి మండల అధ్యక్షులు సుభాని, సంచార ముస్లిం మైనారిటీ సంఘం నేత సైదా ఖాన్, జర్నలిస్ట్ జానిపాషా తదితరులున్నారు.

# ముగిసిన అంగన్వాడీల శిక్షణ కార్యక్రమం.....

# ఎంపీడీవో ఆఫీసులో మూడు రోజులపాటు

# అంగన్వాడి టీచర్లకు శిక్షణ కార్యక్రమం...




తిరుమలాయపాలెం సెప్టెంబర్ 18 ( నేటి శుభోదయ): తిరుమలాయపాలెం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల అంగన్వాడి సెంటర్ల నుండి గత మూడు రోజులుగా ఎంపీడీవో ఆఫీసులో శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోసిషన్ బి పడాయిబి అనే కార్యక్రమం పై కేంద్ర ప్రభుత్వం



ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన కొత్త పథకాన్ని అంగన్వాడీ కేంద్రాల ద్వారా ఎంతో ప్రతిష్టాత్మకంగా గ్రామాలలో చేపట్టాలని నవ చేతన ఆదర్శ శీలం అనేవి కొత్త పథకాలను తీసుకొచ్చారు ఇందులో భాగంగా ఒకరోజు పోషణ గురించి రెండవ రోజున పిల్లలకు గ్రోతింగ్ ఏ విధమైన పోషక పదార్థాలు అందించాలి అనే విషయాల గురించి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ప్రస్తుతం అంగన్వాడి ద్వారా అందిస్తున్న పోషక విలువలతో కూడిన ఆహార పదార్థాలను ఇంకా మెరుగుపరిచి పిల్లలకు ఏ విధంగా గుర్తు వస్తుంది అనేది తెలుసుకునేలా అంగన్వాడి కేంద్రాల నుంచి సరఫరా చేయాలని తద్వారా అంగన్వాడీల కేంద్రాలకు పిల్లల సంఖ్య పెరగటం ప్రభుత్వ పథకాల పట్ల అవగాహన పెరిగి పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు అలవాటు చేస్తారని తెలియపరిచినారు ఈ కార్యక్రమంలో సి డిపిఓ కవిత, సూపర్వైజర్ సావిత్రి, చిన్న సావిత్రి లక్ష్మి, ఉమా, పుష్ప, యుడిసి రామారావు, మరియు మండలంలోని అన్ని అంగన్వాడీ సెంటర్ల ఉపాధ్యాయురాలు పాల్గొన్నారు.

# అసోసియేషన్ ముసుగులో రాజకీయాలు చేసే

## మణికొండ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్‌ను విమర్శించడం హాస్యాస్పదం



రాజేంద్రనగర్,సెప్టెంబర్18(నేటి శుభోదయ): కొన్ని రోజులకు క్రితం వెంకటేశ్వర కాలనీ అసోసియేషన్ మీటింగ్‌లో జరిగిన గొడవకు కాంగ్రెస్ పార్టీకి సంబంధం లేదు.దానికి మేము ఇప్పటికే సమాధానం ఇచ్చాం.అయినప్పటికీ బిఆర్ఎస్ పార్టీ నాయకులు పోలీసు కమిషనర్‌ని కలసి మా నాయకుడు కస్తూరి నరేందర్ పై ఆరోపణలు మోపుతున్నారు.బిఆర్ఎస్ నాయకుల చరిత్ర చూసుకుంటే-బిఆర్ఎస్ అధ్యక్షుడు ఒకప్పుడు ఆల్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు.ఇప్పటికీ పంచవటి కాలనీ అధ్యక్షుడే.ఆల్ కాలనీ అధ్యక్షుడిగా ఉన్నపుడు కూడా బిఆర్ఎస్ కండువాతో మీటింగ్‌లకు హాజరయ్యాడు.వెంకటేశ్వర కాలనీ అధ్యక్షుడని చెప్పుకునే ఉపేంద్రనాథ్ రెడ్డి-బిఆర్ఎస్ అధికార ప్రతినిధి,షేక్ అరీఫ్-సోషల్ మీడియా హెడ్.ప్రతి కాలనీలో ఏదో ఒక పదవిలో బిఆర్ఎస్ నాయకులే ఉన్నారు.అసలు కాలనీ అసోసియేషన్‌ల్లో రాజకీయ నాయకులు ఉండకూడదనే సాధారణ బుద్ధి కూడా లేకుండా అసోసియేషన్ పేరు మీద రాజకీయ పబ్బం గడుపుతున్నారు బిఆర్ఎస్ నాయకులు.ఇలాంటి అసోసియేషన్‌ల్లో ఉన్న బిఆర్ఎస్ నాయకులకే ఇంకో అసోసియేషన్ ఉంది.“సిటిజన్ కౌన్సిల్” అని.దాంట్లో కూడా వీళ్లే.కాలనీ అసోసియేషన్‌లో వీళ్లే,సిటిజన్ కౌన్సిల్‌లో వీళ్లే,బిఆర్ఎస్ నాయకులుగా కూడా వీళ్లే.ఇన్ని సంస్థల్లో వీళ్లు కొనసాగడానికి కారణం ఏమిటని ప్రజలు చర్చించుకుంటున్నారు.ఎలాంటి చెడు ఆలోచనలూ లేకపోతే ఇన్ని సంస్థలు ఎందుకు? ఒక్కొక్క దగ్గర ఒక్కొక్క పేరుతో వీళ్లు చేసేది ఏమిటి? అసలు వెంకటేశ్వర కాలనీలో ఏమి జరుగుతోంది? అన్నీ వీళ్ల ఆధీనంలో ఉండాలి అని వారు చేసిన పనులకి కాలనీలో ఇంకో అసోసియేషన్ ఏర్పడింది.దానికి కాంగ్రెస్ పార్టీకి సంబంధం లేదు.దాంట్లో కాంగ్రెస్ పార్టీ సభ్యులు ఎవరూ లేరు.ప్రస్తుతం ఆల్ కాలనీ అధ్యక్షుడిగా ఉన్న వంశీని కూడా ఈ వ్యవహారంలో లాగుతున్నారు.అతను మా మిత్రుడు కావొచ్చు,కానీ పార్టీకి సంబంధం లేదు.మా పార్టీ కార్యక్రమాల్లో మేము పిలవము.వారి అసోసియేషన్ మీటింగ్‌లతో కూడా మాకు సంబంధం లేదు.ఒక దొంగ కోర్టుకి వెళ్ళి “నేను దొంగతనం చేయలేదు,ఇల్లు తానే తెరిచి పెట్టుకుంది” అన్నాడు.ఇదేలా? ప్రతిపక్షం చేసిన తప్పు పట్టుబడితే తామేం చేయలేదు,పరిస్థితులే చేశాయి అంటారు.ఒక కాలనీ సభ్యుడిపై నిర్దాక్షిణ్యంగా దాడి చేసే స్థాయికి దిగజారిన బిఆర్ఎస్ నాయకులు,ఆ దాడికి ప్రేరేపించిన అందరిపై కేసులు వేసి, చట్టబద్ధమైన చర్యలు తీసుకోవాలని మేము కోరుతున్నాం అనిఅన్నారు.బిఆర్ఎస్ చరిత్ర అవినీతి మయం అని హేదేవ చేశారు.అందుకే తమ చేసిన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి మా మీద నిందలు వేస్తున్నారు.బిఆర్ఎస్ పార్టీకి మణికొండ మున్సిపాలిటీలో మొదటి నుండి ఆధరాణ లేదు అని తెలిపారు.ఉన్న కొంతమంది ముఖ్య నాయకులు కాంగ్రెస్‌లో చేరడంతో బిఆర్ఎస్ కి పుట్టగతులు కూడా లేవు అన్నారు.బిఆర్ఎస్ మంచి ఊపులో ఉన్నపుడు మూడో స్థానంలో ఉన్నవారు ఇప్పుడు పూర్తిగా కనుమరుగైపోయారు.ఉన్న కొంతమంది “కొత్త బిచ్చగాడు పొద్దెరుగాడు” అన్నట్లు వ్యవహరిస్తున్నారు.ఉనికి కోసం వ్యక్తులపై దాడి చేసే నీచ స్థితిలో ఉన్న బిఆర్ఎస్ నాయకులు ఇకపై అయినా బుద్ధి మార్చుకుంటే మంచిది.ఇంకోసారి కస్తూరి నరేందర్ పై లేని పోని ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదు.పది సంవత్సరాలు అధికారంలో ఉన్నా చేసినది ఏమీలేదు.ఇప్పుడు వచ్చి అంతా మేమే అన్నట్లుగా మాట్లాడుతున్నారు.కాలనీ వాసులపై ఇంకోసారి ఇలాంటి దాడులకు పాల్పడితే సహించేది లేదు.

వెంకటేశ్వర కాలనీలో రోడ్లు వేయకుండా ఆపింది బిఆర్ఎస్ పార్టీ నాయకులు బిల్డర్ల దగ్గర వసూలు తప్ప ఇంకేమీ తెలియని చరిత్ర మీదే అన్నారు.డెవలప్‌మెంట్ పనులు ఆపిన చరిత్ర ఉన్న ఏకైక పార్టీగా మిగిలిపోయారు.మణికొండ మున్సిపాలిటీ చరిత్రలో మొదటిసారి కాలనీ వాసులపై దాడి జరిగింది.అది కూడా బిఆర్ఎస్ నాయకుల ఆదేశాల ప్రకారమే జరిగిందని తెలిపారు.మీ చరిత్ర మొత్తం ప్రజలకు తెలిసిందే అన్నారు.ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపల్ అధ్యక్షుడు జితేందర్,యూత్ అధ్యక్షుడు కస్తూరి సతీష్,మాజీ కౌన్సిలర్లు లక్ష్మీ నారాయణ,పురుషోత్తం మాజీ కో ఆప్షన్ తాజ్ భాయ్ సీనియర్ నాయకులు యాలాల నరేష్,ముత్యాల్,మాజీ ఎంపీటీసీ రాజు,శ్రీనివాస్ రెడ్డి,మల్లేష్,పృథ్వీ రాజ్,పార్టీ ప్రధాన కార్యదర్శి అఖిల్,యూత్ కాంగ్రెస్ సభ్యులు కస్తూరి శ్రవణ్,కస్తూరి పవన్,పవన్,కిరణ్,మహిళ డాక్టర్ ప్రభావతి,సావిత్రి మైనారిటీ నాయకులు అహ్మద్,జలాలుద్దీన్,సాబెర్, మజీద్ పటేల్,మీర్ అలీ,అబ్దుల్ రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విత్తనాలతో అధిక దిగుబడులు



తల్లాడ, నేటి శుభోదయ ::: నాణ్యమైన విత్తనాలతో అధిక దిగుబడులు సాధించవచ్చని వ్యవసాయ కళాశాల,అశ్వారావుపేట అసోసియేట్ డీన్,డా.జె. హేమంత కుమార్, డా.కె.రవి కుమార్,డా.శిరీష లు సూచించారు.ఇటీవల ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం యూనివర్సిటీ ద్వారా పంపిణీ చేసిన డబ్ల్యూ జిఎల్ 44, సిద్ధి వరినీ క్షేత్ర సందర్శనను గురువారం వ్యవసాయ అధికారి తాజుద్దీన్,ఎఈవో త్రివేణి లతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు అధిక దిగుబడుల కోసం మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలి అని, శాస్త్రవేత్తల సిఫార్సు మేరకు నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకోవాలని తద్వారా తక్కువ పెట్టుబడి తో అధిక దిగుబడులు సాధ్యం అవుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమంలో వరిలో ఆశిస్తున్న బాక్టీరియా ఆకు ఎండు తెగులు నివారణ కోసం ప్లాంటోమైసిన్ 40 గ్రాములు ఎకరానికి పిచికారి చేయాలని, తాత్కాలికంగా నత్రజని సంబంధిత ఎరువులు వేయడం ఆపాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతులు కళ్యాణపు వెంకటేశ్వర్లు,షేక్ మైనుద్దీన్ పాల్గొన్నారు.

# సిద్దాపూర్ గ్రామంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం

# బీజేపీ నేతల ఆధ్వర్యంలో శుభ్రత చర్యలు

### వెంకటేష్ గుప్తా, మహేందర్ రెడ్డి నేతృత్వంలో స్వచ్ఛ భారత్ సేవా కార్యక్రమం



(నేటి శుభోదయ ప్రతినిధి కొత్తూర్ సెప్టెంబర్ 18:): రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలంలో సేవా పక్వాడ్‌లో భాగంగా స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమం కొత్తూరు మండల ఇంచార్జ్ కక్కునూరి వెంకటేష్ గుప్తా,మండల అధ్యక్షులు అత్తాపూర్ మహేందర్



రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది.సిద్దాపూర్ గ్రామంలో చౌరస్తా,దేవాలయాలు,పాఠశాల ప్రాంగణాల్లో శుభ్రతా కార్యక్రమాలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య,పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి,జిల్లా కో-కన్వీనర్ పసుపుల ప్రశాంత్,జిల్లా కౌన్సిల్ మెంబర్ కురుమయ్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా స్వచ్ఛ భారత్ కార్యక్రమాలు భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించడమే లక్ష్యమని అన్నారు.శుభ్రతలోనే భక్తి ఉందని గుర్తు చేస్తూ ప్రతి పౌరుడు వ్యక్తిగత బాధ్యతతో స్వచ్ఛత పట్ల కట్టుబడి ఉండాలని,గ్రామాలు పట్టణాలు పరిశుభ్రంగా ఉంటే ప్రజలకు రోగాలు దూరమవుతాయని,ఆరోగ్యకరమైన జీవనం సాధ్యమవుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హరికృష్ణాచారి,గన్నోజు శ్రీధర్ ఆచారి,బైరమోని నరసింహ,జి.కొండల చారి,శివ నాయక్, గుండె మోని మల్లేష్,హనుమంత్,వంశి చారి,జైపాల్,శ్రీకాంత్,అనిల్,వినోద్,ప్రమోద్,రమేష్, మహేష్, తేజ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు వరం సీఎంఆర్ఎఫ్

### కేశంపేట మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రాణి



కేశంపేట ప్రతినిధి (నేటి శుభోదయ): ముఖ్యమంత్రి సహాయ నిధి( సీఎంఆర్ఎఫ్ ) పేదలకు వరం లాంటిదని కేశంపేట మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు గుండె రాణి అన్నారు. మండల పరిధిలోని పాపిరెడ్డి కూడా గ్రామానికి చెందిన అబ్బి మణమ్మ రూ. 50,000/-, అబ్రహం రూ. 24,000/- లకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల ను గురువారం బాధ్యత కుటుంబ సభ్యులకు అందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షాన ఉంటుందని తెలిపారు. పేదలు అనారోగ్యానికి గురైనప్పుడు సీఎంఆర్ ద్వారా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తోడ్పాటున అందిస్తున్నారని తెలిపారు. సీఎంఆర్ఎఫ్ చెక్కును మంజూరు చేయించినందుకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్కు కృతజ్ఞతలు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చేవెళ్ల నర్సింలు, మాజీ ఉపసర్పంచ్ అబ్బి సుందరయ్య, శేఖర్, శంకర్, ఆంజనేయులు, బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతానికి కృషి చేస్తాం - వీరేందర్ గౌడ్

### మండల అధ్యక్షుడు టీ.యాదిష్ ఆధ్వర్యంలో వీరేందర్ గౌడ్ సన్మాన కార్యక్రమం



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 18:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో.. బిజెపి మండల అధ్యక్షులు యాదేశ్ మాట్లాడుతూ...బిజెపి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నూతనంగా నియమితులైన తుళ్ళ వీరేందర్ గౌడ్ ని బిజెపి మండల అధ్యక్షులు టీ.యాదిష్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు అయిల్లా యాదయ్య గౌడ్,దేశ్య నాయక్,ఉపేందర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు టీ.యాదిష్ మాట్లాడుతూ:-వీరేందర్ గౌడ్ పార్టీకి అందిస్తున్న విశేష సేవలు ప్రశంసనీయమైనవి.రాష్ట్రంలో బిజెపి బలోపేతానికి ఆయన నాయకత్వం దిశా నిర్దేశం చేస్తుంది.భవిష్యత్తులో తెలంగాణ రాజకీయాల్లో బిజెపి మరింత బలంగా ఎదగడానికి ఆయన కృషి చేస్తారు అని పేర్కొన్నారు.జిల్లా నాయకులు కూడా మాట్లాడుతూ వీరేందర్ గౌడ్ నియామకం ప్రతి కార్యకర్తలో ఉత్సాహాన్ని నింపింది.ఆయన మార్గదర్శకత్వంలో పార్టీని ప్రతి గ్రామానికి,ప్రతి కుటుంబానికి తీసుకువెళ్లడానికి కృషి చేస్తాం అని తెలిపారు.తుళ్ళ వీరేందర్ గౌడ్ తనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలుపుతూ కార్యకర్తల సహకారంతోనే పార్టీ విజయాలు సాధ్యమవుతాయి.ప్రజా సమస్యల పరిష్కారమే మా లక్ష్యం అని అన్నారు.ఈ సన్మాన కార్యక్రమంలో స్థానిక నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఉత్సాహాన్ని ప్రదర్శించారు

# విద్యార్థులను తీర్చిదిద్దడంలో దిట్ట

### పదవి విరమణ చేయడం బాధాకరం

### పులిగడ్డ సర్పంచ్ దాసరి విజయకుమార్



అవనిగడ్డ, సెప్టెంబర్ 18 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): గురుకుల పాఠశాల విద్యార్థులను తీర్చిదిద్దాడంలో ప్రిన్సిపల్ కుమార్ సఫలీకృతులు అయ్యారని పులిగడ్డ సర్పంచ్ దాసరి విజయకుమార్ కొనియాడారు. గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ఎస్టిపి కుమార్ పదవి విరమణ సందర్భంగా జరిగిన వీడుకొలు సభలో సర్పంచి దాసరి విజయ్ కుమార్ మాట్లాడుతూ ఎస్టిపి కుమార్ స్కూల్ కి వచ్చినప్పటినుండి గురుకుల పాఠశాలను తీర్చిదిద్దడంలో అలాగే పిల్లలకు క్రమశిక్షణ చదువు పట్ల శ్రద్ధ కలిగించి వాళ్లకు మోటివేషన్ చేసి భవిష్యత్తులో మంచి విద్యార్థులుగా తీర్చిదిద్దే విధంగా తయారు చేయడంలో కీలక పాత్ర పోషించిన ఎస్టిపి కుమార్ పదవి విరమణ చేయడం బాధాకరమైనా ఉద్యోగులకు తప్పదన్నారు. మిగిలిన జీవితాన్ని తమ కుటుంబం సభ్యులతో గడపాలని వారి కుటుంబానికి మంచి ఆయురారోగ్యాలు దేవుడు ప్రసాదించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ జూనియర్ అసిస్టెంట్ రాంప్రసాద్ ,పంచాయతీ సిబ్బంది కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ మోడల్ ఇల్లు పరిశీలన



ఆమనగల్లు,సెప్టెంబర్ 18(నేటి శుభోదయ): ఆమనగల్లు పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో నిర్మించిన ఇందిరమ్మ మోడల్ ఇంటిని గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిశీలించారు.ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కోసం నమూనాగా మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఇందిరమ్మ ఇంటిని నిర్మించారు.నిర్మాణం పూర్తయిన ఇందిరమ్మ ఇల్లును మాజీ జెడ్పిటిసి సభ్యుడు శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి,మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు,మాజీ వైస్ ఎంపీపీ నిట్టె నారాయణ,చేనేత సంఘ మాజీ అధ్యక్షుడు గాజుల శ్రీనులు పరిశీలించారు.ప్రభుత్వం సూచించిన మార్గదర్శకాల మేరకు ఇందిరమ్మ ఇళ్ళను నిర్మించుకోవాలని కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులను కోరారు.

## 'జిల్లాలో 10,635 సంఘాలకు రూ. 636.97 కోట్ల డిజిటల్ సూక్ష్మ రుణ ప్రణాళిక,'

### డి.ఆర్.డి.ఏ. పిడి ఎన్.వి.వి.ఎస్ మూర్తి




రాజమహేంద్రవరం, నేటి శుభోదయ ప్రతినిధి ( ఏ.కె.): తూర్పుగోదావరి జిల్లాలో 2025-26 సంవత్సరానికి గాను 10,635 సంఘాలకు ?636.97 కోట్ల డిజిటల్ సూక్ష్మ రుణ పథకం రుణాలు మంజూరు కై ప్రణాళిక సిద్ధం చేసినట్లు డీఆర్డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఎం.వి.వి.ఎస్. మూర్తి తెలిపారు. స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో డిజిటల్ సూక్ష్మ రుణ ప్రణాళిక పై బ్యాంకర్స్ తో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.



ఈ సందర్భంగా డి ఆర్ డి ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎన్ వి వి ఎస్ మూర్తి మాట్లాడుతూ, జిల్లాలో ప్రస్తుత 2025-26 ఆర్థిక సంవత్సరం లో 7586 స్వయం సహాయక సంఘాలకు ?507.54 కోట్ల రుణాలు బ్యాంకుల ద్వారా మంజూరు చేయడం జరిగినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రతి స్వయం సహాయక సంఘం నుండి ఇద్దరు మహిళా సభ్యులు పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి , అందుకు అనుసరించి అవకాశం కల్పించే విధంగా రుణ సదుపాయాలు ఏర్పాటు చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని మహిళల ఆర్థిక సాధికారికతను పెంపొందించడమే లక్ష్యంగా రూపొందించిందన్నారు. స్వయం ఉపాధి పథకాల ద్వారా మహిళలు తమ స్వంత వ్యాపారాలు, చిన్న పరిశ్రమలు ప్రారంభించి, స్థిరమైన ఆదాయ సాధన ద్వారా కుటుంబాల జీవనోపాధిని మెరుగుపరచవచ్చు అని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం మహిళలకు ఆర్థిక అవకాశాలు, సామర్థ్యాభివృద్ధి మార్గాలను అందిస్తూ, సమాన అవకాశాల కల్పనలో విశేషంగా కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు పీడీ వై. సత్యం నాయుడు, బ్యాంక్ ఆఫ్ బరోడా డిప్యూటీ రీజినల్ మేనేజర్ ఏ.వి. భాస్కరం, ఎల్.డి.ఎం కార్యాలయం సహాయ లీడ్ బ్యాంక్ మేనేజర్ జి. శ్రీధర్, యూబీఐ మేనేజర్ బీ. చిట్టిబాబు, డిపిఎంలు వై. జనార్ధన రావు, వి. హేమంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మధ్యలో ఆగిపోయిన బడంగ్పేట్ ప్రభుత్వ పాఠశాల భవనం పూర్తి చేయండి

### కాంగ్రెస్ ప్రభుత్వం పై మండిపడ్డ బిజెపి నాయకులు రామకృష్ణారెడ్డి




( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 18:) :రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి నేత రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.... - భారతీయ జనతా పార్టీ రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఓపెన్ సవాల్ విసిరారు!బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో నరేంద్ర మోడీ జన్మదిన



ఎంతో అంగరంగ వైభవంగా జరుగుతుంటే కడుపు మంటతో కాంగ్రెస్ నాయకులు కార్యక్రమాలు దేశం నరేంద్ర మోడీ నాయకత్వంలో వేగంగా అభివృద్ధి దిశగా దూసుకెళ్తుంటే -కాంగ్రెస్ కార్యకర్తలకు మాత్రం కడుపుమంట! ప్రజల సమస్యలు మరిచి, ఏదో ఒక సాకు పెట్టి నిన్న చేసిన నిరసన అసలు హడావుడి - నటన - ఫేక్ షో తప్ప మరేమీ కాదు.కాంగ్రెస్ కార్యకర్తలకు స్పష్టంగా చెబుతున్నాను: మీకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే మధ్యలో ఆగిపోయిన బడంగ్పేట్ ప్రభుత్వ పాఠశాల భవనం పూర్తి చేయించండి. కలుషితమైన పాఠశాల అండర్గ్రౌండ్ నీటి సమస్యను పరిష్కరించండి.సుల్తాన్పూర్ గ్రామంలో




హిందువుల ఇళ్ల మధ్య నడుస్తున్న మదర్సా గురించి మాట్లాడే దమ్ము ఉందా? ఆరు సంవత్సరాలుగా బస్సు రాని సుల్తాన్పూర్ గ్రామానికి బస్సు రాలేదు ఒక్కసారైనా ఆలోచించారా . బాలాపూర్ మండలంలో ప్రభుత్వ స్థలాలు కబ్జా చేసి, గుడి భూముల్లో కాంగ్రెస్ కార్యాలయాలు పెట్టుకున్న కాంగ్రెస్ పెద్ద నాయకులు అనేక కాలనీల్లో డ్రైనేజీ సమస్యలు, మంచినీటి కష్టాలు, రోడ్ల దయనీయ పరిస్థితి - ఇవి చూసే శక్తి లేదా?వీటిపై మీరు ఎప్పుడైనా గొంతు విప్పారా?లేదు.మీకు ప్రజలంటే పట్టింపు లేదు. సమస్యలంటే ఆరాటం లేదు.మీకు తెలిసింది ఒక్కటే - ఫోటో ఫోజులు, నకిలీ నిరసనలు, మోడీ అభివృద్ధి చూసి కడుపుమంటతో చేసే హడావుడి!

## వినాయక్ నగర్ లో అభివృద్ధి పనుల్లో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను పరిశీలన

### కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి.





రాజేంద్రనగర్,సెప్టెంబర్18(నేటి శుభోదయ): మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని వినాయక్ నగర్ లో అభివృద్ధి పనుల్లో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి,సర్కిల్ అధికారులు,స్థానిక నాయకులతో కలిసి పర్యవేక్షించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో ఎక్కడ కూడా ఎలాంటి నాణ్యత లోపాలు లేకుండా నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సకాలంలో నిర్ణీత సమయంలో అభివృద్ధి పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు.ప్రజా సమస్యలను దశల వారీగా పరిష్కరించడానికి ఎల్లప్పుడూ కృషి చేయడం



జరుగుతుందన్నారు.ప్రజా సమస్యల శాశ్వత పరిష్కారమే ధ్యేయంగా అహర్నిశలు కృషి చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఏఈ నరసింహమూర్తి,వర్క్ ఇన్స్పెక్టర్ రాహుల్,డివిజన్1 అధ్యక్షులు పాండు యాదవ్,శశిధర్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి,రావుల భాస్కర్,శ్రీకాంత్ రెడ్డి,అనిల్ ముదిరాజ్ సాయి,ప్రభాకర్,మన్మోహన్ రెడ్డి,శ్రీకాంత్ ముదిరాజ్,స్థానిక బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్ 8 వేల కోట్లు వెంటనే విడుదల చేయాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు - పోనుకుల సుధాకర్




నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: :నేడు నేలకొండపల్లి మండల కేంద్రంలో జరిగే ఎస్ఎఫ్ఐ పాలేరు డివిజన్ 18వ మహాసభలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పోనుకుల సుధాకర్ పిలుపునిచ్చారు. గురువారం ఎస్ఎఫ్ఐ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో నేలకొండపల్లి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి నేత్రకంటి హరీష్ అధ్యక్షతన జరిగిన ర్యాలీలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పోనుకుల సుధాకర్, పాలేరు డివిజన్ అధ్యక్షుడు గాదె వరుణ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగం సమస్యల పట్ల తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల నానాటికి విద్యారంగా ప్రమాణాలు దిగజారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలు, హాస్టల్లో విద్యార్థులు సమస్యల ఊబిలో కూరుకుపోయారని, ప్రభుత్వం విద్యారంగం సమస్యలపై తక్షణమే దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు కావస్తున్న నేటికీ విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం ప్రభుత్వ అసమర్ధతకు అద్దం పడుతుందని మండిపడ్డారు. తక్షణమే విద్యారంగ సమస్యల పరిష్కారానికి విద్యాశాఖ మంత్రిని నియమించాలని, పెండింగ్లో ఉన్న 8వేల కోట్ల స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకపోవడంతో ఇంజనీరింగ్, డిగ్రీ ఫార్మసీ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగంపై సవతి తల్లి ప్రేమను చూపిస్తుందన్నారు. ప్రతి హాస్టల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, ప్రతి తరగతి గదికి ఉపాధ్యాయులను నియమించాలని, గత 8 నెలలుగా పెండింగ్లో ఉన్న మేస్ కాస్మెటిక్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, ప్రతి హాస్టలో స్కావెంజర్స్ నియమించాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించకపోతే ఎస్ఎఫ్ఐ విద్యార్థి ఉద్యమాన్ని బలోపేతం చేస్తూ ర్యాలీలు నిరసన కార్యక్రమాలు ఉధృతం చేస్తామన్నారు. విద్యారంగ సమస్యల పట్ల ప్రభుత్వం స్పందించుకుంటే రానున్న స్థానిక ఎన్నికల్లో ఓటమి తప్పదని హెచ్చరించారు. నేడు స్థానిక వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో జరిగే ఎస్ఎఫ్ఐ పాలేరు డివిజన్ మహాసభకు విద్యార్థులు, ఉపాధ్యాయులు, మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు శీలం ఉమేష్, బోడ వెంకట్, ఎస్ఎఫ్ఐ నాయకులు మర్రి సాయి, ప్రవీణు, రాము పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళు లాంటివి

### అబద్దాలకు అంబాసిడర్లుగా బిఆర్ఎస్

### బిఆర్ఎస్ బిజెపి కుమ్మక్కై కుట్రపూరిత రాజకీయాలు

### రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖామాత్యులు దనసరి సీతక్క



వైరా, నేటి శుభోదయ ::: కాంగ్రెస్ పార్టీ అంటేనే సంక్షేమం బి ఆర్ఎస్ పార్టీ అంటే డ్రామా పార్టీ అని ధనసరి సీతక్క విమర్శించారు



సోషల్ మీడియా వేదికగా అబద్దాలను దేశమంతా ప్రచారం చేయడానికి బి ఆర్ఎస్ నేతలు అంబాసిడర్ గా పనిచేస్తున్నారని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసర సీతక్క విమర్శించారు గురువారం సత్తుపల్లి నుంచి హైదరాబాద్ వెళుతున్న మార్గం మధ్యలో వైరాలోని కాంగ్రెస్ నాయకుడు చెరుకూరి కిరణ్ ఇంట్లో నిర్వహించిన తేనేటి విందుకు హాజరయ్యారు .ఈ సందర్భంగాసందర్భంగా విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై సోషల్ మీడియా యూట్యూబ్ బి ఆర్ఎస్ నేతలు వాడుకొని బట్ట కాల్చి వేస్తున్నారని అన్నారు. అధికారంలో ఉన్న పదేళ్లు ప్రజా సంక్షేమాన్ని మరచి కుటుంబ దోపిడీకి పాల్పడిందని పరోక్ష వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో నిర్మాణాత్మకమైన ప్రతిపక్షంగా బి ఆర్ ఎస్ నేతలు వ్యవహరించటం లేదని ధ్వజమెత్తారు. సోషల్ మీడియాలో అవాస్తవాలు మాట్లాడుతూ ఇష్టానుసారంగా బి ఆర్ఎస్ నేతలు విమర్శలు చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని పేర్కొన్నారు. పదేళ్ల హయంలో పేద ప్రజల ఆత్మగౌరవమైన రేషన్ కార్డును ఒక్కరు కూడా ఇవ్వని వాళ్ళు యూరియాను అడ్డుపెట్టుకొని డ్రామాలు చేస్తున్నారని ఆరోపించారు రాష్ట్రాన్ని కి యూరియా కేటాయింపులు కేంద్రం నుంచి రావాల్సింది అనే విషయం ప్రజలందరికీ తెలుసు అని చెప్పారు కేంద్రాల్లో బిజెపి రాష్ట్రంలో బిఆర్ఎస్ కుమ్మక్కై కావాలనే యూరియా కొరత సృష్టిస్తున్నాయని ఆరోపించారు యూరియా కొరత అంశాన్ని కాంగ్రెస్ పార్టీపై నెపం మోపి రైతుల్లో ప్రజల వ్యతిరేకత తీసుకురావాలని బిజెపి బిఆర్ఎస్ కుట్రపూరిత రాజకీయాలు చేస్తున్నాయని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళు లాంటివని స్పష్టం చేశారు కాంగ్రెస్పై సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేసి కేటీఆర్ ఆయన కుటుంబ సభ్యులు బి ఆర్ఎస్ నేతలు వికటానందం పొందుతున్నారని విమర్శించారు. అధికారం పోయిందని బి ఆర్ఎస్ ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి రెండు బిల్లులు ఇప్పటికీ పంపామన్నారు. ఈ బిల్లులపై కేంద్ర ప్రభుత్వానికి ఇప్పటివరకు ఉలుకు పలుకు లేదని విమర్శించారు కేంద్ర ప్రభుత్వం ఒత్తిడి పెంచేందుకు కొత్త సమయాన్ని తీసుకున్నామని పేర్కొన్నారు. కేంద్రానికి పంపిన బిల్లులపై క్లారిటీ వచ్చిన తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలకు ముందుకెళతామని



వివరించారు బి ఆర్ ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రాన్ని అప్పులు రాష్ట్రంగా మార్చిందని 10 ఏళ్లలో రాష్ట్రం ఇవాళ దీయించిందని అన్నారు రాష్ట్రంలో ఉన్న అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు మహిళకు సంక్షేమ పథకాలు అందిస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఉల్లాస్ లక్ష్యం నెరవేర్చాలి



నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: నిరక్షరాస్యులైన వయోజనులందరినీ అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వాలు చేపట్టిన ఉల్లాస్ లక్ష్యం ను నెరవేర్చాలని మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు సూచించారు. ఉల్లాస్ కేంద్రాలకు గురువారం పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...15 ఏళ్ల కు పైబడిన నిరక్షరాస్యులను గుర్తించాలని సూచించారు. తొలి విడతలో మహిళలకు ప్రాధాన్యం కల్పించాలని సూచించారు. స్వశక్తి సంఘాల మహిళలు, ఉపాధి హామీ పథకం కూలీలు, ఐసీడీఎస్ లబ్ధిదారులలో నిరక్షరాస్యుల గుర్తించాలని సూచించారు. రాయటం, చదవటం, చిన్న లెక్కలు చేయటం నేర్పించాలని అన్నారు. చదువు ద్వారా ఎలాంటి మోసాలకు గురి కాకుండా ఉంటారని అన్నారు. ఉల్లాస్ కార్యక్రమంలో వాలంటీర్లు కు ఇప్పటికే శిక్షణను అందించినట్లు తెలిపారు. మండలం నూరు శాతం అక్షరాస్యత మండలం గా జిల్లాలో ఆదర్శంగా ఉండేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీ ప్రసాద్, వెంకటేశ్వర్లు, పుష్కర్, గ్రామదీపికల సంఘం ప్రతినిధి రాజపుత్ర పార్వతీబాయి తదితరులు పాల్గొన్నారు.

## పి.ఎ.సి.ఎస్ మహేశ్వరం అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించిన జయమ్మకు డైరెక్టర్ నాగుల సత్యనారాయణ సన్మానం



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 18:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో...పి.ఎ.సి.ఎస్ మహేశ్వరం నూతన అధ్యక్షురాలిగా ఎన్నికైన చెన్నరెడ్డి జయమ్మ ని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పి.ఎ.సి.ఎస్ డైరెక్టర్ నాగుల సత్యనారాయణ పాల్గొని,అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించిన జయమ్మ కి శుభాకాంక్షలు తెలిపారు.రైతుల అభ్యున్నతికి,అవసరమైన యూరియా సరఫరా మరియు ఋణాల మంజూరులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా కృషి చేస్తామని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు.అదనంగా,గ్రామీణ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు సమయానుసారంగా చర్యలు తీసుకుంటామని,పి.ఎ.సి.ఎస్ ద్వారా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని నాగుల సత్యనారాయణ పేర్కొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలు పేదలకు ఎంతో మేలు

### మాజీ కౌన్సిలర్ దారెల్లి పవిత్ర



వైరా, నేటి శుభోదయ ::: ఉచిత వైద్య శిబిరాలతో పేదలకు ఎంతో మేలు జరుగుతుందని మాజీ కౌన్సిలర్ దారెల్లి పవిత్ర అన్నారు.గురువారం స్థానిక మున్సిపాలిటీ పరిధిలో గల 11వ వార్డు నందు ప్రాథమిక పాఠశాలలో గ్రేస్ జనరల్ మల్టీ స్పెషాలిటీ తనికెళ్ళ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదల ఎక్కువగా నివసించే ప్రాంతాలలో నిర్వహిస్తున్న వైద్య శిబిరాలను ప్రజల సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ శిబిరంలో సుమారు నూట 130 మందికి ఉచితంగా పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపర్వైజర్ రంజిత్ హాస్పటల్ సిబ్బంది స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## వ్యాపార సముదాయాల నిర్వాహకులు ఎవరైనా రోడ్లపై చెత్త వేస్తే కఠినంగా శిక్షించి భారీ మొత్తంలో జరిమానా

### సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సురేందర్ రెడ్డి.



రాజేంద్రనగర్,సెప్టెంబర్18(నేటి శుభోదయ): చిరు వ్యాపారులు గృహ సముదాయాల నిర్వాహకులు ఎవరైనా రోడ్లపై చెత్త వేస్తే కఠినంగా శిక్షించి భారీ మొత్తంలో జరిమానా విధించడం జరుగుతుందని రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సురేందర్ రెడ్డి తెలిపారు.గురువారంరాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలో డీసీ పరిధిలో ఎంఈపిఎంఎ ఆధ్వర్యంలో వీధి వ్యాపారుల భద్రత,పరిశుభ్రతపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యాపారులకు ఎఫ్ఎస్ఎస్ ఏఐ అప్లికేషన్ నమోదు,ఆహార భద్రతా ప్రమాణాలు,వ్యక్తిగత పరిశుభ్రతపై మార్గదర్శకాలు సూచించడం జరిగిందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ సర్కిల్ డీపీఓ స్వాతి,లక్ష్మణ్,విజయ్,విజయేందర్,ఉపేందర్,రేణుక పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఐశ్వర్య,సేఫ్టీ ట్రైనర్గా,వ్యాపారులకు పరిశుభ్రతా పద్ధతులపై శిక్షణ ఇచ్చారు.



## పెద్దినేని ఆశయ సాధనకు ఉద్యమించాలి సిపిఐ(ఎం)

### పగిడికత్తుల నాగేశ్వరరావు



నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు అమరజీవి పెద్దినేని సత్యం ఆశయ సాధనకు ప్రతి కార్యకర్త ప్రజా సమస్యలపై ఉద్యమించాలని సిపిఐ(ఎం) పాలేరు డివిజన్ నాయకులు పగిడికత్తుల నాగేశ్వరావు పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని మోటాపురం గ్రామంలో పెద్దినేని సత్యం 13వ వర్ధంతిని పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత ఆయన స్థూపం వద్ద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ మండల కమిటీ సభ్యులు ఇంటూరి అశోక్ అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ పెద్దినేని సత్యం గ్రామంలో రైతులు, వ్యవసాయ కూలీలు, ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై ఉద్యమించారన్నారు. ఎర్రజెండా పట్ల అత్యంత విశ్వాసం నిబద్ధతతో పనిచేస్తూ పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేశారని కొనియాడారు. మూడు పర్యాయాలుగా సొసైటీ అధ్యక్షులుగా పనిచేస్తూ గ్రామంలో అన్నదాతలకు, వ్యవసాయ కార్మికులకు అండగా ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేశారన్నారు. గ్రామంలో భాగం వీరయ్య, ఇంటూరి రంగయ్య, చావా పట్టయ్య, భాగం నారాయణ స్ఫూర్తితో గ్రామంలో సిపిఎం పార్టీ విస్తరణ కోసం విశేషంగా కృషి చేశారన్నారు. అమరవీరులు చూపిన మార్గంలో పయనిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి, పార్టీ అభివృద్ధికి కృషి చేయడమే పెద్దినేని సత్యంకి ఇచ్చే ఘనమైన నివాళి అన్నారు. కమ్యూనిస్టుల త్యాగాలతో పోరాడి సాధించుకున్న తెలంగాణ సాయుధ పోరాట వారసత్వాన్ని నేటి పాలకవర్గాలు మసిపూసి మారెడు కాయ చేస్తున్నారన్నారు. సాయుధ రైతాంగ పోరాటానికి మతం రంగు పులుముతూ హిందువుల ముస్లింల కొట్లాటగా చిత్రీకరించడం ప్రజలను తప్పుదోవ పట్టించడమే అన్నారు. నాటి నైజాం దొరల దోపిడీకి, జమీందారులు, భూస్వాములు, పెత్తందారుల వెట్టిచాకిరి వ్యతిరేకంగా భూమి కోసం భుక్తి కోసం, పేద ప్రజల విముక్తి కోసం ఎర్రజెండా నేతృత్వంలో సాయుధ రైతాంగ పోరాటాన్ని సాగించి గ్రామ స్వరాజ్యాలను స్థాపించుకున్నారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న అసమర్ధ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలందరినీ చైతన్యవంతం చేస్తూ ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు బెల్లం లక్ష్మి, ఏలూరు రంగారావు, గుగులోతు వీరు నాయక్, ఇంటూరి అశోక్, ఏలూరు రామారావు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్ పాఠశాల క్రీడలను ప్రారంభించిన

### నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా:భూపతి రెడ్డి.





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్ :సెప్టెంబర్ 18 (నేటి శుభోదయ): జక్రాన్ పల్లి మండలం పడకల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, మండల అంతర పాఠశాల క్రీడలను నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే, డా: భూపతి రెడ్డి ప్రారంభించారు.మొదట వివిధ గ్రామాల్లోని క్రీడా విద్యార్థులచే గౌరవ వందనం స్వీకరించారు.అనంతరం క్రీడ జ్యోతిని వెలిగించి క్రీడలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలను కూడా ఆడాలని ఆయన తెలిపారు.క్రీడలలో గెలుపు ఓటములు సహజమని రెండిటిని సరి సమానంగా తీసుకోవాలని ఆయన విద్యార్థులకు సూచించారు.పడకల్ గ్రామంలో నూతన పాఠశాల భవన నిర్మాణానికి సహకరిస్తానని,స్మశాన వాటికకు వెళ్లే మాలాగు వద్ద బ్రిడ్జి నిర్మాణానికి,పడకల్ పెద్ద చెరువు అలుగు నిర్మాణానికి తన వంతు సహకారాలు అందిస్తానని ఆయన తెలిపారు.అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్,హెచ్ఎం సురేందర్ రెడ్డి,పి ఈ టి శ్రీనివాస్,డీఈవో అశోక్,ఎమ్మార్వో కిరణ్ మై,ఎండిఓ సతీష్ కుమార్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిన్నారెడ్డి,పడకల్ వీడిసి కమిటీ మెంబర్స్,నిజామాబాద్ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ ముప్పగంగారెడ్డి,డిసిఎంఎస్ మాజీ చైర్మన్ సాయి రెడ్డి,చిన్న సాయి రెడ్డి,ఆర్మూర్ గంగారెడ్డి,కొలి ప్యాక్ భాస్కర్ రెడ్డి,నిజామాబాద్ రూరల్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సూపర్ వినోద్,నట్టా తిరుపతి,లక్ష్మణ్,ఆర్మూర్ గంగారెడ్డి,నాగుల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.





## 'భారీ స్థాయిలో ఈనెల 19న చలో మెడికల్ కాలేజీల ఉద్యమం..'

### పేదలకు విద్య వైద్యాన్ని దూరం చేస్తున్న కూటమి ప్రభుత్వం

### రాజమండ్రి మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా..

రాజమహేంద్రవరం, నేటి శుభోదయ ప్రతినిధి( ఏ.కె.): ఆంధ్రప్రదేశ్లో విద్యా, వైద్యాన్ని పేదలకు కుటమి ప్రభుత్వం దూరం చేస్తుందని వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా విమర్శించారు. ఎన్నికల ముందు ఎన్నో అబద్ధాలు ఆడి అధికారంలోకి వచ్చిన కుటమి ప్రభుత్వ నాయకులు ఎన్నికల అనంతరం అన్ని రకాలుగా మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఆయన రాజమండ్రిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, పేద విద్యార్థులకు ఆనాటి స్వర్గీయ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఫీజు రీయింబర్స్మెంట్ , పేదలకు ఆరోగ్యశ్రీ పథకాలను ప్రవేశపెట్టి పేద ప్రజల గుండెల్లో నిలిచిపోయారన్నారు. ఆయన తనయుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి 17 మెడికల్ కాలేజీలు నిర్మాణం చేసి పేద విద్యార్థులకు వైద్య విద్యను అందుబాటులో తెచ్చారన్నారు. కుటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రభుత్వం వైద్య కళాశాలల నిర్మాణాలను ఆపివేసి ప్రైవేట్ రంగానికి కట్టపెట్టేందుకు కుటీల యత్నాలు చేస్తుందని విమర్శించారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేయడాన్నీ వ్యతిరేకిస్తూ ఈ నెల 19వ తేదీన ఛలో మెడికల్ కాలేజీ కార్యక్రమాన్ని చేపట్టామని మాజీ ఎమ్మెల్యే రాజా వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాలు పార్టీ విద్యార్థి ,యువజన సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రాచకొండ సురేష్ కంటమనీ రాజేష్, కొండమీద శ్రీను, రామచంద్ర రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాలలో సమస్యల విలేతాండం

### కొత్వాల్ గూడ జేఎన్ఎన్ కాలనీ సమస్యలు వెంటనే పరిష్కరించాలి

### సిపిఎం మండల కార్యదర్శి నీరటి మల్లేష్.



రాజేంద్రనగర్,సెప్టెంబర్18(నేటి శుభోదయ): ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాలలో నెలకొన్న సమస్యలను గాలికి వదిలేసి చేస్తున్నామని పొగడ్తలు తప్ప పనులు చేయడంలో నీలిమేఘాలలో తెలియాడుతున్నారని సిపిఎం మండల కార్యదర్శి నీరటి మల్లేష్ తెలిపారు.గురువారం శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని కొత్వాల్ గూడ జెఎన్ఎన్ఆర్ కాలనీలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో శంషాబాద్ మున్సిపల్ కమిషనర్ సుమన్ రావుకు కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కాలనీలో విద్యుత్,అండర్ డ్రైనేజ్,రోడ్ల,సమస్య ఎక్కువ ఉండటం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.వెంటనే సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్,ఎన్ రెడ్డి,నాగేష్ గౌడు,సైదుల్ లక్ష్మీ,సుమలత,ఆసియా,తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ అధికారులతో నెలవారి సమీక్ష సమావేశం నిర్వహించిన పోలీస్ కమిషనర్

### సాధ్యమైనంత త్వరగా పెండింగ్ కేసులు క్లియర్ చేయాలని ఆదేశాలు

### పోక్సో,గ్రేవ్ కేసులలో త్వరితగతిన ఇన్వేస్టిగేషన్ పూర్తి చేయాలి

### అసాంఘిక కార్యకలాపాలు గంజాయి,జూదం,పి.యడి.యస్ రైస్ అక్రమ రవాణలాంటి వాటిపై ప్రత్యేక దృష్టి,పటిష్టమైన చర్యలు

### సైబర్ నేరాల పై ప్రజలలో అవగాహణ కార్యక్రమాలను నిర్వహించాలి

### రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి

### ప్రజలలో రోడ్డు భద్రత నిబంధనల పై అవగాహన కల్పించాలి




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్: సెప్టెంబర్18(నేటి శుభోదయ): గురువారం నాడు నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ అధికారులతో నెలవారి సమీక్ష సమావేశం పోలీస్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ హాల్ యందు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, ఐ.పి.యస్., ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఈ దిగువ విషయాలు క్షుణ్ణంగా చర్చించడం జరిగింది. వినాయక చవితి,మిలాద్-ఉన్-నభీ పండుగలను శాంతి యుతంగా నిర్వహించిన సిబ్బందికి అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఉత్తమ విధినిర్వాహనలు నిర్వహించిన సిబ్బందికి "ప్రశంసా పత్రములను " అందజేశారు.రాబోయే దేవినవరాత్రి ఉత్సవాలు, దీపావళి పండుగలను ప్రజలందరూ శాంతియుతంగా నిర్వహించేందుకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. నిజామాబాద్,ఆర్మూర్,బోధన్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ అధికారులతో నిర్వహించిన నెలవారి నేర సమీక్షసమావేశంలో పెండింగ్ కేసులు లేకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్లో ఉన్న (అండర్ ఇన్వేస్టిగేషన్) కేసులలో గ్రేవ్,నాన్ గ్రేవ్ కేసుల గురించి అడిగి,గ్రేవ్,నాన్ గ్రేవ్ కెసులలో ఇన్వేస్టిగేషన్ చేసేటప్పుడు ప్రతీ కేసులలో క్వాలిటీ ఇన్వేస్టిగేషన్తో పూర్తి పారదర్శకంగా చేయాలి అన్నారు.కేసు నమోదు నుండి చార్జిషీటు వరకు ప్రతివిషయాన్ని కూలంకుశంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలి అని అన్నారు. పోక్సో,గ్రేవ్ కేసులలో త్వరితగతిన ఇన్వేస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జిషీటు దాఖాలు చేయాలి అన్నారు. ప్రతీ అధికారికి సి.సి.టి.ఎన్.ఎస్ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలి అన్నారు. ఇన్వేస్టిగేషన్,స్టేషన్ మేనేజ్మెంటు తెలిసి ఉండాలన్నారు. దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే పరిష్కరించేవిధంగా తగు చర్యలు తీసుకోవాలని, పెండింగ్ కేసుల విషయంలో నిరంతర పర్యవేక్షణ ఉంటుందని,కొత్త కేసులతో పాటు చాలా కాలంగా ఉన్న పెండింగ్ కేసులను ఎప్పటికప్పుడు సమీక్షించడం వలన కేసుల సంఖ్య తగ్గించే విధంగా అన్ని స్థాయిల అధికారులు పనిచేయాలని అన్నారు.సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిం చుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమర్ధవంతమైన సేవలు అందజేస్తూ సత్వరన్యాయం చేసే లా కృషి చేయాలని అన్నారు.గ్రామ పోలీస్ అధికారులు (వి.పి.ఓ) ప్రతీ రోజు గ్రామాన్ని సందర్శించి ప్రజలతో మమేకంమౌతూ నేర నియంత్రణకు కృషి చేయాలని అన్నారు.కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా గ్రామాలలో సి.సి కెమెరాల ప్రాముఖ్యత అవగాహణ కల్పిస్తూ ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు.సైబర్ క్రైమ్,డయల్ 100 వాటి వినియోగం పై విద్యార్థులకు ప్రజలకు అవగాహణ కల్పించాలని అన్నారు.ఆన్లైన్ మోసాలకు గురి అయినట్లయితే 1930 కాల్ చేసి లేదా ఎన్.సి.ఆర్.పి https://www.cybercrime.gov..ఇంకా పోర్టల్ యందు ఫిర్యాదు నమోదు చేయాలని అన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలలో బ్లాక్ స్పాట్లుగా గుర్తించి సైన్బోర్డులను ఏర్పాటు చేయించాలని సూచించారు.హైవే రోడ్డులను కలుపుతుఉండే లింక్ రోడ్లకు స్పీడ్ కర్బ్ వేయించడం రోడ్డుకు అడ్డుగా ఉన్న పొదలను తొలగించే విధంగా చూడాలని అన్నారు.రోడ్డు ఇంజనీరింగ్లో లోపాలు ఉన్నట్లయితే నేషనల్ హైవే స్టేట్ హైవే అథారిటి ఇతర సంబంధిత అధికారులతో సమన్వయంతో ప్రమాదాల నివారణకు కృషి చేయాలని అన్నారు.అలాగే రోడ్డు ప్రమాదాలు జరుగకుండా ప్రతీ రోజు మీ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంకన్ డ్రైవ్ నిర్వహించి,ఓవర్ స్పీడ్,త్రిబల్ డ్రైవింగ్,మైనర్లు వాహనాలు నడుపుటలాంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని అన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలలో రోడ్డు భద్రత నిబంధనల గురించి అవగాహన కల్పించాలని అన్నారు.విజిబుల్ పోలిసింగ్,పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని,బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించ కుండా చర్యలు తీసుకోవాలని దొంగతనాలు జరగకుండా పాతనేరస్థుల కదలికలపై నిఘా ఉంచాలని అన్నారు.అసాంఘిక కార్యకలాపాలు గంజాయి,ఇతర మాదకద్రవ్యాల అక్రమరవాణ క్రయవిక్రయాల పైన,జూదం,



పి.డి.యస్.రైస్ అక్రమ రవాణలాంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించి పటిష్టమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.రిపిటెడుగా ఇలాంటి నేరాలకు పాల్పడేవారి పై పి డి యాక్టు కోసం పంపాలని ఆదేశాలు జరిచేశారు.ఈ సందర్భంగా అదనపు డి.సి.పి (అడ్మిన్) బస్వారెడ్డి, నిజామాబాద్,ఆర్మూర్,బోధన్ ఎ.సి.పి లు రాజా వెంకట్ రెడ్డి,జె.వెంకట్ రెడ్డి,శ్రీనివాస్,స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీశైలం, సి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ సతీష్,సి.ఐలు,ఎస్.ఐ లు తదితరులు పాల్గొనడం జరిగింది.

## మర్రిచెట్టు సంపంలో నిర్మిస్తున్న అమృత షెల్టర్స్ కన్స్ట్రక్షన్ ను క్షేత్రస్థాయిలో పరిశీలించి తగిన చర్యలు

### హెచ్ఎండీఏ సీపీవో ప్రసాద్ రావు.



రాజేంద్రనగర్,సెప్టెంబర్18(నేటి శుభోదయ): మణికొండ మున్సిపల్ పరిధిలోని మర్రిచెట్టు సంపంలో నిర్మాణం చేపడుతున్న అమృత షెల్టర్స్ కన్స్ట్రక్షన్కు సంబంధించి క్షేత్రస్థాయిలో పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హెచ్ఎండీఏ సీపీవో ప్రసాద్ రావు తెలిపారు.నాలా కబ్జా వ్యవహారంపై క్షేత్రస్థాయిలో తనిఖీలు చేసేందుకు మున్సిపల్ అధికారులతో పాటు రెవెన్యూ యంత్రాంగానికి రాస్తామని ఆయన గురువారం తెలియజేశారు.అదేవిధంగా హెచ్ఎండీఏ అధికారులు కూడా క్షేత్రస్థాయిలో పరిశీలన చేస్తామని స్పష్టం చేశారు.అమృత షెల్టర్స్ కన్స్ట్రక్షన్ కంపెనీ వారు బుల్కాపూర్ నాలాను కబ్జా చేసినట్లు తేలితే ఎంతటి చర్యలకు అయినా వెనుకాడేది లేదని ఆయన హెచ్చరించారు.హెచ్ఎండీఏ వ్యవహారం అక్రమార్కులకు దన్నుగా నిలిచినట్లు ఉందని తెలిపారు.అమృత షెల్టర్స్ నిర్వాహకులకు సహకారం అందిస్తున్నట్లుగా అనిపిస్తుంది. అమృత షెల్టర్స్ కన్స్ట్రక్షన్ కంపెనీ వారు నిర్మాణం చేపట్టిన అపార్ట్మెంట్ కు ముందు ఉన్న చారిత్రాత్మక బుల్కాపూర్ నాలాను కబ్జా చేసి దానిని రోడ్డుగా చూపించి అనుమతులు తీసుకున్నారు.ఏ మాత్రం పట్టించుకోకుండా అక్రమార్కులకే కొమ్ము కాస్తున్నట్లుగా వ్యవహరించడం ఎన్నో అనుమానాలకు తావిస్తోందని స్థానిక ప్రజల ఆరోపించారు.కనీసం హెచ్ఎండిఏ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేయకపోవడం వెనుకాల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా మొద్దు నిద్ర వేడి హెచ్ఎండిఏ అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన జరిపి తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని మణికొండ వాసులు ఆరోపించారు.

## మైనారిటీ గురుకుల ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### పి ఆర్ టీ యూ టీయస్ జిల్లా అధ్యక్షులు గండు కృష్ణమూర్తి



మంథని, సెప్టెంబర్-18 (నేటి శుభోదయ) : రాష్ట్రంలో వివిధ యాజమాన్యాల కింద నడపబడుతున్న గురుకుల పాఠశాలల ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని పిఆర్ టియుటిఎస్ జిల్లా అధ్యక్షులు గండు కృష్ణమూర్తి అన్నారు. మంథని మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం మండలంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. వివిధ ఉన్నత పాఠశాలలు, మైనారిటీ గురుకుల పాఠశాలల్లో ఉపాధ్యాయులకు పిఆర్ టియు టీ ఎస్ 2025 సంవత్సరానికి గాను సభ్యత్వాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మోడల్ స్కూల్ , వివిధ గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు 010 ద్వారా వేతనాలను అందించాలని , హెల్త్ కార్డులను అందజేసి క్యాష్ ఫ్రీ ట్రీట్మెంట్ కు కార్పొరేట్ హాస్పిటల్లో అవకాశం కల్పించాలని క్రాస్ ప్రమోషన్ కు అవకాశం ఇవ్వాలని, అదేవిధంగా అర్హతలు ఉన్నవారికి ఒకేషనల్ స్కూళ్లలో జూనియర్ లెక్చరర్ గా ప్రమోషన్ కు అవకాశం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కానుగంటి శ్రీనివాస్, మంథని మండల శాఖ అధ్యక్షులు దొంతుల కుమార్, ప్రధాన కార్యదర్శి ఎర్రం. రమేష్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు దాసరి రఘు, కల్వల స్వామి, కేశవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటల వల్ల సామాజిక నైపుణ్యాల అభివృద్ధి సాధ్యం




పులిచెర్ల, సెప్టెంబర్ 17,(నేటి శుభోదయ) :ఆటలు పిల్లల అభ్యస నైపుణ్యాలను సామాజిక నైపుణ్యాలను పెంచుతాయని పులిచెర్ల మండల విద్యాశాఖ అధికారులు సిద్ధరామయ్య. పోకల తాతయ్య అన్నారు. చిత్తూరు జిల్లా పులిచర్ల మండలం కల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం మండల స్థాయి స్కూల్ గేమ్స్ ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారులు సిద్ధరామయ్య, పోకల తాతయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటలు మానసిక బలాన్ని చేకూరుస్తాయని అందుకే ప్రభుత్వం స్కూల్ గేమ్స్ కి ప్రాధాన్యత ఇచ్చి ప్రోత్సాహిస్తుందని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీవాణి మాట్లాడుతూ మానసిక ఒత్తిడి తగ్గించడానికి ఆటలు చాలా ఉపయోగపడుతుందని విద్యార్థులకు మానసిక శారీరక ధైర్యం పెంచడానికి క్రీడలు తోడ్పడుతుందని అన్నారు. లయన్స్ క్లబ్ క్రీడల జిల్లా అధ్యక్షులు మహమ్మద్ అలీ మాట్లాడుతూ ప్రతి ఆటగాడు గెలవడానికి ప్రయత్నించాలని ఓటమితో నిరోత్సాహపడకుండా మరింత ఉత్సాహంలో గెలుపుకై ప్రయత్నించాలని సూచించారు. ఈ క్రీడా పోటీలకు మండలంలోని అన్ని ఉన్నత మరియు ప్రాథమిక పాఠశాలల విద్యార్థులు హాజరయ్యారు. అనంతరం అండర్ 14 మరియు అండర్ 17 విభాగాలలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని మండలంలోని ఉన్నత పాఠశాల ల వ్యాయామ ఉపాధ్యాయులు శివకుమార్, తిరుమల కిషోర్,శ్రీనివాసులు, సుశీల లు క్రీడా పోటీలను సమన్వయకర్తలు చక్కగా నిర్వహించాలి. ఈ కార్యక్రమంలో కల్లూరు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు రమేష్, ప్రకాష్ మహమ్మద్ భాష, బాబు, చలపతి రేణుకాదేవి, మురళి, రఫీ,లలిత, సిద్దయ్య,దేవేంద్ర రెడ్డి,దొరస్వామ. తదితరులు పాల్గొన్నారు



## శబరమ్మా మా ఇళ్లలోకి వరదనీరు వస్తోంది

### భయపడవద్దు మీ వద్దకు అధికారులను పంపుతున్నా ఆధుకుంటాం

### నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వరద బాధితులకు భరోసా



నంద్యాల, నేటి శుభోదయ ::: శబరమ్మా మా ఊరును వరదనీరు చుట్టు ముట్టింది, మా ఇళ్లలోకి వరద నీరు చేరింది మమ్మల్ని ఆదుకోవాలని వరద భాధితులు ఫోన్ ద్వారా వరద నీటి ప్రవాహం, ఇళ్లలోకి వరద నీరు చేరిన దృశ్యాలు వీడియో కాల్ ద్వారా నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి తెలుపడంతో వెంటనే స్పందించిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్ని శాఖల అధికారులను అప్రమత్తం చేసి వరద బాధితుల వద్దకు పంపింది. నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ నియోజకవర్గం ఉయ్యాలవాడ మండలం హరివరం గ్రామంలో గురువారం తెల్లవారుజామున కుండపోత వర్షం కురిచింది. దీంతో వరద నీరు భారీగా వచ్చి హరివరం గ్రామ ఎస్ సి కాలనీని చుట్టు ముట్టి ఇళ్లలోకి వరద నీరు చేరి నిరుపేదలకు చెందిన ధాన్యం, తిను బండారాలు, బట్టలు, వస్తువులు తడిచిపోయాయి. కొన్ని వరద నీటిలో కొట్టుకుపోయాయి. బాధితులకు దిక్కుతోచక వెంటనే గ్రామానికి చెందిన పెద్ద చంద్రుడు, చెన్నయ్యలు గురువారం తెల్లవారుజాముననే నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి వీడియో కాల్ ద్వారా ఫోన్ చేయగా ఆమె వెంటనే స్పందించి వరద ప్రవాహాన్ని, ఉధృతిని వీడియో కాల్ ద్వారా చూసి మీరు భయపడవద్దు, అధికారులు మీ వద్దకు వచ్చి సహాయ కార్యక్రమాలు చేస్తారన్న భరోసా ఇచ్చి వెంటనే అన్ని శాఖల అధికారులను అప్రమత్తం చేసి హుటా హుటిన హరివరం గ్రామానికి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పంపి వరద భాదితులకు అండగా నిలిచారు. ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వెంటనే ఫోన్ ద్వారా స్పందించి అధికారులను పంపడం పట్ల గ్రామస్తులు, మహిళలు కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీశైల దేవస్థానం నూతన చైర్మన్ గా ఎంపికైన పోతుగుంట రమేష్ నాయుడుకు నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అభినందనలు



నంద్యాల, నేటి శుభోదయ ::: రాష్ట్రం లోని రెండవ ప్రముఖ దేవాలయంగా అభివృద్ధి చెందిన శ్రీశైల శ్రీ భ్రమరాంబ, మల్లికార్జున స్వామి పాలకమండలి చైర్మన్ గా ఎంపికైన పోతుగుంట రమేష్ నాయుడుకు గురువారం నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి శుభాకాంక్షలు తెలిపారు. అన్నమయ్య జిల్లా రాజంపేటకు చెందిన రమేష్ నాయుడును రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శ్రీశైల దేవస్థానం పాలకమండలి చైర్మన్ గా నియమిచడం మంచి పరిణామం అని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. మొదటి నుంచి రమేష్ నాయుడు ఆర్ ఎస్ ఎస్ లో చురుకైన కార్యకర్త, ఆర్ ఎస్ ఎస్ అనుబంధ విభాగాల్లో బాధ్యతగా పనిచేస్తూ నంద్యాల జిల్లా బీజేపీ ఇంచార్జ్గా ప్రస్తుతం రమేష్ నాయుడు పనిచేస్తున్నారు. రమేష్ నాయుడు పర్యవేక్షణలో శ్రీశైల పుణ్య క్షేత్రం అభివృద్ధిలో ముందుకు సాగాలని కోరుకుంటున్నానని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.

## అల్ఫోర్స్ బాలికల కళాశాలలో బతుకమ్మ సంబరాలు

### హాజరైన అల్ఫోర్స్ అధినేత డాక్టర్ నరేందర్ రెడ్డి,మానాల మోహన్ రెడ్డి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:సెప్టెంబర్ 18(నేటి శుభోదయ): నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని సుభాష్ నగర్ లో గల అల్ఫోర్స్ బాలికల జూనియర్ కళాశాలలో గురువారం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు.ఈ సంబరాలకు అల్ఫోర్స్ అధినేత డాక్టర్ నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ముందుగా విద్యార్థినిలు రంగురంగుల నూతన వస్త్రాలు ధరించి బతుకమ్మలను రంగురంగుల పూలతో పేర్చి సుభాష్ నగర్ లో గల జిల్లా పరిషత్ కార్యాలయం ముందర గల ప్రధాన వీధుల గుండా ఊరేగింపుగా వెళ్లి కళాశాల మైదానంలో సంబరాలను ఘనంగా నిర్వహించారు.అనంతరం అల్ఫోర్స్ కళాశాలల అధినేత డాక్టర్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థినిలు బతుకమ్మ సంబరాలు ఆనందోత్సవాలలో నిర్వహించుకోవాలని,బతుకమ్మ పండగ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అని తెలిపారు.స్త్రీ శక్తికి ఇది ప్రతీక,పర్యావరణానికి ఒక పాజిటివ్ సిగ్నల్స్ను అందించేలా బతుకమ్మ పండగను నిర్వహించుకుంటామని,ఈ పండగ తెలంగాణ విశిష్టతను చాటి చెప్పే విధంగా ఉంది.విద్యార్థులు పండగ రోజైన సెల్ఫోన్లకు దూరంగా ఉండాలని తెలియజేశారు.ఇలాంటి పండగల ద్వారా విద్యార్థుల మధ్య,సమాజం మధ్య ఐక్యత అనేది ఏర్పడుతుందని ప్రత్యేకంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి,సిబ్బంది విద్యార్థినీలు పాల్గొన్నారు.





## వెల్జర్ల పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

**నీటి సమస్యను ఎమ్మెల్సీ దృష్టికి తీసుకెళ్లిన పాఠశాల యాజమాన్యం**

**సమస్య పరిష్కారానికి హామీ ఇచ్చిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**

**వెల్జర్లలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను స్థానిక నాయకుల చేతులమీదుగా పంపిణీ:ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**



షాద్ నగర్,సెప్టెంబర్18(నేటి శుభోదయ): పాఠశాలకు అవసరమైన సదుపాయాలను ఏర్పాటు చేయుటలో తప్పకుండా తనవంతూ సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి తెలిపారు.గురువారం ఫరుక్ నగర్ మండలం వెల్జర్ల గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో పర్యటించారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,ఈ సందర్భంగా పాఠశాలలో ఉన్న నీటి సమస్యను ఎమ్మెల్సి నవీన్ రెడ్డికి వివరించారు.పాఠశాల యాజమాన్యం,గ్రామస్తులు,సమస్యను విన్న నవీన్ రెడ్డి వీలైనంత త్వరగా విద్యార్థులకు త్రాగునీటి ఇబ్బందులు లేకుండా చూస్తానని పాఠశాల యాజమాన్యానికి,విద్యార్థులకు హామీ ఇచ్చారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.అదే సందర్భంలో వెల్ జర్ల గ్రామానికి గ్రామానికి చెందిన అనిమి పద్మమ్మ,తుప్పరి శివకుమార్,టి రమేష్,బైండ్ల జంగమ్మలకు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సిఫారసు ద్వారా మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను వెల్జర్ల స్థానిక నాయకుల చేతుల మీదుగా లబ్దిదారులకు అందజేశారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.అలాగే నూతనంగా నిర్మించిన శివాలయంలో ప్రత్యేక పూజాలో పాల్గొన్నారు ఎమ్మెల్సి నవీన్ రెడ్డి.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి అశోక్ రెడ్డి,సింగిల్ విండో డైరెక్టర్ శివరాజ్ గౌడ్,పాపిరెడ్డి గూడ మాజీ సర్పంచ్ తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి,కాకునూరు మాజీ సర్పంచ్ శేఖర్ రెడ్డి,పోమలపల్లి మాజీ సర్పంచ్ భూపాల్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ ఈశ్వర్ రాజు నాయకులు,నాగిళ్ళ వెంకటేష్,డాక్టర్ రవీందర్,సంతోష్ నాయక్ రఘు గౌడ్,యాదగిరి,లక్ష్మయ్య యాదయ్య,మహేష్, వెంకటేష్, సందీప్,శ్రీశైలం,సత్తి రెడ్డి,యుగంధర్,శివ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## సంప్రదాయ వేడుకలకు వేదిక తెలంగాణ

**సంస్కృతి ప్రతిబింబించేలా సంబరాలు**

**తీజ్ ఉత్సవాల్లో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



మంథని రూరల్, సెప్టెంబర్-18, (నేటిశుభోదయ):: సంస్కృతి సంప్రదాయ వేడుకలకు తెలంగాణ వేదికగా నిలుస్తుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. మంథని మండలం రచ్చపల్లి ఆర్- ఆర్ కాలనీ లో గిరిజన సంప్రదాయ పండుగ తీజ్ ఉత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గిరిజన పెద్దలు మాజీ ఎమ్మెల్యే కు ఘన స్వాగతం పలికారు. ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ గిరిజనుల సంప్రదాయం ప్రకారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత సబ్బండ వర్గాలు తమ సంస్కృతి సంప్రదాయాలకు పెద్దపీట వేస్తున్నారని, మన సంస్కృతి ప్రతిబింబించేలా సంబరాలు జరుపుకుంటున్నారని ఆయన అన్నారు. తీజ్ ఉత్సవాల్లో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా గిరిజన ఆడబిడ్డలు సంప్రదాయ దుస్తుల్లో నృత్యాలు చేస్తుండగా వారితో కలిసి ఆయన నృత్యం చేశారు.



## ఘనంగా జర్నలిస్ట్ వేణు గుండ్లూరి జన్మదిన వేడుకలు



పులిచెర్ల, సెప్టెంబర్ 17,(నేటి శుభోదయ) :సీనియర్ రిపోర్టర్ వేణు గుండ్లూరి జన్మదిన వేడుకలు గురువారం నగరంలో ఉత్సాహభరితంగా, ఘనంగా నిర్వహించబడ్డాయి. కుటుంబ సభ్యులు, మిత్రులు, జర్నలిస్టులు కలిసి కేక్ కట్ చేస్తూ ఆనందాన్ని పంచుకున్నారు. అనంతరం హిందూ విలేకరుల సమితి నాయకులు వేణు గుండ్లూరిని ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు అందజేశారు.ఈ సందర్భంగా పలువురు ప్రసంగిస్తూ వేణు గుండ్లూరి తన వృత్తి జీవితంలో చాలా తక్కువ సమయంలోనే నిబద్ధతతో, సమాజం పట్ల బాధ్యతతో పనిచేస్తూ ప్రజలకు నిజాన్ని నిర్భయంగా అందించే జర్నలిస్టుగా మంచి పేరు సంపాదించారని కొనియాడారు. అదేవిధంగా హిందూ విలేకరుల సమితి జాయింట్ సెక్రటరీగా హిందూ సమాజ అభ్యున్నతి కోసం, హిందూత్వ పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తున్నారని ప్రశంసించారు.జర్నలిస్టు వృత్తి సవాళ్లతో నిండినప్పటికీ వేణు గుండ్లూరి తన ధైర్యం, కష్టపడి పనిచేసే స్వభావం, నిజాయితీతో విశేషమైన స్థానం సంపాదించారని పలువురు ఆకాంక్షించారు. భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించి సమాజానికి మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టాక్ ఆఫ్ ది టౌన్ ఎడిటర్ ముని రామిరెడ్డి, రాజేష్, జ్యోతినాథ్ యాదవ్, గోకుల్, పొన్న రవికుమార్, లిఖిత్ సాయి, రసజ్ఞ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

## సిమెంట్ ఫ్యాక్టరీ ఎదుట రైతుల ఆందోళన



మాచర్ల ఆర్సి ఇంచార్జ్ సెప్టెంబర్ 18 :(నేటి శుభోదయ): ఉద్యోగాలు, నష్ట పరిహారం ఇస్తామని నమ్మించి ఓ సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం తమను మోసం చేసిందని ఇనుపరాజుపల్లి, సమీప గ్రామాల రైతులు గురువారం ఫ్యాక్టరీ ఎదుట ఆందోళనకు దిగారు. మాచర్ల నియోజకవర్గంలో భూములు తీసుకుని గురజాల పరిధిలో ప్లాంట్ నడుపుతున్నారని ఆరోపించారు. రెండు పంటలు పండే భూములు కోల్పోయి, తమ పిల్లలకు ఉద్యోగాలు రాక తీవ్రంగా నష్టపోయామని, ప్రభుత్వం న్యాయం చేయాలని డిమాండ్ చేశారు

## సీఎం పర్యటన రద్దు అనే ఊహాగానాలు నమ్మొద్దు: కలెక్టర్



మాచర్ల ఆర్సి ఇంచార్జి సెప్టెంబర్ 18 : నేటి శుభోదయ : ముఖ్యమంత్రి పల్నాడు జిల్లా మాచర్ల పర్యటన రద్దు అంటూ సోషల్ మీడియాలో వస్తున్న వార్తలు కేవలం ఊహాగానాలు మాత్రమే అని కలెక్టర్ కృతిక శుక్లా పేర్కొన్నారు. జిల్లా అధికారులు యథావిధిగా సీఎం పర్యటన ఏర్పాట్లు కొనసాగించాలని ఆదేశించారు. జిల్లా ప్రజలు అనధికారిక వార్తలను విశ్వసించవద్దని విజ్ఞప్తి చేశారు.

# యాప్ డిజైన్ లీడర్ గా హైదరాబాద్

**ఏఐ టెక్నాలజీకి హైదరాబాద్ గ్లోబల్ సెంటర్**

**డిజైన్ సామాజిక మార్పునకు ఆయుధం కావాలి**

**యు ఎక్స్ ఇండియా 25 అంతర్జాతీయ సదస్సులో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**

**త్వరలో సెంటర్ ఆఫ్ ఎక్సెన్స్ ఇన్ డిజైన్ : ఐటీ మంత్రి శ్రీధర్ బాబు**




హైదరాబాద్, నేటి శుభోదయ ::: ( మాధవరావు యెగినాటి, నేటి శుభోదయ, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల కో ఆర్డినేటర్) ::: యాప్ డిజైన్ లీడర్ గా హైదరాబాద్ ను నిలిపేందుకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. యుఎంఒ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం హైటెక్ సిటీ లోని ట్రైడెంట్ హోటల్లో "యు ఎక్స్ ఇండియా 25" పేరిట ఏర్పాటు చేసిన 21వ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ యూజర్ ఎక్స్పీరియన్స్ అండ్ ప్రోడక్ట్ డిజైన్" ను ఐటీ మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి



లాంఛనంగా ప్రారంభించిన అనంతరం డిప్యూటీ సీఎం ప్రసంగించారు. హైదరాబాద్ నగరం ఎటువంటి టెక్నాలజీ నైనా అందిపుచ్చుకొని లీడర్ గా ఎదుగుతుంది అన్నారు. ఏఐ టెక్నాలజీకి హైదరాబాద్ మహా నగరాన్ని గ్లోబల్ సెంటర్ గా నిలబెట్టేందుకు సీఎం రేవంత్ రెడ్డి తో పాటు యావత్ క్యాబినెట్ పట్టుదలతో ఉందన్నారు. ప్రపంచ నలుమూలల నుంచి విచ్చేసిన ప్రతినిధులు హైదరాబాద్




వాతావరణం, సంస్కృతి, కళలు, ఆహారం అన్నిటిని ఆస్వాదించాలని, ప్రతినిధులు ఈ రాష్ట్రంలో ప్రధానంగా టెక్నాలజీ రంగంలో గుర్తించిన అంశాలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం ప్రతినిధులను కోరారు. డిజైన్ అనేది కేవలం అందానికి కాదు అది సామాజిక మార్పునకు ఆయుధం కావాలి అని ఉద్బోధ చేశారు. తెలంగాణ ప్రభుత్వం సమానత్వం, అభివృద్ధిని ప్రోత్సహిస్తుందని తెలిపారు. హైదరాబాదును ప్రపంచ డిజైన్ క్యాపిటల్ గా మార్చడానికి కలిసి పని చేద్దామని ప్రతినిధులకు డిప్యూటీ సీఎం పిలుపునిచ్చారు. ఈ అంతర్జాతీయ సదస్సు హైదరాబాద్ చరిత్రలో ఒక మలుపు రాయి అన్నారు. తెలంగాణ రాష్ట్ర డిజిటల్ భవిష్యత్తును పరిపుష్టం చేయడంలో, మరో అడుగు ముందుకు వేయడంలో కీలక పాత్ర పోషిస్తుందని తాను భావిస్తున్నట్లు తెలిపారు. ఈ రోజుల్లో స్మార్ట్ ఫోన్లు మన జీవితాల్లో అనివార్యమైనవి, కానీ ఒక యాప్ యూజర్ ఫ్రెండ్లీగా ఉంటేనే అది విజయవంతం అవుతుంది అన్నారు. తెలంగాణ ప్రభుత్వం డిజిటల్ ఇంక్లూజన్ను ప్రోత్సహిస్తుంది, టి ఎస్ ఐ పాస్ వంటి పాలసీల ద్వారా స్టార్టప్ లకు చేయూతనిస్తుంది అని తెలిపారు. భారతదేశంలో యూపీఐ వంటి యాప్ లు సరళంగా రూపొందించడంతో పెద్ద విజయం సాధించాయి అన్నారు. ప్రాంతీయ భాషల్లోనూ యాప్ లు రూపొందించడం మూలంగా గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు కూడా సులభంగా ఉపయోగించుకునే అవకాశం ఉంటుంది అన్నారు.

**త్వరలో "సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ ఇన్ డిజైన్"**

**రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

హైదరాబాద్ ను గ్లోబల్ డిజైన్ హబ్ గా మార్చాలనే సంకల్పంతో త్వరలోనే "సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ ఇన్ డిజైన్"ను ప్రారంభించనున్నట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చెప్పారు. టీ హబ్, టీ వర్క్స్, వీ హబ్ లాంటి సంస్థల ద్వారా తెలంగాణ ను ఇన్నోవేషన్ హబ్ గా మార్చేందుకు తమ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తుందని ఈ సందర్భంగా ఆయన వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేయబోతున్న "ఏఐ ఇన్నోవేషన్ హబ్ "లో డిజైనింగ్ కు పెద్దపీట వేస్తున్నామన్నారు. డిజైనింగ్ అంటేనే సృజనాత్మకత అని, కాకపోతే అది యూజర్ ఫ్రెండ్లీ గా ఉండాలన్నారు. అప్పుడే ఆ యాప్ లేదా వెబ్ సైట్ మనుగడ సాధ్యమన్నారు. ఈ ప్రక్రియలో ఏఐ లాంటి కటింగ్ ఎడ్జ్ టెక్నాలజీస్ వల్ల ఎదురయ్యే సవాళ్లను అవకాశాలుగా చూడాలని సూచించారు. కొత్త ఆలోచనలతో ముందుకొచ్చే అంకుర సంస్థలకు తమ ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రోత్సహిస్తున్నామన్నారు.

## ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని ఏకాగ్రతతో ముందుకు సాగాలి

**విద్యార్థులకు కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఉద్బోధ**

**చింతకుంటలో పాఠశాలలు,అంగన్వాడి కేంద్రం తనిఖీ**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్: సెప్టెంబర్ 18 (నేటి శుభోదయ): విద్యార్థి దశ ఎంతో కీలకమైనదని,ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని ఏకాగ్రతతో ముందుకు సాగితే ఉజ్వల భవిష్యత్తు సొంతమవుతుందని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి



ఉద్బోధించారు.గురువారం ఆయన మోస్రా మండలం చింతకుంట గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల,ప్రైమరీ స్కూల్,అంగన్వాడి సెంటర్ లను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పదవ తరగతి క్లాస్ రూమ్ ను సందర్శించి విద్యార్థిని,విద్యార్థులతో భేటీ అయ్యారు.వారిని పలు ప్రశ్నలు వేసి,బోధనా సామర్థ్యాన్ని అంచనా వేశారు.విద్యార్థుల సందేహాలను కలెక్టర్ ఎంతో ఓపికగా నివృత్తి చేస్తూ,అంకిత భావం,పట్టుదల,క్రమశిక్షణతో కృషి చేస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మార్గనిర్దేశం చేశారు.జిల్లా పాలనాధికారిగా తన ప్రస్థానం గురించి తెలియజేస్తూ, విద్యార్థుల్లో స్ఫూర్తిని పెంపొందించారు.ఉన్నత స్థానాలకు చేరితే విస్తృత స్థాయిలో ప్రజలకు,సమాజానికి సేవ చేసే అవకాశం,అదృష్టం లభిస్తుందని,తద్వారా వ్యక్తిగతంగా మంచి భవిష్యత్తు,గౌరవం దక్కడంతో పాటు ఎంతగానో సంతృప్తి దక్కుతుందని సూచించారు. చదువులో ఎలా రాణించాలి, పరీక్షల్లో విజయం ఎలా సాధించాలి,లక్ష్యానికి అనుగుణంగా సిలబస్ ను ఏవిధంగా సకాలంలో పూర్తి చేసుకోవాలి,జీవితంలో ఉన్నతంగా స్థిరపడేందుకు,తల్లిదండ్రుల ఆకాంక్షలను నెరవేర్చేందుకు కార్యాచరణ ప్రణాళికను ఎలా సిద్ధం చేసుకోవాలి తదితర అంశాలను విద్యార్థులకు కలెక్టర్ సవివరంగా వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపర్చడంతో పాటు,నిష్ణాతులైన ఉపాధ్యాయులు అందుబాటులో ఉన్నారని,ఎలాంటి సందేహాలు ఉన్నా నిస్సంకోచంగా ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలని హితవు పలికారు.విద్యార్థి దశలో కష్టపడితే,మిగితా జీవితమంతా తమ కుటుంబం తో కలిసి హాయిగా గడపవచ్చని విద్యార్థులకుప్రేరణ కల్పించారు.ప్రభుత్వం కేటాయించిన ఉచిత పాఠ్య పుస్తకాలు పంపిణీ అయ్యాయా,ఏకరూప దుస్తులను అందిచారా అని ఆరా తీశారు. అంతకు ముందు కలెక్టర్ పాఠశాలలు,అంగన్వాడి కేంద్రంలో మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అన్నది గమనించి, విద్యార్థుల కోసం వండిన ఆహార పదార్థాల నాణ్యతను స్వయంగా పరిశీలించారు. డైట్ ప్లాన్ ను తూచ తప్పకుండా పాటించాలని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మధుసూదన్ ను ఆదేశించారు. పాఠశాల నిర్వహణను చక్కదిద్దాలని,ఉత్తమ ఫలితాలు



సాధించేలా నాణ్యతతో కూడిన విద్యను బోధించాలని, విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు.కాగా,ప్రైమరీ పాఠశాలలో బాలుర కోసం వెంటనే టాయిలెట్ నిర్మాణం చేపట్టేందుకు ప్రతిపాదనలు పంపాలని ఎంపీడీఓ శ్రీనివాస్ ను ఆదేశించారు.కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.

## అధికారులకు అధిక మొత్తంలో ముడుపులు చెల్లిస్తే అక్రమమైన సక్రమమే

**శంషాబాద్ మున్సిపాలిటీ,మండల అధికారుల చేతివాటం లేకుంటే అక్రమ కట్టడాలకు ఆస్కారమే ఉండదు:స్థానిక ప్రజల ఆరోపణ.**

**కొందరు నాయకులు అక్రమ సంపాదన కోసం అనుమతి లేకుండా అధికారులకు లంచాలు ఇచ్చి నిర్మించిన గోడంలను కూల్చిన హైడ్రాధికారులు.**

**శంషాబాద్ లో మరోసారి అక్రమంగా నిర్మించిన స్టోరేజ్ గోడౌన్లు కూల్చి వేత్త:హైడ్రా అధికారులు కోరాడ.**



రాజేంద్రనగర్,సెప్టెంబర్18(నేటి శుభోదయ): కొందరు నాయకులు అక్రమ సంపాదన కోసం111జీవో అమల్లో ఉన్న మాకు అధికారులు మెండుగా ఉన్నాయని ధీమాతో లంచాలు ఇచ్చి గుట్టుచప్పుడు కాకుండా నిర్మించిన అక్రమ గోడౌన్లను హైడ్రాధికారులు నేలమట్టం చేయడంతో నాయకులు దిక్కుతోచని అయోమయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు.గురువారం శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని కాపుగడ్డ మల్లన్న స్వామి దేవాలయం సమీపంలో111జీవో పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా బూరుగు కుంట చెరువుకు ఆనుకొని విజయ్ పటేల్ అనే వ్యక్తి అక్రమంగా ఏర్పాటుచేసిన షెడ్ లను భారీ పోలీస్ బందోబస్తు మధ్య హైడ్రాధికారులు కూల్చివేతలు చేపట్టారు.అక్రమనిర్మాణలపై గతంలో అధికారులు నోటీసులు జారిచేశారు.అయి నప్పటికి ఖాబ్జాలా పర్వం కొనసాగిస్తూనే ఉండటనతో స్థానిక ప్రజలు హైడ్రా అధికారులు ఫిర్యాదు చేయడం



జరిగింది.అనంతరం హైడ్రా అధికారులు భారీ పోలీసుల భద్రతల నడుమ నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేసిన వాటిని నేలమట్టం చేయడం జరిగిందన్నారు.అయితే గతంలో అధికారులు నోటీసులు ఇచ్చిన యజమాని స్పందించకపోవడంతో హైడ్రాధికారులు కూల్చివేతలు చేపట్టడం జరిగిందన్నారు.జీవో 111ప్రకారం నిబంధనలు అతిక్రమించి ఎలాంటి అక్రమ నిర్మాణాలు,ప్రభుత్వ భూనుల ఖాబ్జాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హైడ్రాధికారులు హుకుం జారీ చేశారు.దీంతో శంషాబాద్ మున్సిపల్,మండలపరిధిలోని గ్రామ పంచాయితీ పరిధిల్లో ప్రభుత్వ భూములు కబ్జాలు చేసిన,అక్రమంంగా నిర్మాణాలు చేయట్టిన ఏంతటి బడా బాబులైన,రాజకీయ నాయకులైన,ప్రభుత్వంలో ఉన్న పాలకులైన ఉపేక్షించమని హైడ్రా అధికారులు హేచ్చరించారు. కొసమెరుపు.. గగన్ పహాడ్ నుండి శంషాబాద్ చౌరస్తా వరకు జాతీయ రహదారి వెంబడి అటు ఇటు 111 జీవో ఉన్న శంషాబాద్ మున్సిపల్ అధికారులు,స్థానిక నాయకుల కనుసనల్లో అక్రమంగా నిర్మించిన వ్యాపార సముదాయాల పరిస్థితి ఏంటి అని స్థానిక ప్రజలు హైడ్రా అధికారులను ప్రశ్నిస్తున్నారు.శంషాబాద్ మున్సిపాలిటీలో అధికారులకు అన్ని విధాలుగా సహకరిస్తే గోడౌన్ల జోలికి ఎవరు పోకుండా వినకుండడం జరుగుతుందని స్థానికులు ఆరోపించారు. అక్రమంగా నిర్మిస్తున్న గోడౌన్ లో యాజమానులు అధికారులకు సహకరించకుంటే నోటీసులు ఇచ్చి హైడ్రాధికారులకు సమాచారం ఇవ్వడంలో ఆంతర్యం ఏమిటని స్థానిక ప్రజలు హెచ్చరిస్తున్నారు. శంషాబాద్ మున్సిపాలిటీ,మండల పరిధిలో అనేకచోట్ల గోడౌన్లను నిర్మించి 111జీవోకు తూట్లు పొడవడానికి అధికారుల సహకారం లేకుంటే అక్రమార్కులకు అంత ధైర్యం ఎక్కడిది అని స్థానిక ప్రజాప్రతినిధులు కొందరు బహిరంగంగానే ఆరోపిస్తున్నారు. మున్సిపాలిటి,మండల పరిధిలో కొన్ని కోట్ల విలువైన గోడౌన్లు యదేచ్ఛగా నిర్మిస్తున్న అధికారులకు అన్ని తెలిసి ఎందుకు చర్యలు తీసుకోవడంలో ఆలస్యం చేయడంలో ఆంతర్యం ఏమిటి అని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా మనకు సహకరిస్తే చల్లని చూపుతో వదిలేయడం,లేకుంటే నోటీసులు ఇచ్చి భయభ్రాంతులకు గురిచేసి కూల్చివేయడంలో జగమెరిగిన సత్యం అని స్థానిక ప్రజలు హెచ్చరిస్తున్నారు.ఇప్పటికైనా హైడ్రాధికారులు శంషాబాద్ మున్సిపాలిటీ, మండల పరిధి స్పెషల్ అధికారులపై చర్యలు తీసుకుంటే 111 జీవో లో మునుముందు ఎలాంటి అక్రమ కట్టడాలు కనిపించవని స్థానిక ప్రజలు హైడ్రాధికారులను కోరారు.

## లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన

### - ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:సెప్టెంబర్ 18 (నేటి శుభోదయ): నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి



ముఖ్యఅతిథిగా నిజామాబాదు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు వివిధ కారణాలతో అనారోగ్యంతో బాధపడి చికిత్స చేసుకున్న బాధితులకు సీఎం సహాయ నిధి ద్వారా 110 మందికి 22,29,500 రూపాల విలువ గల చెక్కులు అందించడం జరిగిందన్నారు.ప్రజల సమస్యలు పరిష్కరించడానికి,అత్యవసర ఆరోగ్య అవసరాలకు సీఎం సహాయ నిధి పేద,మధ్యతరగతి ప్రజలకు ఆర్థిక భరోసా లభిస్తుందని అన్నారు.తన నియోజకవర్గంలో ఎవరైనా ఆర్థికంగా ఇబ్బంది పడుతూ వైద్యం పొందలేని పరిస్థితిలో ఉంటే,వారికి ఈ పథకం ద్వారా ఆదుకోవడం తన బాధ్యతగా భావిస్తున్నాట్లు తెలిపారు.ఇప్పటి వరకు అనేకమందికి సీఎంఆర్ఎఫ్ నిధులు మంజూరు చేయించామని,అర్హులైన ప్రతిఒక్కరికీ సహాయం అందేలా ప్రయత్నిస్తామని ఆయన తెలిపారు.సీఎంఆర్ఎఫ్ దరఖాస్తుల విషయంలో ఎటువంటి జాప్యం లేకుండా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి అప్లై చేసుకున్న ప్రతి లబ్ధిదారుని దరఖాస్తులను సెక్రటరేట్ కి పంపించడం జరుగుతుందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం బాధితులకు అప్లై చేసుకున్న మొత్తంలో 15%, 20% మాత్రమే చెల్లిస్తుందని లక్షల్లో ఖర్చు ఉంటే 15వేలు,20వేలు ఇస్తే సామాన్యులకు చికిత్స ఖర్చు ఆర్థిక భారంగా మారుతుందని అన్నారు.బాధితులు అప్లై చేసుకున్న మొత్తంలో 50% ప్రభుత్వం చెల్లించేల చర్యలు తీసుకోవలని డిమాండ్ చేసారు.కేంద్ర ప్రభుత్వం ఆరోగ్యావంతమైన మహిళలను తీర్చిదిద్దే లక్ష్యంతో స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు.పోషన్ మహా ధ్వారా గర్భిణీ స్త్రీలకు,బాలింతలకు పోషక పదార్థాలను కేంద్రం అందిస్తుందని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన పథకాలకు మంగళం పాడిందని అన్నారు.మహిళలకు 2500,తులం బంగారం,ఎలక్ట్రికల్ స్కూటీలు ఎక్కడ అని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో బిజెపి కార్పొరేటర్లు,మండల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్తిపాడు హై స్కూల్ విద్యార్థులకు రోజువారి ఆహారంలో మిల్లెట్స్ పోషక విలువలు అధికంగా లభిస్తాయి

### మండల వ్యవసాయ అధికారి అమృత





కాకినాడ జిల్లా,ప్రత్తిపాడు,( నేటి శుభోదయ): విద్యార్థులు రోజువారి ఆహారంలో మిల్లెట్స్ ను చేర్చడం వల్ల పోషక విలువలు అధికంగా లభిస్తాయని ప్రతిపాడు మండల వ్యవసాయ అధికారి జోకా అమృత తెలిపారు. గురువారం ప్రత్తిపాడు లోని రెడ్నం రామ్మూర్తి జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులకు వ్యవసాయ అధికారి అమృత ఆధ్వర్యంలో జీవ ఎరువులు, నానో యూరియా వ్యవసాయంలో వాడకం వల్ల కలిగే ప్రయోజనాలు అలాగే రాగులు, మిల్లెట్స్ ను ఆహార పదార్థాల్లో ఉండే పోషక విలువలు పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులతో మానవహారంగా ఏర్పడి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ జాన్ ప్రసాద్, స్కూలు ఉపాధ్యాయులు ఎస్ వి సూర్యనారాయణ, వెంకటరమణ, ప్రసాద్, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు

## బాలింతలు, చిన్నారులు వివరాలు డిజిటల్ సేకరణపై అవగాహన..



కాకినాడ జిల్లా,ప్రత్తిపాడు, (నేటి శుభోదయం): బాలింతలు, చిన్నారులు, గర్భవతుల వివరాలు డిజిటలి సేకరణ చేయడం ద్వారా సమగ్ర పోషణకు బలమైన అడుగు ఏర్పడుతుందని ప్రత్తిపాడు ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ టిబిఆర్ పద్మావతి అన్నారు. పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా మండలంలో ఏలూరు, టీ. రాయవరం, జగన్నాధపురం గ్రామాల్లో పోషణ కార్యక్రమం సిడిపిఓ పద్మావతి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈనెల 17 నుండి వచ్చేనెల 16 వరకు జరిగే కార్యక్రమంలో భాగంగా ఆయా అంగన్వాడి సెంటర్లలో ప్రతిజ్ఞతో కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలు, చిన్నారులకు ఫాషన్ పై తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. యూజే పురం, పాండవుల పాలెం, ఏలూరు గ్రామాల్లో అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాచపల్లి పిహెచ్సి వైద్యాధికారి ఉషశ్రీ , సర్పంచ్ టి. సుబ్బారావు, సూపర్వైజర్ ఎం వరలక్ష్మి, అంగన్వాడీలు తదితరులు పాల్గొన్నారు



## పలు గ్రామంలో పర్యటించిన వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు



కాకినాడ జిల్లా,ప్రత్తిపాడు ( నేటి శుభోదయం): మండలంలో ధర్మవరం, ఒమ్మంగి, శరభ వరం, బౌరువాక గ్రామాల్లో వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు పర్యటించి వైసిపి నాయకులును కార్యకర్తలును కలిశారు. ధర్మవరం, ఒమ్మంగి గ్రామాల్లో ఇటీవల కాలంలో మరణించిన కుటుంబాన్ని గిరి బాబు పరామర్శించి ఓదార్చారు. బౌరువాక సర్పంచ్ దొడ్డి సత్యనారాయణ భార్య ఇటీవల కాలంలో మరణించడంతో సత్యనారాయణ కుటుంబాన్ని గిరిబాబు పరామర్శించి సత్యనారాయణ భార్య గౌరీ కళ్యాణి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సత్యనారాయణని ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి ధైర్యం చెప్పి సత్యనారాయణ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రామిశెట్టి నాని, ఎంపీటీసీ అమరాధికాశీ, రంగనాథం అబ్బాయి, శేశెట్టి కోదండ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## మ్యాజిక్ డ్రైన్ నిర్మాణానికి పైలట్ ప్రాజెక్టుగాగోవిందపురం గ్రామం ఎంపిక

### ద్వామా పిడి అడపా వెంకటలక్ష్మి



కాకినాడ జిల్లా, జగ్గంపేట సెప్టెంబర్ 18 నేటి శుభోదయ: జగ్గంపేట మండలం గోవిందపురం గ్రామంలో మ్యాజిక్ డ్రైన్ నిర్మాణానికి పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన గిరిజన కాలనీని జగ్గంపేట ఎంపీడీవో చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ద్వామా పిడి అడపా వెంకటలక్ష్మి గురువారం సాయంత్రం అధికారులు,సిబ్బందితో పరిశీలించారు. ఈ సందర్భంగా పిడి వెంకటలక్ష్మి మాట్లాడుతూ జిల్లాలో నాలుగు గ్రామాలను ఎంపిక చేసి మ్యాజిక్ డ్రైనేజీని నిర్మించేందుకు చర్యలు చేపట్టమన్నారు. ఇందులో ముఖ్యంగా గోవిందపురం గిరిజన కాలనీలో గ్రామంలో ఐదు కిలోమీటర్ల రూ 38 లక్షలతో కాలనీ అంతా మ్యాజిక్ డ్రైన్ లు నిర్మించినట్లు తెలిపారు.మూడు వేల కిలోమీటర్ల పరిధిలో మ్యాజిక్ డ్రైన్ నిర్మించడం జరుగుతుందన్నారు. సాధారణ డ్రైనేజీ నిర్మాణానికి వంద మీటర్లకు పొడవుకు 5 లక్షల వరకు ఖర్చు అవుతుంటే మ్యాజిక్ డ్రైనేజీ నిర్మాణానికి రూ లక్ష కంటే తక్కువ ఖర్చు అవుతుందన్నారు దీనివల్ల ఈ డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణంతో గ్రామాలలో దోమల బెడద పూర్తిస్థాయిలో తగ్గుతుందన్నారు.. ముఖ్యంగా మన గృహాలలో వాడి నీటితోపాటు, వర్షం నీరు ఈ మ్యాజిక్ ట్రైన్ ద్వారా మరల భూమిలోకి ఇంకింపజేసి నీటిని ఉత్పత్తి చేసేందుకు దోహదపడుతుందన్నారు.. ఇటీవల ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా పెద్దాపురం పట్టణంలో ఈ మ్యాజిక్ ట్రైన్ నిర్మాణాన్ని,దాని యొక్క ఆవశ్యకతను సీఎం దృష్టికి తీసుకువెళ్లడంతో ఆయన సంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిపారు. త్వరలో ప్రతి గ్రామంలోనూ ఈ విధానంలోనే డ్రైనేజీలు నిర్మించడం జరుగుతుందన్నారు. అనంతరం కాకినాడ రోడ్ లోని జగ్గంపేట శివారు కోనేటి వద్ద చేపట్టిన పార్కు నిర్మాణ పనులను అధికారులతో కలిసి ఆమె పరిశీలించారు.

## శ్రీకృష్ణ కథ 5వ రోజు జాతస్య హిధ్రువో

## మృత్యుర్ధువం జన్మ మృతస్య చ”



రాజేంద్రనగర్,సెప్టెంబర్18(నేటి శుభోదయ): శ్రీచిన్న ఆనంతగిరి శివాలయంలో 14 నుండి 20 వరకు శ్రీకృష్ణ కథ అయిదవ రోజు ప్రసంగ సందర్భంగా సాధ్వీ ఆస్థా భారతి జీ,భక్త నామదేవుని పవిత్ర జీవిత చరిత్ర ద్వారా జీవనాన్ని సార్థకం చేసుకోవడం, మరణాన్నికూడా మహోత్సవంగా మార్చుకునే రహస్యాన్ని వెల్లడించారు. భక్తులు కూడా ఈ లోకంలో జన్మించి,మరణం పొందారు.కానీ ఒక పెద్ద తేడా ఉంది,అంటూ పాత ఇనుప సమానుల(కబాడీ) దుకాణంలో గాని,పాత ఫ్యాక్టరీలో గాని ఇనుము తుప్పు పట్టి లేదా కరిగి నాశనం అవుతుంది.కానీ అదే ఇనుమును ఒక రథంలో,ఎద్దుల బండిలో యంత్రంలో లేదా ఇతర ఉపయోగకరమైన పరికరాలలో కలిపితే అది ఉపయోగకరమవుతుంది.అలాగే మన జీవితమూ లోకమనే ఫ్యాక్టరీలో తుప్పు పట్టి నాశనం అవుతోంది.ఇలా వృథాగా నశించిపోకుండా,ఏదో ఒక ప్రత్యేకమైన ఉద్దేశ్యంలో ముగిస్తే అది సార్థకం అవుతుంది. అలెగ్జాండర్ అమరత్వాన్ని పొందడానికి ఎంతో ప్రయత్నించాడు.రావణుడు తనను తాను అమరుడినని భావించాడు.కానీ వారందరూ ఒక రోజు మరణం ఒడిలో నిద్రించారు. మన మరణమూ ఖచ్చితమే.మనం ఈ లోకానికి వచ్చి కొంతకాలం మాయలో,మమకారంలో మునిగి మరణాన్ని స్వీకరిస్తాం.కొందరు అహంకారంలో, మరికొందరు తమ తృష్ణలను నెరవేర్చడంలో జీవితాన్ని గడుపుతారు.ఇంకొందరు అశాంతి,దుఃఖం,బాధ,ఆందోళనలతో మరణాన్ని ఆహ్వానిస్తారు. తినడం,తాగటం పొందట పోగొట్టుకోవటం వ%శీ%టీ అలోచననల మధ్య మరణం ఉన్నతమా? నిజమైన మరణం అంటే జీవితం సార్థకం అయ్యే మరణం.దేశభక్తులు దేశ గౌరవం కోసం,రుషులు లోకక్షేమం కోసం తమ ప్రతి శ్వాసను అర్పించారు.పిల్లి ఎలుకను పట్టుకుంటే పళ్ళతో పట్టుకుని చంపి తింటుంది.కానీ అదే పిల్లి తన పిల్లను పళ్ళతో పట్టుకుంటే, చంపదు.అత్యంత జాగ్రత్తగా ఒక చోటు నుండి మరొక చోటుకు తీసుకెళ్తుంది.పళ్ళు అదే, నోరు అదే,కానీ ఫలితం వేరువేరు.అలాగే మరణం అందరికీ ఉంటుంది.కానీ జీవితాన్ని సార్థకం చేసుకున్నవాడు భగవద్ధామానికి చేరుకుంటాడు.ఆత్మోన్నతి కోసం ఏమీ చేయని వాడు యనుభది నాలుగు లక్షల జన్మల చక్రంలో తిరుగుతూనే ఉంటాడు!!“ఈ భూమి మీద పుట్టినవారు గిట్టక తప్పదు అది రాజు అయిన పదవులైన లేక సన్యాసులైన ఒకడు సింహాసనం ఎక్కి పోతాడు, మరొకడు బంధాల సంకెళ్ళతో పోతాడు”అంటూ జీవిత పరమార్థాన్ని బోధించారు.

## గ్రామ రెవెన్యూ సహాయకుల సమ్మె



గోకవరం నేటి శుభోదయ: ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం పిలుపు మేరకు గోకవరం మండలం తహశీల్దారు కార్యాలయం వద్ద గోకవరం మండలం లోగల గ్రామ రెవెన్యూ సహాయకులు సమ్మె నిర్వహించరు. సమ్మె నందు డిమాండ్స్ గ్రామ రెవెన్యూ సహాయకులలో అర్హులైన వారికి ప్రమోషన్లు ఇవ్వాలి గ్రామ రెవెన్యూ సహాయకులకు పే స్కేల్ లేదాప్రస్తుతనిత్యావసర సరుకుల ప్రకారం కనీస జీతం 26000/- వేతనం ఇవ్వాలని గ్రామ రెవెన్యూ సహాయకుల నామినీలుగా పనిచేస్తున్న వారిని పర్మినెంట్ చేయాలని రెవెన్యూ శాఖలో ఖాళీ అయిన అటెండర్ నైట్ వాచ్మెన్ మరియు డ్రైవర్ పోస్ట్ లను త్వరితగతిని వీఆర్ఏ లతో భర్తీ చేయాలని సమ్మె నందు నినాదాలు చేశారు.

## ఆపదలో ఉన్న ప్రతి పేద కుటుంబానికి అండగా ఉంటా..

### ఎంఎంఆర్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళి రాజు



కాకినాడ జిల్లా,ప్రత్తిపాడు, (నేటి శుభోదయ): ఆపదలో ఉన్న ప్రతి పేద కుటుంబాన్ని అండగా ఉంటానని ప్రతిపాడు నియోజకవర్గ వైసిపి నేత, నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు, ఎంఎంఆర్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళి కృష్ణం రాజు అన్నారు. గురువారం మండలంలోని పోతులూరి గ్రామంలో పలు కుటుంబాల్ని పరామర్శించిన ఆయన వారికి తమ ట్రస్ట్ తరపున ఆర్థిక సాయం అందించారు.గ్రామానికి చెందిన కొట్టుమూరి నాగు కుమారుడు కార్తీక్ ఇటీవల కాలంలో ప్రమాదం శాస్త్రు భవనం పై నుండి పడడంతో రెండు కాళ్లకు ప్రమాదం జరగడంతో కార్తీక్ ను పలకరించిన ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకుని వారి కుటుంబానికి ధైర్యం చెప్పి రూ.5 వేలు ఆర్థిక సాయం అందించారు. అలాగే అదే గ్రామానికి చెందిన ముప్పిడి ఏసు ఇటీవల కాలంలో అకాల మరణం చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించిన మురళి రాజు కుటుంబానికి రూ.5 వేలు ఆర్థిక సాయం అందజేశారు. వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా మురళి రాజు మాట్లాడుతూ కష్టాల్లో ఉన్న ప్రతి నిరుపేద కుటుంబానికి ఆర్థికంగా సాయం అందించడంలో శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ప్రతి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పించారు.



అనంతరం అలాగే బౌరువాక గ్రామ సర్పంచ్ దొడ్డి సత్యనారాయణ భార్య ఇటీవల మృతిచెందనతో వారిని కూడా పరామర్శించారు.ఈ కార్యక్రమంలో పోతులూర్ను సర్పంచ్ బొండి రాంబాబు, శెట్టి సత్తిబాబు, ఎంపీటీసీ ముప్పిడి ఏసుబాబు,చెక్కపల్లి నాగేశ్వరరావు,ఎలుగుబంటి బాబ్జి, చెక్కపల్లి బుజ్జిబాబు,మాజీ ఉప సర్పంచ్ పంచాది చంటిబాబు,చెక్కపల్లి బాబ్జి,మాజీ ఎంపీటీసీ రేఖ కృష్ణార్జున, రేఖ రాంబాబు , నానిపల్లి చంటి, కోలా తాతబాబు, బొల్లు నాగేశ్వరరావు, నాయకులు, శ్రేణులు తదితరులు పాల్గొన్నారు

## యూరియా కష్టాల్లో అన్నదాత



పంటకాలం పూర్తికావస్తున్నా తగినంత యూరియా అందడంలేదనే ఆవేదన సగటు రైతుల్లో స్పష్టంగా కనిపిస్తోంది. రాష్ట్రంలో ఏ ఒక్క రైతును కదిలించినా యూరియా కష్టాలు వర్ణనాతీతంగా ఒలకబోస్తున్న పరిస్థితి కాదనలేని వాస్తవం. పంటలకు సకాలంలో యూరియా వేస్తేనే మంచి దిగుబడి వస్తుంది. అదును దాటితే దిగుబడి కోల్పోయే ప్రమాదముంటుందనేది తెలిసిందే. సరైన ఈ సమయంలో ఎరువు దొరకక రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతున్నది. సరిపడా యూరియా సరఫరా లేకపోవడంతో ఒకరకంగా యూరియా యుద్ధాలు జరుగుతున్నట్లుగా క్షేత్రస్థాయిలో ఏమాత్రం పరిశీలించినా అర్థమవుతుంది. మన తెలంగాణ రాష్ట్రంలో అధికారిక లెక్కల ప్రకారం ఈ వానాకాలం సాగు 1.27 కోట్ల ఎకరాలకు చేరింది. ఈ సీజన్లో సాధారణ సాగులక్ష్యం 1.34కోట్ల ఎకరాలు కాగా, ఇప్పటికే 96శాతం లక్ష్యం సాధించిందని వ్యవసాయశాఖ ప్రభుత్వానికి ఇచ్చిన నివేదికలో స్పష్టం చేసింది. ముఖ్యంగా ఈ వానాకాలం సీజన్లో సాగైన పంటల్లో వరి 62.27 లక్షల ఎకరాలతో అగ్రస్థానంలో నిలిచినట్టు లెక్కలు చెప్తున్నాయి. ఆ తరువాత పత్తి వంట 45.47 లక్షల ఎకరాలతో రెండో స్థానంలో ఉంది. అయితే ఈ ఖరీఫ్ సేద్యానికి 9.80 లక్షల టన్నుల యూరియా అవసరమని రాష్ట్ర వ్యవసాయ శాఖ అంచనా వేసింది. కేంద్రం 9.8లక్షల యూరియా కేటాయించింది. ఈ ఖరీఫ్ ఆగస్టు నాటికి కేంద్రం నుంచి 8.32 లక్షల టన్నుల యూరియా రావాల్సి ఉండగా, 5.12 లక్షల టన్నులు మాత్రమే వచ్చింది. అలాగే ఏప్రిల్ 1.70 లక్షల టన్నులు, మే 1.60 లక్షలు, జూన్లో 1.70లక్షలు, జులైలో 1.60లక్షలు, ఆగస్టులో 1.70 లక్షల టన్నులు మాత్రమే వచ్చినట్లు అధికారిక గణాంకాలు చెబుతున్నాయి. మరోవైపు రామగుండం ఎరువుల ఫ్యాక్టరీనుంచి రాష్ట్రానికి అత్యధిక శాతం యూరియా రావాల్సి ఉన్నప్పటికీ అందుకనుగుణంగా ఉత్పత్తి గానీ, సరఫరా గానీ జరుగలేదని ఇందుకు రామగుండం ఫ్యాక్టరీ సక్రమంగా పనిచేయక పోవటానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే కారణమనే అభిప్రాయాలు లేకపోలేదు. ఇక యూరియా సరఫరా సకాలంలో లేకపోవడం వల్ల పంట దిగుబడులపై ప్రభావం చూపిస్తుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం నెలకొన్న యూరియా కొరత కారణంగా పత్తి, వరి దిగుబడి 20 నుంచి 30 శాతం తగ్గే అవకాశం ఉన్నదని వ్యవసాయ శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. యూరియా కొరత ఇలాగే కొనసాగితే దిగుబడులు సుమారు 40 శాతం తగ్గినా ఆశ్చర్యపోవాల్సిన పనిలేదని చెప్తున్నారు.





ఈ రెండు పంటలకు సకాలంలో యూరియా వేస్తే పంట ఏపుగా పెరిగి దిగుబడి కూడా పెరుగుతుంది. లేదంటే సమస్యలు తప్పవని రైతుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. సకాలంలో వంటలకు అవసరమైన యూరియా లభ్యం కాక అన్నదాతల పరిస్థితి ఇప్పటికీ దయనీయగా ఉంది. కొన్నిచోట్ల ఒక్కో బస్తా, రెండేసి బస్తాలు యూరియా సరఫరా చేస్తున్నా, అది సాగు చేసిన పంటలకు సరిపోక రైతుల్లో ఆందోళన స్పష్టంగా కనిపిస్తోంది. యూరియా కోసం సహకార సంఘాలు, ఫెర్టిలైజర్ షాపులు, ఇతర విక్రయ కేంద్రాల వద్ద రైతులు పడిగాపులు కాస్తున్నారు. యూరియా కోసం యుద్ధాలు చేయాల్సినంత పరిస్థితులు దాపురిస్తున్నాయని క్షేత్రస్థాయి రైతుల్లో అవేదన నెలకొంది. ఈ స్థితికి పాలకులు ముందస్తు ప్రణాళికలు రూపొందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన వైఖరి, సంబంధించిన వ్యవసాయశాఖ అలసత్వమే కారణమంటే కాదనే పరిస్థితి లేదు. ఇక కొన్ని జిల్లాల్లో యూరియా కొరత లేదని అధికారులు చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో రైతుల పరిస్థితి యూరియా కొరత అధికారులు చెప్తున్నదానికి భిన్నంగా ఉందనేది గమనించాల్సి అంశం. ప్రస్తుతం తెలంగాణలో సాగులో ఉన్న ప్రధాన పంటలైన వరి, మొక్కజొన్న, పత్తికి యూరియా ఎంతో అవసరమని, రైతుల అవసరాలకు తగ్గట్టుగా యూరియా సరఫరా చేయాలని రాష్ట్రాధినేతలు కేంద్ర ఎరువుల శాఖను కోరగా సానుకూలంగా స్పందించి యూరియా కొరతను తీర్చేలా చర్యలు తీసుకుంటామని ప్రకటిస్తూనే ఉన్నారు. అయితే ఇవి ప్రకటనలు, విన్నపాల వరకు మాత్రమే పరిమితం అయితే రైతులకు ఒరిగేదేమీ ఉండదు. నష్టాలు తప్ప. ఇలాంటి పరిస్థితుల్లో తెలంగాణ రైతుల యూరియా కష్టాలు తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం మరింత ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉంది. ముందస్తు ప్రణాళికలు లేకపోవడం వల్లనే ప్రస్తుతం యూరియా కొరత ఏర్పడిందనే అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాల్సిన అవసరం ఉంది.

## వక్ఫ్‌పై ఆగని న్యాయ, ప్రజా పోరాటాలు

దేశవ్యాప్తంగా వక్ఫ్ ఆస్తులపై వివాదం కొనసాగుతూనే ఉంది. కేంద్ర ప్రభుత్వం తీసుకుని వచ్చిన వక్ఫ్ సవరణ చట్టంపై సుప్రీం కోర్టులో తీవ్ర వాదోపవాదాల అనంతరం ధర్మాసనం ఇచ్చిన పాక్షిక ‘స్టే’తో ముస్లింలలో కొంత ఉపశమనం, మరి కొంత నిరుత్సాహం కలిగించింది. తుది తీర్పు వెల్లడించే వరకు, ముస్లింలకు న్యాయం జరిగే వరకూ పోరాటం కొనసాగించాలని ముస్లిం సంఘాలు, మత పెద్దలు నిర్ణయించారు. మరోవైపు మజ్లీస్ పార్టీని మరింతగా బలోపేతం చేస్తూ దేశవ్యాప్తంగా విస్తరించాలనుకుంటున్న ఆ పార్టీ అధ్యక్షుడు, లోక్‌సభ సభ్యుడు అసదుద్దీన్ ఒవైసీకి కేంద్ర ప్రభుత్వం తీసుకుని వచ్చిన వక్ఫ్ చట్టం ఓ అస్త్రంగా మారిందని చెప్పవచ్చు. దేశవ్యాప్తంగా ముస్లింలను జాగురుత పరుస్తూ, తమ వైపు తిప్పుకోవడానికి ఇదొక సదవకాశంగా, బలమైన ఆయుధంగా పరిణమించింది. వక్ఫ్ చట్టాన్ని అడ్డుపెట్టుకుని రాజకీయ చక్రం తిప్పుతున్నారన్న ఆరోపణలను ఎదుర్కొకుండా ముందుగానే జాగ్రత్త పడ్డారు. ఒకవైపు ముస్లిం పర్సనల్ లా బోర్డు ముందుండి న్యాయ పోరాటం చేస్తుండగా, అసద్ లోక్‌సభలో చట్టానికి వ్యతిరేకంగా గొంతెత్తడం, మరోవైపు మజ్లీస్ పార్టీ తో పోరాటాలు చేయిస్తూ ప్రజాక్షేత్రంలో కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఎండగట్టే చర్యలకు దిగారు. ఇందులో భాగంగానే ఏప్రిల్ 18న నాంపల్లి దారుస్సలాంలోని మజ్లీస్ పార్టీ కేంద్ర కార్యాలయం ఆవరణలో భారీ ఎత్తున బహిరంగ సభ నిర్వహించారు. రాష్ట్రం నలుమూలల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచీ జనాలు తరలి వచ్చారు. ముస్లిం పర్సనల్ లా బోర్డు బ్యానర్‌పై ఈ బహిరంగ సభ నిర్వహించినా, ప్రాంగణం మాత్రం మజ్లీస్ పార్టీదే. జమాయితే ఉలేమా-ఇ-హింద్ వంటి సంస్థలు మద్దతు ప్రకటించగా, ఆమ్‌ఆద్మీ పార్టీ, సిపిఐ, డిఎంకె, జెడియు కూడా మద్దతు ప్రకటించాయి. బిఆర్ఎస్, కాంగ్రెస్ నేతలనూ ఆహ్వానించగా, ఆ పార్టీ చోటా నాయకులను పంపించాయి. ఇంకా నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్, మహబూబ్‌నగర్‌లోనూ మజ్లీస్ సభలు నిర్వహించింది. నెక్లెస్ రోడ్డులో క్యాండిల్ ర్యాలీ నిర్వహించింది. జిల్లా కేంద్రాల్లోనూ ఆందోళనలు కొనసాగించింది. నగరంలోని మాసాబ్ ట్యాంక్ వద్ద గల హాకీ స్టేడియంలో మహిళా సదస్సు నిర్వహించింది. ఇలా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడమే కాకుండా మహారాష్ట్ర, బీహార్, పశ్చిమ బెంగాల్‌లోనూ అసద్ సభలు, సమావేశాలు నిర్వహించి వక్ఫ్ సవరణ చట్టంతో ముస్లిం సమాజానికి ఎదురవుతున్న నష్టం గురించి వివరించారు. మజ్లీస్ పార్టీ అనేగానే ఆ పార్టీ పాతనగరానికే పరిమితమనే భావన దేశవ్యాప్తంగా ఉంది. హైదరాబాద్ లోక్‌సభ స్థానం నుంచి అసద్ ప్రాతినిధ్యం వహిస్తుండగా, ఇంకా ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లను కైవసం చేసుకుని తిరుగులేని పార్టీగా మనుగడ సాగిస్తున్నారు. మజ్లీస్‌ను ఓడించేందుకు వివిధ పార్టీలు ప్రయత్నించి విఫలమయ్యాయి. ముఖ్యంగా మజ్లీస్‌కు వ్యతిరేకంగా ఆవిర్భవించిన





మజ్లీస్ బచావో తహరిక్ (ఎంబిటి) ఎదురొడ్డి నిలవలేకపోయింది.మజ్లీస్ పార్టీ శాఖలను వివిధ రాష్ట్రాలకూ విస్తరించాలన్న బలమైన సంకల్పం, పట్టుదలతో అసద్ ఉన్నారు. అసదుద్దీన్ ఒవైసీ తాత ఫక్రీం మిల్లత్ అబ్దుల్ వాహీద్ అఖిల భారత మజ్లీస్ ఇత్తేహదుల్ ముస్లీమీన్ (ఎఐఎంఐఎం) ను స్థాపించారు.ఆ రోజుల్లోనే అబ్దుల్ వాహీద్ ప్రముఖ న్యాయవాదిగా, ఇస్లాం స్కాలర్‌గా పేరు గడించారు. కుల, మతాలకు అతీతంగా, అణగారిన పేద ప్రజలకు అండగా నిలవాలన్న సంకల్పంతో మజ్లీస్‌ను ఒక స్వచ్ఛంద సంస్థగా స్థాపించారు. కాలక్రమేణా రాజకీయ పార్టీగా అవతరించింది. అసద్ తండ్రి ‘సాలార్’గా పేరొందిన సుల్తాన్ సలావుద్దీన్ ఒవైసీ కూడా ఈ దిశగా పార్టీని ముందుకు నడిపించడంలో కృతకృత్యులయ్యారు. పార్టీ పరిమితిని పాతనగరానికే కాకుండా వివిధ రాష్ట్రాలకు విస్తరించాలని మహారాష్ట్ర, కర్నాటకలో పలు ఎన్నికల్లో ఇంకా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కడప, కర్నూలు తదితర ప్రాంతాల్లో శాఖలను విస్తరించారు. ఇప్పుడు అసద్ దేశవ్యాప్తంగా పార్టీని బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తున్నారు. ఈ మేరకు మహారాష్ట్ర, బీహార్, పశ్చిమ బెంగాల్ తదితర రాష్ట్రాల్లో ఎంపి, ఎంఎల్ఎ, కార్పొరేషన్ల ఎన్నికల్లో తన బలమైన అభ్యర్థులను దించుతూ ముందుకు సాగుతున్నారు. ఇక్కడ కూడా అసద్ వ్యూహాత్మకంగానే ముందుకు సాగుతున్నారు.

అసోంలో ఎఐయుడిఎఫ్, కేరళలో ముస్లిం లీగ్, కశ్మీర్‌లో నేషనల్ కాన్ఫరెన్స్, పిడిపి ఉన్నందున, ఆ రాష్ట్రాల్లోకి మజ్లీస్‌ను తీసుకెళ్ళే ప్రయత్నం చేయడం లేదు. అక్కడ కూడా మజ్లీస్ శాఖలను విస్తరిస్తే అక్కడ ముస్లింలకు అండగా ఉన్న పార్టీలకు నష్టం కలుగుతుందనేది ఆయన భావన. ఈ రాష్ట్రాలు మినహా మిగతా రాష్ట్రాల్లో మజ్లీస్‌ను విస్తరించేందుకు కృషి చేస్తున్న అసద్ చేతికి ఇప్పుడు వక్ఫ్ సవరణ చట్టం ఓ ఆయుధంగా అవకాశం కలిసి వచ్చింది. వక్ఫ్ ఆస్తులన్నీ రిజిస్టర్ చేసుకోవాలన్న నిబంధనను వక్ఫ్ సవరణ చట్టంలో పొందుపరచడం ముస్లిం వర్గాలను షాక్‌కు గురి చేసింది. దేశం లో వందల ఏళ్ళుగా వేల సంఖ్యలో ‘వక్ఫ్ బై యూజర్’ (అంటే ఎలాంటి పత్రాలు లేకుండా) ఆస్తులు ఉన్నాయని మజ్లీస్‌తోపాటు వందకు పైగా పిటిషన్లు సుప్రీంకోర్టులో దాఖలయ్యాయి. ఇతర సామాజిక వర్గానికి చెందిన వారిని వక్ఫ్ బోర్డులో సభ్యులుగా నియమించాలని సవరణ చట్టంలో పేర్కొనడంపై అభ్యంతరాలు వ్యక్తం చేశారు పిటీషనర్లు. హిందూ మత ట్రస్టు బోర్డుల్లో అన్యమతస్థులకు, ముఖ్యంగా ముస్లింలకు చోటివ్వగలరా? అని సుప్రీం కోర్టు డిఫెన్స్ లాయర్‌ను ప్రశ్నించడంతో ముస్లిం సంఘాలు, ముస్లిం పర్సనల్ లా బోర్డు, ఇంకా అసద్ హర్షం వ్యక్తం చేశారు. వక్ఫ్ ఆస్తులకు సంబంధించి కలెక్టర్ల నిర్ణయాధికారాన్ని కోర్టు నిలిపివేయడం, వక్ఫ్ బోర్డుల్లో ముస్లిమేతరుల సంఖ్యను కుదించడం వంటి ఆదేశాలతో తాత్కాలిక ‘స్టే’ తో 128 పేజీలతో ప్రత్యేక ఆదేశాలు జారీ చేసింది. అత్యున్నతమైన న్యాయ వ్యవస్థపై నమ్మకం ఉందని, న్యాయం జరుగుతుందన్న భావన ముస్లిం వర్గాల్లో వ్యక్తమవుతోంది. వక్ఫ్ చట్టాన్ని కేంద్రం పూర్తిగా విరమించుకునేంత వరకూ న్యాయ, ప్రజా పోరాటాలు కొనసాగించాలని మజ్లీస్‌తోపాటు అనేక ముస్లిం సంఘాలూ పట్టుదలగా ఉన్నాయి. దీనిపై కోర్టు మధ్యంతర తీర్పే కాబట్టి తుది తీర్పు వరకూ వేచి చూడాల్సిందే.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620